# పరమ పురుష పూరణ్ధనీ
# హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్
# జీవన చరితం

రచన

దాతా దయాల్ మహర్షి శివవ్రత్ లాల్ వర్మన్

&

రాయ్ అజుధ్యా ప్రసాద్ సాహబ్

(ఉర్ఫ్ లాలాజీ సాహబ్)

అనువాదం

జ్యోతిరాణి

ప్రోత్సాహకులు

దయాల్ ఆనందరావు మహారాజ్

దయాల్ శివమంగళ్ సింగ్ మహారాజ్


ప్రకాశకులు

శివ సాహిత్య ప్రకాశన మండలి

ప్లాట్ నెం.7, ఏ.ఓ.సి. గేట్

వెస్ట్ మారేడ్ పల్లి

సికింద్రాబాద్



హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్



దయాల్ ఆనందరావు మహారాజ్

# పీఠిక

పరమపురుష పూరన్‌ధని హుజూర్ మహారాజ్ రాయ్ సాలిగ్‌రామ్ రాయ్ బహదుర్ మహారాజ్ జీవనచరిత్ర తెలుసుకోవాలని ఉందని సత్సంగీయులెందరో తమ ప్రగాఢ వాంఛను వ్యక్తం చేశారు. ఈ కోరిక వారికి ఇలా కలగటం అత్యంత సహజం. ఎందుకంటే తన ఇహలోక, పరలోక వ్యవహారాలను సరైన బాటలో నడిపించి, తనను సదా రక్షించే ప్రియతమ గురువు జీవన విశేషాలను, మహిమలను, స్థితిగతులను, ఆయన నేతృత్వంలో జరిగిన పలు ఆసక్తిదాయక సంఘటనలను తెలుసుకోవాలని ఎవరికుండదు? తన ఆత్మకు ఉన్నతస్థితిని, తాజాదనాన్నిస్తూ, ఎల్లవేళలా తనతోపాటు రక్షగా ఉంటూ, సహాయపడే ప్రియసద్గురువు జీవిత చరిత్ర ప్రేమమయులైన సత్సంగీయులకు ఎంతగానో నచ్చుతుంది. ఇలాంటి ప్రియభక్తుల కోరిక మేరకు ఈ జీవన చరిత్ర రాయటం జరిగింది. ఇందులోని సంఘటనలుచదివేక అవి సత్సంగీయుల భక్తి ప్రేమలను పెంచేవిగా ఉన్నాయని వాటిని కూడా చేర్చాను. ఇవి సత్సంగీయుల పరమార్థానికి దోహదపడతాయి. లాభకారకాలవుతాయి. హుజూర్ మహారాజ్ వాణి, వచనాలు, స్థితిగతులు స్పష్టంగా తెలుస్తాయి.

ఈ జీవన చరిత్రలోని కొన్ని సన్నివేశాలు పరమార్థి ఎలా ప్రవర్తించాలో, భక్తి ఎంతగా ఉండాలో, ప్రేమను పెంపొందించుకోవటం ఎలాగో తెలుపుతాయి. దైవేచ్ఛపై ఎలా నిర్భయులమై ఉండాలి? ఎలా సద్గురువుకు గౌరవ మర్యాదలివ్వాలనేది బోధపడుతుంది.

**- అజుధ్యా ప్రసాద్**

# PREFACE

Huzur Rai Saligram Ji Maharaj was the embodiment of supreme qualities rarely found in human being. The way HE served His Master Huzur Swamiji Maharaj and the way in which HE blessed His disciple Huzur Data Dayal Ji Maharaj Clearly manifest His innovate qualities of a TRUE SAINT.

Whenever people in distress seek divine help to free themselves from the bondage of human life. The super natural force guiding the Universe take the forms of SAINTS to descend on the earth to liberate the soul from the bondage of human form in accordance with one's 'KARAM'. Who ever takes shelter in them will certainly gets himself liberated from the bondage. Some times it takes the form of Huzur Swamiji Maharaj, some times that of Huzur Rai Saheb and some times that of Huzur Data Dayal Ji Maharaj.

Huzur Rai Saheb was instrumental in makeup the Satsangs Huzur Swami Ji Maharaj, common for all. WITH HIS divine grace HE made the people aware of their innerself and the purpose of their birth.

He propagated that soul is supreme element which dwells in the human body and when the purpose of its dwelling is accomplished It changes from one form to another. HE preached that there is end to human form but not to the soul A which is eternal and prime element of the super natural force, which guides the destiny of mankind. The followers of Radha Swami Muth are very fortunate to have His grace and blessings.

We are fortunate to have the Biography of Huzure Rai Saheb the readers which provides in with the glimpses and shades of His innovate life. Smt. Jyothi Rani has ably translated the biography into telugu for the benefit of all telugu knowing person and it will make a great reading. She has maintained the freshness and flora of the original book. May Huzur Maharaj Ji bless her and her family. It is nothing but the will of Huzur Maharaj Ji that the biography has been brought out in telugu. His will is supreme.

I bow at His Lotus Feet in all reverence and humility seeking His grace and blessings for all the sat-sangees.

Date : 24/7/1998
Nizamabad - A.P.

In His Service
**Shiv Mangal Singh**

# ముందుమాట

హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్‌జీ మహారాజ్ సామాన్య మానవులల్లో అత్యంత అరుదుగా కనిపించే లక్షణాలుకలిగిన పరమశ్రేష్ఠుడైన అవతారమూర్తి. ఆయన తన గురువు హుజూర్ స్వామీజీ మహారాజ్‌ను సేవించిన విధానం, తన శిష్యుడు హుజూర్ దాతాదయాల్‌జీ మహారాజ్‌ను ఆశీర్వదించిన విధానం ఆయన సత్యమైన సంత్ అనే అంశాన్ని ధృవపరుస్తుంది.

కష్టాలలో ఉన్నప్పుడు మనిషి దైవ సహాయాన్ని అర్థిస్తాడు. తన దుఃఖాలను, బంధనాలను తొలగించుకోడానికి యత్నిస్తాడు. అప్పుడు ఆ సర్వశ్రేష్ఠుడైన జగధాధారుడు సంత్ మహాత్ముల రూపంలో నేలపై అవతరిస్తాడు. సతగురువు శరణం పొందిన వారు కర్మబంధనాలనుండి తప్పక విముక్తి పొందుతారు. ఆత్మలకు మానవ బంధనాలనుండి విముక్తి కలిగిస్తాడాయన. ఒకసారి హుజూర్ స్వామీజీ మహారాజ్‌గా, మరొకసారి హుజూర్ రాయ్‌సాహెబ్ మహారాజ్‌గా, ఇంకొకసారి హుజూర్ దాతాదయాల్ జీ మహారాజ్‌గా అవతరించి దుఃఖితులకెందరికో బంధనాల నుండి విముక్తి కల్గించాడు ఆ పరమాత్ముడు.

సామాన్య జనులందరికీ సత్సంగాలను అందించమని హుజూర్ సాలిగ్‌రామ్ మహారాజ్ తన గురువైన హుజూర్ స్వామీజీ మహారాజ్‌ను ప్రార్థించారు. ఎంతో దయతో సాధారణ మానవాళిని జాగృత పరిచారు. మనిషి అంతరంలో తనను తాను తెలుసుకోవాలని, మానవ జన్మ పొందినందుకు అది సార్థకత చెందాలని అసలు లక్ష్యాన్ని గుర్తు చేశారు. ఆత్మ సర్వోత్కృష్టమైనది. అది మానవ శరీరమనే గృహంలో నివసిస్తున్నది. ఒకానొక ఫలితాన్ని సాధించడం కోసం, తన లక్ష్యంతో ఇలా ఆత్మ మానవశరీరంలో ఉంటోంది. ఆ లక్ష్యం నెరవేరగానే అది ఒక ఆకృతిలో నుండి మరొక ఆకృతి లోకి మారిపోతుంది. మనిషి దేహం నశ్వరమైనది. కాగా ఆత్మకు నాశనం లేదు. ఇది శాశ్వతమైనది. ఆత్మ పరమాత్ముని అంశం అని బోధించి మానవాళికి మార్గం చూపారాయన. ఆయన దయను, ఆశీర్వాదాలను పొందిన రాధాస్వామి మతానుయాయులు ఎంతో అదృష్టవంతులు.

హుజూర్ రాయ్ సాహెబ్ జీవిత చరిత్ర ద్వారా ఆయన ఆశయాలు, ఆనాటి ముఖ్య సంఘటనలు, ఆయన జీవన విధానం తెలుసుకోగలిగే అదృష్టం లభించింది. శ్రీమతి జ్యోతిరాణి ఈ జీవన చరితాన్ని సమర్థవంతంగా తెలుగులోకి అనువదించింది. మూలగ్రంథంలోని తాజాదనాన్ని పరిమళాన్ని, అంతస్సూత్రాన్ని యథాతథంగా తెలుగు పాఠకులకు ప్రయోజనకరంగా అందించిన ఆమెకూ, ఆమె కుటుంబానికి హుజూర్ మహారాజ్ ఆశీస్సులందించుగాక! ఇలా తన జీవిత చరిత్రను తెలుగులో వెలువరించుకోవటం రాయ్ సాహెబ్ కోరికే తప్ప మరేం కాదు. ఆయన ఇచ్ఛ మహత్తరమైనది.

ఆయన సత్సంగీయులందరిపై కృప చూపి ఆశీర్వదించాలని నేనాయన చరణకమలాలకు నమ్రతా భక్తులతో మోకరిల్లుతున్నాను.

తేది : 24/7/1998
నిజామాబాద్, ఆంధ్ర ప్రదేశ్.

ఆయన సేవలో
శివ మంగళ సింగ్

# ఆశీస్సు

కొన్ని గ్రంథములు కాలక్షేపమునకు చదివెదరు. మరికొన్ని వినోద విజ్ఞానముల కొరకు. ఇవి అన్నియు ఇంద్రియానుభూతులనే కలిగించును. వేరొక వర్గమునకు చెందినవి ఆత్మలో లోతులను అన్వేషింపజేయును. చదివిన ప్రతిసారియు ఒక క్రొత్త అనుభూతిని కల్గించును. ఇవి సర్వోత్తమములు.

ఈ గ్రంథముకూడా ఆ కోవకుచెందినదే. హుజూరు రాయ్‌సాలిగ్రాం మహారాజు గారి జీవిత చరిత్ర. వీరు సురత్ శబ్ద యోగమును భగవత్ ప్రాప్తి పొందగోరు జిజ్ఞాసులకు అందింపచేసిరి. ఇప్పుడది రాధాస్వామి మతముగా బహుళ ప్రచారములో గలదు. అట్టి మహనీయుల పవిత్ర చరితాంశములను తెలిసికొని ఆనందించి, వారి హితోపదేశములను స్మృతికి తెచ్చుకొనుటకంటె ఆధ్యాత్మికోన్నతికి ఉపయుక్తమగు మార్గము మరేమి గలదు?

అట్టి ఈ సన్నివేశములను చదివి, ప్రేరణ పొంది కృతార్థులగుదురు గాక! ఇట్టి కృతిని హిందీ నుండి తెనుగుభాషలోనికి అతి సరళాతిసరళమైన భాషలో భావాంశము చెడకుండా, ఇతర ప్రయోజనాపేక్ష లేకుండా నిజమైన ఆత్మానందము కొరకు శ్రమించి కృషి చేసిన సాధ్వీమణి చి॥జ్యోతిరాణికి ఆ పరమదయాళుడు సుఖము, శాంతిని చేకూర్చి ఆమె మనోవాంఛలను సిద్ధింపజేయుగాక యని ప్రార్థన.

రాధాస్వామి దయాల్ కి దయా

రాధాస్వామి సహాయ్ ॥

ఇట్లు
**ఎం. ఈశ్వరయ్య**
ఆచార్యులు
ప్లాట్ నెం.7, వెస్టు మారేడుపల్లి
సికింద్రాబాద్, ఆం. ప్ర. .

తేది : **22/7/1998**

# స్ఫూర్తి

రాధాస్వామి మతస్థాపకులైన హుజూర్ స్వామీజీ మహారాజ్ జీవనచరిత్ర ప్రచురించి లోగడ శ్రీమతి జ్యోతిరాణి గారు అనేక ప్రశంసలందుకున్నారు.

ఇప్పుడు స్వామీజీ మహారాజ్ ప్రధాన శిష్యులైన రాయ్ షాలిగ్‌రామ్ మహారాజ్ జీవనచరిత్ర అనువదించారు.

శాస్త్ర పఠనము కన్న మహాత్ముల జీవన చరిత్రలు పాఠకులకు స్ఫూర్తినిస్తాయి. ఎందుకంటే ఇందులో వారి ఆచరణాత్మకమైన జీవనవిధానం పాఠకుని అణువణువున జీర్ణించుకుపోతుంది.

రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ గారు కారణజన్ములు. ఆయన "ప్రేమ్ పత్ర్" ద్వారా ఎందరో సత్సంగీయుల జీవనములో మార్పు తెచ్చారు. ఈ పుస్తకం కూడా మరెందరో సత్సంగీయుల జీవన విధానంలో మార్పు తేగలదని ఆశిస్తున్నాను.

శ్రీమతి జ్యోతిరాణి గారు మూలంలోని భావానికి ఏ విధమైన లోపం రానీయకుండా సమర్థవంతంగా ఈ పుస్తకాన్ని అనువదించారు. శాంతికాములకు ఈ పుస్తకం ఎంతగానో తోడ్పడుతుంది.

హుజూర్ మహారాజ్ ఆమె కృషికి సాధనకు ఆశీస్సులందించుగాక!

- గుడికందుల మల్లేశం
ఆచార్యులు

మంచిర్యాల
21/7/1998

# ప్రేరణ

"ఆప్ ప్రగటే ఇస్ జగత్ మే, జీవకాజ్ సుధార్‌నే ।
శబ్దనావ బనాయ సుందర్, జీవ దుఃఖిత ఉబార్‌నే ॥ "

అంటూ మహర్షి దాతాదయాల్ మహారాజ్ తమ సద్గురువు హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్‌ను కీర్తించారు. దుఃఖితులను భవసాగరం నుండి దాటించడానికి శబ్దమనే నావను తీసుకుని ఏతెంచిన ఆ పరమతత్వాధారుని ప్రతిరూపానికి "ప్రాణ్ తన్ మన్ కర్మవాణీ సబ్ హైం అర్పణ్ లీజియే-మై హుం శరణాగత తుమ్హారా దాస్ అప్నా కీజియే" అని వేడుకున్నారు. దుఃఖితులను నిజగృహానికి చేర్చడానికే సంత్ రూపాన్ని ధరించి అవతరిస్తాడు ఆ పరమాత్ముడు. అలా అవతరించిన ఈ ఇద్దరు పరమసంతులనూ స్మరించుకుంటున్న ఈ శుభతరుణంలో హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ జీవితచరిత్రను తెలుసుకునే అవసరం ఎంతయినా ఉంది. స్వామీజీ మహారాజ్ జన్మదినాన దానిని ఆవిష్కరించుకోవటం మరింత సమంజసంగా ఉంది.

హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ రాధాస్వామి మతసంస్థాపకులైన హుజూర్ స్వామీజీ మహారాజ్‌కు ముఖ్యశిష్యులు. స్వామీజీ మహారాజ్ తదనంతరం ఆగ్రాలో రాధాస్వామి మతాన్ని కొనసాగించి వేలాది మందిని తన సత్సంగ వచనామృత ధారలతో, సాధనాభ్యాసాలతో, ఉపదేశాలతో తరింపచేశారాయన.

మహాపురుషుల జీవిత చరిత్రలు సామాన్యులకు సర్వదా ఆచరణీయాలు. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ జీవిత చరిత్రను చదివితే ఆయన తన సద్గురువుపట్ల ఎంతటి నిష్ఠతో, సంపూర్ణ శరణాగతుడై ప్రేమ, శ్రద్ధ, భక్తి, విశ్వాసం పెంచుకున్నారో విదితమవుతుంది. మనోవాక్కాయ కర్మల చేత ఆయన తన సద్గురువును సేవించిన వైనం అనన్య సాధ్యం.

వృత్తిరీత్యా పోస్టల్ విభాగంలో పనిచేసిన రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ఆ శాఖకు ఇతోధికమైన సేవలందించి పోస్ట్ మాస్టర్ జనరల్‌గా నియమితులయ్యారు. ఆ కాలంలో అంతటి ఉన్నతపదవిని అలంకరించిన తొలి భారతీయుడు రాయ్‌సాలిగ్‌రామ్ మహారాజే!

"సత గురుసే కరూ పుకారీ - సంతన్ మత్ కీజే జారీ" అంటూ సామాన్యులందరి కోసం సత్సంగ సమావేశాలను ప్రారంభించి, వచనామృతం కురిపించమంటూ స్వామీజీ మహారాజ్‌ను వేడుకున్నారు సాలిగ్‌రామ్ మహారాజ్. వీరి మాట విని 1861లో బసంతపంచమి రోజున "సత్సంగం" ప్రారంభించారు స్వామీజీ మహారాజ్. ఇందుకు సత్సంగీయులం అందరం ఆయనకు ఎంతగానో ఋణపడి ఉన్నాం. అంతేకాదు. శిష్యుడు తన సతగురువును సేవించవలసిన విధానాన్ని తాను ఆచరించి శిష్యకోటికి మార్గదర్శకులయ్యారు. 'ప్రేమబాని', 'ప్రేమపత్ర్', 'ప్రేమ్ ప్రకాశ్' వంటి అనేక గ్రంథాలు రాసి విలువైన సందేశాలను అందులో చేర్చి మనకు అందించారు. మనందరి ఆరాధ్యదైవమైన సంత్ శిరోమణి దాతాదయాల్ మహారాజ్‌కు సద్గురువులైనందున మనకు మరింత సన్నిహితులయ్యారు.

దాతాదయాల్ మహారాజ్ సత్సంగం, సాధన, ఆధ్యాత్మిక సాహిత్యాలను త్రివేణీ సంగమంగా నడిపించి ఎందరో సంతులనూ, పరమ సంతులనూ తయారు చేశారు. ఐదువేల ఆధ్యాత్మిక గ్రంథాలు రాసి వాటిని అమూల్య నిధి నిక్షేపాలుగా, వారసత్వపు ఆస్తిగా మనకు అందించి వెళ్లారు.

హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ గురించి గానీ, మహర్షి దాతాదయాల్ శివవ్రత్‌లాల్ మహారాజ్ గురించి గానీ, పరమసంత్ పరమదయాల్ పండిత్ ఫకీర్‌చంద్ మహారాజ్ గురించి గానీ ఎంత చెప్పుకున్నా తక్కువే! ఎంత వర్ణించుకున్నా తనివి తీరదు. నిజానికి చర్మం వలిచి చెప్పులు కుట్టినా వారి ఋణం తీరదు. అయితే ఒక్క పనిచేసి మనం వారి ఋణం తీర్చుకోగలం. వారు వేసిన బాటలో నడిచి, వారు ఉపదేశించిన ప్రవచనాలను ఆచరించి, అంతరంలో సురత్ శబ్ద యోగ సాధనలో మమేకమై శబ్ద ప్రకాశ స్థితిని పొంది, స్థూల, సూక్ష్మ శరీరాలను దాటి, కారణ శరీరంలో ప్రవేశించి అలఖ అగమ అనామీ స్థానాలను దాటి రాధాస్వామి దయాలుని ధామంలోకి చేరుకున్నప్పుడే మన జన్మకు సార్థక్యం చేకూరుతుంది. వారి ఋణం తీరుతుంది.

లోగడ "హుజూర్ స్వామీజీ మహారాజ్ జీవన చరితం" అనువదించినప్పుడు ఆచార్యులు, సత్సంగీయులూ అభినందించి, ఆదరించి, ఆశీర్వదించారు. ఇప్పుడు హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ జీవిత చరిత్రను ఆయన ప్రేరణ చేత తెలుగులో సవినయంగా అందిస్తున్నాను. నా చేత ఈ చిన్నిసేవ చేయించుకుంటూ ప్రతి అక్షరాన్నీ తనే నా చేత రాయించుకున్న పరమపూజ్యులు దాతాదయాల్ శివవ్రత్‌లాల్ మహారాజ్‌కూ, పరమదయాల్ పండిత్ ఫకీర్‌చంద్ మహారాజ్‌కూ, గురుదేవులు ఆనందరావు మహారాజ్‌కూ శతకోటి ప్రణామాలర్పిస్తున్నాను.

శ్రీ అజుధ్యా ప్రసాద్ సాహబ్ రాసిన హుజూర్ మహారాజ్ జీవనచరితాన్ని అనువదించాననీ, దానికి పీఠిక రాసిమ్మనీ పూజ్యులు శ్రీ శివమంగళ్‌సింగ్ మహారాజ్‌ని ప్రార్థించినప్పుడు ఆయన, "దాతా దయాల్ మహారాజ్ కూడా రాశారుగదా! అది కూడా ఇందులో చేర్చితే బాగుంటుంది" అని దాతా దయాల్ మహారాజ్ రాసిన పుస్తకం ఇచ్చారు. కానీ అది ఉర్దూలో ఉంది. ఉర్దూ రాయటం, చదవటం నాకు బాగారాదు కనుక ఆచార్యులు శ్రీ ఈశ్వరయ్య గారినీ, శ్రీ కైలాసపతి గారినీ సంప్రదించాను. శ్రీ కైలాసపతి గారు ఉర్దూ పుస్తకంలోఉన్న అంశాలను క్లుప్తంగా హిందీలో రాసిచ్చారు. దానిని తెలుగులోకి రాసుకుని సందర్భానుసారం చేర్చాను. ఇందుకు శ్రీ కైలాసపతి అంకుల్ గారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. పీఠిక రాసి ఆశీర్వదించిన శ్రీ శివ మంగళ్‌సింగ్ మహారాజ్‌కూ, ఆచార్యులు శ్రీ ఈశ్వరయ్య గారికి, ఆచార్యులు శ్రీ గుడికందుల మల్లేశం గారికి, ఆచార్యులు శ్రీ కైలాసపతి శ్రీవాత్సవ గారికీ నన్నెంతగానో అభిమానిస్తూ ఆదరిస్తున్న సత్సంగ సోదర సోదరీమణులకూ హృదయ పూర్వకముగా ప్రేమతో రాధాస్వామి.

**జ్యోతిరాణి**
రాధాస్వామి సత్సంగం
సికింద్రాబాద్

**28/7/1998**

రాధాస్వామీ

# ప్రార్థన

కరూఀ బినతి రాధాస్వామీ ఆగే । గహరీ ప్రీత్ చరన్ మే లాగే ॥

మన్ చంచల్ కో థిర్ కర్ లీజే । ధృఢ్ పర్‌తీత్ చరన్ మే దీజే ॥

మై బలహీన్ నహీఀ గున్ కోయీ । చరన్ తుమ్హారే పక్‌డే సోయీ ॥

రాధాస్వామీ మాత్ పితా పతి మేరే । రాధాస్వామీ చరనన్ సుక్ఖ్ ఘనేరే ॥

రాధాస్వామీ బినా కోయి నహీఀ బాచే । రాధాస్వామీహై గురు సతగురు సాంచే॥

రాధాస్వామీ దయా కరే జిస్ జన్ పర్ । సోయీ బచే శబ్ద ధున్ సున్ కర్ ॥

నిత్త్ నవీన్ ప్రీత్ హియే ఆవే । సేవా భజన్ కరత్ రస్ పావే ॥

సత్ సంగ్‌కీ చాహత్ రమే నిస్ దిన్ । హరష్ హరష్ నిత్ గావే తుమ్ గున్॥

కాల్ కరమ్ సే లేవ్ బచాయీ । సురత్ శబ్ద్ కీ కరూఀ కమాయీ ॥

యహ అరజీ మేరే సున్ లీజే । కిర్‌పా కర్ మోహి బఖ్‌శిష్ దీజే ॥

రాధాస్వామీ దాతా దీన్ దయాలా । అపనీ దయాసే కరో నిహాలా ॥

❋ ❂ ❋

మేరే ప్యారే గురు దాతార్ । మంగ్‌తా ద్వారే ఖడా ॥

మై రహా పుకార్ పుకార్ । మెహర్ కర్ దేఖో జరా ॥

బర్‌ఖావో ఘటా అపార్ । ప్రేమ్ రంగ్ దీజే బహా ॥

మై నీచ్ అధమ్ నాకార్ । తుమ్హారే ద్వారే పడా ॥

మేరీ వినతీ సునో ఘర్ ప్యార్ । ఘట్ ఉమంగావో దయా ॥

మేరా జనమ్ సుఫల్ హో జాయ్ । తుమ్ గున్ గావూఀ సదా ॥

రాధాస్వామీ పితా హమార్ । జల్దీ పార్ కియా ॥

| ఆదిసంత్ కబీర్ | జన్మించిన సం॥ | నిర్యాణం చెందిన సం॥ | జీవించిన కాలం |
|---|---|---|---|
| | 1455 | 1575 | 120 సం॥లు |

రాధాస్వామి మత సంస్థాపకులు
హుజూర్ స్వామీజీ మహారాజ్
(శివదయాల్ సింగ్)
ఆగ్రా 1818 1878 60 సం॥లు
(28 సం॥లు పీఠాధిపతి)

→ హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్
(పోస్ట్ మాస్టర్ జనరల్) ఆగ్రా
1825-1898-73 సం॥లు (20 సం॥లు గురు పదవిలో)
(1878 నుండి 1898 వరకు)

→ బాబా జయమల్ సింగ్‌జీ
(బ్యాస్ శాఖ)

→ దాతా దయాల్ మహర్షి శివవ్రత్‌లాల్ వర్మన్
ఎం.ఏ., ఎల్.ఎల్.డి.,
వారణాసి (యు.పి.)
1860-1939 - 79 సం॥లు
(1893 నుండి 1939 వరకు గురు పదవిలో ఉన్నారు)

→ పండిట్ బ్రహ్మ శంకర్ మిశ్రా
(1861-1907)

→ పరమదయాల్ పండిత్ ఫకీర్‌చంద్‌జీ మహారాజ్
హోషియార్‌పూర్, పంజాబ్
18-11-86 - 12-9-1981 95 సం॥లు
(1939 నుండి 1981 వరకు - 42 సం॥లు గురుపదవిలో ఉన్నారు)

→ దయాల్ నందుభాయిజీ మహారాజ్
నిజామాబాద్
1894-1975 - 81 సం॥లు
(36 సం॥లు పీఠాధిపతి పదవిలో ఉన్నారు)

→ ప్రస్తుత గురువు
శివమంగళ్ సింహ్ మహారాజ్
నిజామాబాద్
6-9-1938

→ పండిట్ బువాదత్త శర్మ పీరేముగా మహారాజ్
ఢిల్లీ 31-3-1902 - 22-5-1995 - 93 సం॥లు

→ దయాల్ ఆనంద్‌రావు మహారాజ్
(దయాల్ ఆనంద్) సికింద్రాబాదు.
6-5-1912/22-3-1990 - 78 సం॥లు
(1975-1990 - 15 పీఠాధిపతి)

→ ఆచార్య ప్రేమానంద్ రాయ్ మహారాజ్
వారణాసి - యు.పి.,
22-11-1918

## "బ్యాస్" శాఖ

1. స్వామీజీ మహారాజ్

2. బాబా జయమల్‌సింగ్ మహారాజ్
1878 నుండి 29-12-1903 వరకు 25 సం॥లు పీఠాధిపతిగా ఉన్నారు.

3. బాబా సావన్ సింగ్ మహారాజ్
20-7-1858/2-4-1948 - 90 సం॥ 1903 నుండి 1948 వరకు 45 సం॥లు పీఠాధిపతిగా ఉన్నారు.

4. సర్‌దార్ బహదూర్ జగత్ సింగ్ మహారాజ్
27-7-1884/22-10-1951 - 67 సం॥ 1948 నుండి 1951 వరకు 3 సం॥లు పీఠాధిపతిగా ఉన్నారు.

5. చరణ్ సింగ్‌జీ మహారాజ్
12-12-1916 - 1990 - 74సం॥ 1951 నుండి 1990 వరకు 39 సం॥లు పీఠాధిపతిగా ఉన్నారు.

6. గుర్‌ేందర్ సింగ్ మహారాజ్ (ప్రస్తుత గురువు)
1990 నుండి

## "ఆగ్రా" శాఖ

1. స్వామీజీ మహారాజ్
2. హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ - రాయ్ సాహబ్
3. పండిట్ బ్రహ్మ శంకర్ మిశ్రా - మహారాజ్ సాహబ్
4. సర్కార్ సాహెబ్ మహారాజ్ - బాబూజీ మహారాజ్
5. సాహెబ్ జీ మహారాజ్
6. మెహతాజీ మహారాజ్
7. డా॥ లాల్ సాహెబ్ మహారాజ్ (ప్రస్తుత గురువు)

# పరమ పురుష పూరణ్ ధనీ
# హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్
# జీవన చరితం

**జ**బాన్ పర్ బార్ ఖుదాయా, యహ కిస్‌కా నామ్ ఆయా ।
కి మేరే నుతుక్ నే బోసే మేరీ జబాన్ కే లియే ॥

హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ సత్, పవిత్రత, సదాచార, సంస్కృతులు కలబోసిన ధర్మస్వరూపుడు.

ప్రపంచంలో కబీర్ సాహబ్, బుద్ధ భగవానుడు మొదలైన అనేక పవిత్ర విభూతులు అవతరించడం జరిగింది.


హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ 'ఆగ్రా'లోని పీపల్ మండీలో నివసించే కాయస్థ మథుర్‌ల ఉత్తమ వంశంలో అవతరించారు. ఆయన ఫాల్గుణ శుద్ధ అష్టమి శుక్రవారం తెల్లవారుజాము 4 గంటల 30 నిమిషాలకు 1929 మార్చి 14వ తేదీన అవతరించారు.

రాధాస్వామి మత సంస్థాపకులు, పరమ పురుషుని అవతార స్వరూపులు అయిన హుజూర్ స్వామీజీ మహారాజ్‌కి ముఖ్యశిష్యులైన హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ రాయ్ సాహబ్‌గా, రాయ్ బహదూర్‌గా, హుజూర్ మహారాజ్‌గా సుప్రసిద్ధులయ్యారు.

తొమ్మిదినెలలు తల్లి గర్భ వాసాన ఉన్న తరువాతే శిశువు జన్మిస్తాడు. ఇది లోక సహజం. కానీ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ 18 నెలలు తమ తల్లి గర్భంలో ఉండటం విశేషం.ఆయన ఈ ప్రపంచంలో కన్ను విప్పినప్పుడు 18 నెలల ప్రాయపు శిశువుల లాగే ఉండటం మరింత విశేషం. ఇంత ఎదిగినా తల్లికి గర్భంలో ఎలాంటి కష్టం కలగకపోవటం ఇంకా విశేషం.

రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ జన్మించిన సమయాన్ని పరిశీలించిన జ్యోతిష్యులు గ్రహచలనాలను లెక్కవేసి జన్మకుండలి రాశారు. అటువంటి గ్రహగతులలో జన్మించిన శిశువు ప్రాపంచికంగానూ, పరమార్థ మార్గంలోనూ గొప్పవాడవుతాడని జ్యోతిష్యులు చెప్పారు. అది అక్షరాలా నిజమైంది. ఆ జన్మకుండలి స్వరూపం ఇలా ఉంది.

# 'జన్మ సాఖి'




అన్ని శుభ గ్రహాలు లగ్నాధిపతిని చూస్తున్నాయి. శుక్ర, బుధ శుభ గ్రహాలు లగ్నంలో ఉన్నాయి. గ్రహాల అశుభదృష్టి ఎక్కడా లేదు. ఇలాంటి యోగం చాలా కొద్ది మందికే ఉంటుంది. ఉన్నత శుభగ్రహాలు కనిపించాయి. అవి ప్రపంచంలోని అధికారం, ధనాభివృద్ధిని చూస్తున్నాయి. సూచిస్తున్నాయి. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ పై ప్రభావం చూపించిన ఈ యోగఫలం కారణంగా ఆయన కాలుని ప్రభావానికి లోబడక పవిత్రమైన నడవడి గలవారై, కామక్రోధాది అరిషడ్వర్గానికి లొంగనివారై, సత్వగుణ ప్రధాన ప్రవృత్తి గల వారయ్యారు.

ఎనిమిదవ ఇంటి యజమానిగా ఉన్న బుధ గృహం శుభగ్రహం. ఈతడు సరైన లగ్నంలో పరివేష్ఠించి ఉన్నాడు. శుక్రుడు శుభుడై ఉన్నాడు. ఇది ఉన్నతస్థాయి పరమార్థికి ఉండే యోగం. దీని ఫలితంగా ఈ జాతకుడు కాలుని మాయాజాలానికి వశుడుకాడు. ఇతరులపై కాలుని ప్రభావాన్ని పడనీయడు. దీనిని బట్టి - ఇన్ని రకాలుగా శుభగతులను కలిగిన రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ సాక్షాత్తూ భగవదవతారుడని తెలుస్తోంది.

ప్రపంచంలో ఈ జాతకుడు ఉన్నత స్థాయి అధికారి కాగలడని మంగళగ్రహం స్పష్టం చేస్తోంది. ప్రథమ మంగళగ్రహం మూడవ ఇంట, రెండవది స్వగృహంలో ఉండగా మూడవ ఇంటి మంగళగ్రహం పదవ ఇంటికి యజమాని రాజగృహాన్ని చూడటం గమనార్హం. మంగళుడు - కుజుడు రాజగృహాన్ని పూర్ణ దృష్టితో చూస్తున్నాడు.

దీనిని బట్టి జాతకుడు లోకంలో అత్యున్నత పదవులను అధిరోహిస్తాడు. అది నిజమేనని రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ పోస్ట్ మాష్టర్ జనరల్ పదవిని అలంకరించటంతో ఋజువైంది. ఇంతటి ఉన్నత పదవి అంతకు ముందు ఏ భారతీయునికీ లభించలేదు.

రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ తండ్రిపేరు రాయ్ బహదూర్ సింహ సాహబ్. ఈయన వృత్తిరీత్యా న్యాయవాది. శివభక్తుడు. మంచి స్వభావం గలవాడు. తను చేసే న్యాయవాద వృత్తి వలన వచ్చేఆదాయంలో నుండి ఇంటి ఖర్చులకు అవసరమైనంతవరకే వాడుకుని మిగతా ధనమంతా దానధర్మాలు చేసేవాడు. ప్రాపంచిక మోహాలలో చిక్కుకోరాదని రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ తన తల్లికి బోధించేవారు. పరలోకం గురించి ఆలోచించటం అవసరం అంటూ ప్రపంచం నాశనమైనదనీ, పరలోకపు సద్గతులను గురించీ, వైరాగ్యతత్వం గురించీ ఆమెకు వివరించేవారు.

రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ దాదాపు రెండేళ్ళ ప్రాయంలో ఉన్న సమయంలో మంచంనిండా నల్లులు నిండాయి. అది చూసి వారి మాతృశ్రీ తమ పడకను నేలపైన పరిచి తన పక్కనే చిన్ని సాలిగ్‌రామ్‌ను పడుకోబెట్టింది. దాదాపు అర్ధరాత్రి దాటి ఉంటుంది. ఒక పాము అక్కడికి వచ్చింది. ఆ రోజుల్లో వారి కుటుంబీకులు నాగదేవతను పూజించేవారు. సర్పం పడగవిప్పి రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్‌ని ఇతర పురుగూ పుట్రా బాధించకుండా కాపలాకాయ సాగింది. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ఆ సర్పాన్ని చేతితో పట్టుకుని "ఇది ఏమిటి?" అని అడుగుతున్న వాడిలా ఆమెకు చూపించసాగారు. ఆచారం ప్రకారం తల్లి సర్పం ఎదుట బియ్యం వుంచింది. సర్పం వరుసగా మూడు రోజులపాటు రాత్రిపూట వచ్చి ఆయనకు కాపలా కాసింది. రోజూ ఆయన దానిని పట్టుకుని తల్లికి సైగచేసేవారు. అలా అది రోజూ వస్తుంటే పసివాడికి ఏదైనా అపాయం కలుగుతుందేమోనని భయపడిన తల్లి ఆ సర్పాన్ని ఇకపైన రావొద్దని ప్రార్థించింది. ఆమె ప్రార్థనను అంగీకరించిందేమో మర్నాటినుండి అది రావటం మానుకుంది.

ఒకసారి ఓ సాధువు వీరింటికి వచ్చాడు. ముందుగా ఆయన రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్‌ను దర్శించి ఈ బాలుడు ప్రపంచానికీ, పరమార్థానికీ ఎంతో మేలు చేయనున్నాడనీ, పేరు ప్రతిష్టలు సంపాదిస్తాడనీ చెప్పాడు.

1832వ సంవత్సరంలో రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ తండ్రిగారికి అంత్య

సమయం వచ్చేసింది. ఒంట్లో నలతగా ఉన్నట్లనిగించింది. కాస్సేపు ధ్యానం చేసుకున్నారు. ఆ తరువాత తమ ఇంట్లో ఉన్న రాగి, ఇత్తడి వస్తువులను తన దగ్గరికి తీసుకురమ్మని చెప్పారు. ఎవరూ ఆయన మాటల్ని పట్టించుకోలేదు. అది చూసి ఆయన, "పాత్రలన్నింటిని తెమ్మంటే మీరు తేవటమే లేదు. శివుడు వాటి నన్నిటినీ బంగారు వస్తువులుగా మారుస్తానన్నాడు. ఎందుకంటే ఇంటి ఖర్చు కోసం నేనేమీ దాచలేదు. గనుక ఆయనలా మారుస్తానన్నాడు. దీని వలన ఇంటి ఖర్చులకుఇబ్బంది ఉండదనీ చెప్పాడు. మూడుసార్లు తెమ్మన్నాను. మీరు వాటిని తీసుకురాలేదు. ఇదీ మంచిదే అయింది. శివుడు మళ్ళీ తనే చెబుతున్నాడు. "నీ ఈ పుత్రుడు స్వయంశక్తి గలవాడు. ప్రతాపవంతుడు. ఇలాంటి ధనాన్ని వాడుకోవడాన్ని అంగీకరించడు. దైవేచ్ఛ" అని చెప్పారాయన. తరువాత కొంత సేపటికి పరమధామానికి తరలిపోయారు.

తండ్రిగారు శరీర త్యాగం చేసినప్పుడు రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ వయసు దాదాపు నాలుగుసంవత్సరాలు! ఆయన అన్నగారు రాయ్ నందకిశోర్ గారికి దాదాపు పది సంవత్సరాలు! ఆయన సరళ, సాధు స్వభావం గలవాడు. కొన్నేళ్ళ తరువాత ఫైజాబాద్‌లో "ఎక్స్ట్రా అసిస్టెంట్ కమీషనర్"గా ప్రభుత్వోద్యోగంలో చేరి పదవీ బాధ్యతలను స్వీరించారు. మంచిపేరు, ప్రతిష్ఠలను సంపాదించారు. ఆ రోజుల్లోనే ఆయన నెల జీతం 700 రూపాయలు ఉండేది. 1870లో తన 48వ యేట ఆయన శరీరాన్ని త్యజించారు.

రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ తల్లిగారు ఎంతో సహృదయురాలు. కల్లాకపట మెరుగని అమాయకురాలు. భక్తి ప్రేమలు పుష్కలంగా కలిగిన ఉత్తమురాలు. భర్త మరణానంతరం పిల్లలకు శ్రద్ధగా ఉన్నత విద్యలు నేర్పించింది. జ్యోతిష్యులు, పండితులు రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ జన్మపత్రికను పరిశీలించి ఈ కుర్రవాడు మహాకీర్తిశాలి అయి మానవజాతికి ఐహికాధ్యాత్మిక సంపదల్ని సమకూరుస్తాడనీ, ఉన్నత స్థాయి పరమార్థి అవుతాడనీ, దయా స్వరూపుడవుతాడనీ భవిష్యవాణి చెప్పటంతో మహారాజ్ గారి తల్లి ఎంతో సంతోషపడేది.

7, 8 సంవత్సరాల వయసు నుండే రాయ్ సాలిగ్రామ్ మహారాజ్‌లో ధర్మ వివేచన విశేషంగా వికసితమైంది. ఆయన ఆలోచనా విచారాలను, బుద్ధిని చూసి గొప్ప గొప్ప వాళ్ళే ఆశ్చర్యచకితులయ్యేవారు. ధర్మ సూక్ష్మ విషయాలనెన్నిటినో ఆయన సరళ, సులభరీతిలో బోధించేవారు. ఆయన సాంగత్యంలోకి వచ్చిన వారు ఆయన సదాచార, నిరాడంబర జీవనాన్ని తాము కూడా అనుసరించేవారు.

రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ఆరు నుండి పదకొండు సంవత్సరాల వయసు మధ్యలో ఉన్న కాలంలో ఎవరితో మాట్లాడినా జరగబోయే విశేషాలను చెప్పేడివారు. అంతా ఆయన అన్నట్లే జరిగేది. ఈ అనుభవాలతో కొందరు మహిళలు తమ తమ వ్యక్తిగత సమస్యలను, సంశయాలను, రహస్యాలను గురించి ఆయనను ప్రశ్నించేవారు. ఆయన శలవిచ్చినట్లే ఆయా సంఘటనలు జరిగేవి.

ఒకసారి రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ మేలాకు వెళ్ళి యమునా నదిలో పడవ ఎక్కారు. నది మధ్యలోకి వెళ్ళాక అకస్మాత్తుగా పడవను నడుపుతున్న తెడ్లు నీళ్ళలోకి జారిపోయాయి. మహారాజ్‌కి నీళ్ళలో అత్యధిక ప్రకాశం కనిపించింది. ఆయనకు ఎలాంటి కష్టమూ కలగలేదు. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ అన్నగారికి స్నేహితులైన లాలా కన్హయ్యాలాల్ గారు అదే పడవలో పయనిస్తున్నారు. వెంటనే ఆయన నీళ్ళలోకి దూకారు. దైవకృప వలన ఆ క్షణాలలో నదిలోని నీళ్ళు నడుముల వరకే నిలిచాయి. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్‌కి ఏ కష్టమూ కలగకూడదనుకున్న కన్హయ్యాలాల్ గారి కాంక్ష నెరవేరింది. ఆయన్ని ఈయన తీరానికి నడిపించుకువచ్చాడు.

ఆ రోజులలో మాథుర్ కుటుంబాలలో అతి పిన్న వయసులోనే వివాహాలు జరిగేవి. వివాహానికి పూర్వం అందరూ తప్పనిసరిగా కులగురువు వద్ద దీక్ష తీసుకోవాలి. వివాహం కుదిరాక రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్‌ను కూడా గోసాయి గురువునుండి దీక్ష తీసుకొమ్మని అడిగారు కుటుంబసభ్యులు. గోసాయీ గురువు గారిని కొన్ని గంభీరమైన, నిగూఢమైన, ధర్మ, ఆధ్యాత్మిక సంబంధ ప్రశ్నలడిగారు రాయ్ సాలిగ్రామ్ మహారాజ్. కులగురువు గోసాయీ వాటికి సరైన సమాధానాలు చెప్పలేకపోయాడు. మథురకి చెందిన ఈ గోసాయికి ఆధ్యాత్మిక అనుభవం లేదు. మౌనంగా ఉండిపోయాడు. ఆయన్ని గురువుగా ధారణ చేయడానికి నిరాకరించారు మహారాజ్. గురుదీక్ష లేనిదే వివాహం అసంభవం అని బంధు వర్గం నచ్చజెప్పబోయినా ఆయన ఒప్పుకోలేదు. చివరికి ఆయన తల్లి "పుత్రా! ఆజ్ఞాకారి పుత్రునిపైన తల్లికి అధికారం ఉంటుంది. నా కోరికను అంగీకరించు, నా మాట విని ఈ గోసాయి దగ్గర దీక్ష తీసుకో" అంది. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ తల్లి చరణాలను స్పర్శించి ఒక షరతుపై అందుకు అంగీకరించారు. మరెవరైనా యోగ్యుడైన ఆత్మజ్ఞానం గల గురువు తనకు లభిస్తే ఆయన నుండి దీక్ష తీసుకునేందుకు ఈ గోసాయీ గురువు అభ్యంతరం చెప్పక అనుమతినివ్వాలి. రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ పట్టుదల, తల్లి చరణాల పట్ల ఆయనకు గల భక్తి చూసి చకితుడైన కులగురువు గోసాయి ఇందుకు

సమ్మతించాడు. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ తల్లి ఆజ్ఞను ఏనాడూ ఉల్లంఘించలేదు. ఇంతటి భక్తి గల వారు కనుకనే ఇహలోక పరలోకాలలో సఫలతను పొందటం జరిగిందని చెప్పవచ్చు.

రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ మొదటి వివాహం ఫరుఖాబాద్‌లో జరిగింది. కొన్నాళ్ళకు వారికి ఒక కుమార్తె జన్మించింది. శిశువు పుట్టిన తరువాత మహారాజ్ గారి ధర్మపత్ని పరమపదించింది. ఆ తరువాత శిశువుకూడా కన్ను మూసింది.

రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ చాలా పిన్నవయసులోనే పర్షియన్ భాషలో చదువు పూర్తిచేశారు. ఆ తరువాత నాలుగు సంవత్సరాలు ఆగ్రా కాలేజీలో సీనియర్ కేంబ్రిడ్జి పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆయన న్యాయ, వేదాంత శాస్త్రాల్ని కూడా చదివారు. వేదాంత శాస్త్రంలో కాలేజీలో అందరిలోకి ఆయనే ప్రథముడిగా నిలిచేవారు.

రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ తన 18వ ఏట ఉత్తర ప్రదేశ్ ఆగ్రాలో పోస్ట్‌మాస్టర్ జనరల్ ఆఫీసులో 1847వ సంవత్సరం మార్చి 14వ తేదీన నెలకు వంద రూపాయల జీతం మీద ప్రభుత్వోద్యోగంలో చేరారు. పంజాబ్, ఉత్తర ప్రదేశ్, సెంట్రల్ ఇండియా, రాజపుతాన, అవధ్ తదితర ప్రాంతాలన్నీ ఆ పోస్ట్ మాస్టర్ జనరల్ గారితో కలిసి రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ పర్యటించేవారు.

ఈ ఉద్యోగంలో ఉన్న రోజులలోనే రాయ్‌సాలిగ్‌రామ్ మహారాజ్ జ్యోతిష్యాన్ని ఆసక్తిగా చదివి అందులో ప్రావీణ్యతను సంపాదించారు. కొన్నాళ్ళయిన తరువాత ఓ జ్యోతిషగ్రంథాన్ని పర్షియన్ భాషలోకి అనువదించారు. జ్యోతిష శాస్త్ర ప్రవీణులు ఎందరో ఆయన దగ్గరికి వచ్చి శాస్త్ర సిద్ధాంతాలను అడిగి తెలుసుకుని, వాటిని తమ స్వానుభవంతో పోల్చి చూసుకుని సరిపోయాయని సంతృప్తిగా వెళ్ళేవారు. ఇంతకు ముందు ఎవరూ ఇంత క్షుణ్ణంగా ఆ శాస్త్రాన్ని అర్థం చేసుకోలేదనీ, ఇతరులకు సులభంగా బోధపడేలా చెప్పేవారు కాదనీ అనుకునేవారు. మహారాజ్ గారి జ్యోతిష పాండిత్యానికి ఆశ్చర్య చకితులయ్యేవారు.

రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ పోస్టాఫీసుల ఇన్‌స్పెక్టర్ హోదా నుండి క్రమంగా పోస్టాఫీసుల సూపరింటెండెంట్‌గా, ఆ తరువాత పోస్ట్ మాస్టర్ జనరల్ గారికి హెడ్ అసిస్టెంట్‌గా, ఆ తరువాత పర్సనల్ అసిస్టెంట్‌గా, ఆ తరువాత పోస్టాఫీసుల ఛీఫ్ ఇన్‌స్పెక్టరుగా ఉన్న హోదాలలోకి అంచెలంచెలుగా పదోన్నతులు పొందారు.

1850 అక్టోబర్‌లో పోస్ట్‌మాస్టర్ జనరల్‌గా ఉన్న మిస్టర్ రిడిల్‌గారు రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్‌ను సహరన్‌పూర్‌లో పోస్ట్‌మాస్టరుగా నియమించారు. ఈయన అక్కడికి వెళ్ళి పదవీబాధ్యతలు చేపట్టిన నాటికి ఆఫీసులో పనంతా గందరగోళంగా ఉంది. ఆ పోస్టాఫీసు సిబ్బంది జబ్బు పడటంతో పని పేరుకుపోయి ఉంది. అక్కడ అంతకు ముందు నెల రోజుల నుండీ ఏ పనీ జరగలేదు. వేల కొద్దీ తపాల సంచులు, వందలాది పార్శిళ్ళు గమ్యస్థానాలకు చేరకుండా ఆగిపోయాయి. అలా పేరుకుపోయి ఉన్న పనినంతా రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ఇద్దరు గుమస్తాలను తోడుగా తీసుకుని రెండు నెలల్లో ఆపని పూర్తి చేసి ఆఫీసు పనినంతా ఓ కొలిక్కి తెచ్చారు. పోస్టుమాస్టర్ మిస్టర్ రిడిల్ గారు ఇందుకు ఎంతగానో సంతోషించి త్వరలోనే రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్‌కు ప్రమోషన్ ఇప్పిస్తానని వాగ్దానం చేశారు.

1851 సెప్టెంబరులో వేగన్ ట్రెయిన్ ఏజెన్సీ లెక్కలను, అలహాబాద్ పోస్టాఫీసు లెక్కలను రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ఎంతో ప్రశంసనీయంగా పరిశీలన జరిపినందుకు పోస్టుమాస్టర్ జనరల్ మిస్టర్ రిడిల్ గారూ, లెఫ్టినెంట్ గవర్నర్ నీజ్ అనరబుల్ సర్ టామన్స్ గారు ఎంతగానో సంతోషించి 1852 ఏప్రిల్ 1వ తేదీ నుండి ఆగ్రా హెడ్ క్వార్టర్లలో నెలకు 150 రూపాయల జీతం మీద ఇన్‌స్పెక్టింగ్ పోస్ట్ మాస్టర్‌గా నియమించారు.

1852 జూలై 1వ తేదీన రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ పోస్ట్‌మాస్టర్ జనరల్‌కు హెడ్ అసిస్టెంట్-ప్రధాన సహాయకునిగా నియమింపబడ్డారు. ఆ తరువాత క్రమంగా పదోన్నతులు లభించాయి. 1860 నాటికి 350 రూపాయల వేతనం లభించేదాయనకు. అప్పట్లో ఇటావా అనే ఊళ్ళోని పోస్టాఫీసులో జరిగిన దొంగతనాన్ని కూపీ లాగారు. తపాలా సంచులను, తోలు సంచులను తయారు చేయించే ఖర్చులలో కూడా పొదుపు చేశారు.

ఒకసారి ఉద్యోగరీత్యా ప్రయాణం చేస్తూ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ గుర్రం మీద అడవి దారిలో వెళ్తుండగా అడవి ఏనుగుల మంద ఎదురైంది. కానీ ఆ గుంపులోని ఒక్క ఏనుగుకూడా కదలకుండా మెదలకుండా ఆయన్ని చూస్తూ నిల్చుండి పోవటం విశేషం.

ఒకసారి రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ తమ పోస్ట్ మాస్టర్ జనరల్ గారితో కలిసి వృత్తిరీత్యా మరో ఊరికి వెళ్ళారు. అక్కడ ఆఫీసు పనులు ముగిశాక మిగతా

మరికొంత పని చక్కబెట్టిరమ్మని మహారాజ్‌కి చెప్పి, పోస్టు మాస్టర్ జనరల్ మరో ఊరికి వెళ్లారు. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ మిగతా పని ముగించుకుని తన స్వంత నౌకరును వెంటబెట్టుకుని అర్ధరాత్రి 12 గంటలకు మరో ఊరికి బయలుదేరారు. దారిలో ఓ నది ఉంది. దానిని దాటి వెళ్ళాల్సి ఉంది. అది దాటడానికి ప్రయత్నిస్తున్న రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్‌తో అక్కడున్న కాపలా మనిషి "అయ్యా! ప్రతి రాత్రీ సరిగ్గా ఈ వేళకే ఓ పెద్ద పులి ఇక్కడికి వచ్చి నీళ్ళు తాగుతుంది. మీరునిల్చుని ఉన్న వైపు నుండే నడిచి అడవిలోకి వెళ్ళిపోతుంది. కనుక తమరు తక్షణమే ఇక్కడి నుండి వెళ్ళిపోండి" అన్నాడు. అంతలో పులి గర్జన భయంకరంగా వినిపించింది. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ గుర్రం బెదిరింది. కాపలా మనిషి భయంతో వణికిపోతూ క్షణంలో దాపులో ఉన్న ఓ చెట్టెక్కి కూర్చున్నాడు. మహారాజ్ గారి స్వంత నౌకరు అక్కడి నుండి పారిపోయాడు. మహారాజ్‌గారు మాత్రం తన గుర్రంపైన నిర్భయంగా, నిశ్చింతగా, అత్యంత సహజంగా కూర్చునే ఉన్నారు. పులి వచ్చింది. నదిలో నీళ్ళు తాగి తను ఎప్పుడు వెళ్ళే దారి నుండి గాక అనగా మహారాజ్ నిల్చున్న దారి నుండి గాక మరొక తోవ నుండి పరుగెత్తుకుంటూ వెళ్ళిపోయింది. అది వెళ్ళాక రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ బయల్దేరి పోస్ట్‌మాస్టర్ జనరల్ గారు విడిది చేసిన గ్రామానికి చేరుకున్నారు.

పంజాబ్‌లో పోస్టాఫీసులను స్థాపించాలని రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్, పోస్ట్‌మాస్టర్ జనరల్ గారు ఇద్దరూ కలిసి బయల్దేరారు. అక్కడి స్థానికులకు తపాలాఫీసుల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించటం కూడా వారి విధిలో ఒక భాగమే! కానీ పంజాబ్ ప్రజలకు వీరిపై నమ్మకం లేదు. పైగా ద్వేషాన్ని పెంచుకున్నారు. అందుకని హరియాణా ప్రాంతీయులు గుర్రాలపై వస్తున్న మహారాజ్‌పైనా పోస్ట్‌మాస్టర్ జనరల్ గారిపైనా దూరం నుండి ఇటుక ముక్కలు, రాళ్ళు విసరసాగారు. పోస్ట్‌మాస్టర్ జనరల్ గారు, ఆయన వెంట రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ గారు తమ గుర్రాల్ని పరుగెత్తించారు. ప్రజలు కూడా ఇటుకముక్కలు, రాళ్ళతో కొడుతూ వెంబడించారు. అవన్నీ గుర్రాల వెనక పడసాగాయి. వీళ్ళిద్దరినీ అవి ఏమాత్రం గాయపరచలేదు.

ఒకసారి రాయ్‌సాలిగ్‌రామ్ మహారాజ్ ఉద్యోగరీత్యా పల్లకీలో రాత్రిపూట బయల్దేరారు. చిత్తౌడ్ గఢ్ - ఘూంగరౌల్ వద్ద ఒక చిరుతపులి కలిసింది. అది మహారాజ్ పల్లకీతో పాటే నడవసాగింది. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ 'ఇక వెళ్ళు' అని దానిని ఆజ్ఞాపించగా అది ఎక్కడికో వెళ్ళిపోయింది.

ఒకసారి రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ గ్వాలియర్ నుండి సీపరీకు వెళ్తున్నారు. దారిలో మోహనానది వద్ద ఒక పులి ఎదురైంది. అది ఒక మైలు దూరం వరకు మహారాజ్ పల్లకీ వెనుక పరుగెత్తి వచ్చింది. ఆ తరువాత అడవిలోకి వెళ్ళిపోయింది. రాయ్ సాలిగ్రామ్ మహారాజ్‌తోపాటే పయనిస్తున్న ఇతర బాటసారులపై కూడా అది దాడిచేయలేదు. ఇది చూసి వెంట ఉన్న వారంతా ఆశ్చర్యచకితులయ్యారు.

ఒకసారి రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ ఉద్యోగ విధి నిర్వహణరీత్యా ఝూఁసీకి వెళ్ళారు. గ్వాలియర్, ఝూఁసీ ల నడుమ కోకరాయల్ నది ఉంది. అక్కడ పడవలు లేవు. రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ నది ఆవలికి వెళ్ళటం తప్పనిసరై ఉంది. ఏం చేయడమా అని ఆలోచిస్తున్న తరుణంలో ఒక కర్ర ముక్క నదిలో కొట్టుకుపోతూ వచ్చింది. రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ దానిని నిలువుగా ఉంచి దానిపై అడుగులు వేస్తూ నదిని దాటారు. ఏ మాత్రం కాలు జారలేదు. మిగతా ఇతర ప్రయాణీకులు కూడా రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ వెనకే నదిని దాటారు. తరువాత ఆ చెక్క ముందుకు వెళ్ళిపోయింది.

ఒకసారి రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ సెంట్రల్ ఇండియాలో పర్యటన చేస్తున్నప్పుడు ఒక రోజు రాత్రి ఇండోర్ పట్టణం దగ్గర దేవాస్ అనే ఊళ్ళో విడిది చేశారు. వీళ్లు విడిది చేసిన డాక్ బంగళాకు చుట్టు ప్రక్కల మంచినీటి ఏర్పాటేదీ లేదు. కొద్ది దూరాన ఓ దిగుడు బావి ఉంది. దాని నుండి నీళ్ళు తెచ్చుకోవలసి వచ్చింది. అక్కడి నౌకర్లంతా అర్ధరాత్రివేళ ఆ బావికి వెళ్ళడానికి నిరాకరించారు. దాంతో హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ గారి స్వంతనౌకరు భవానీ బయల్దేరాడు. అతనికి తోడుగానైనా మరో నౌకరెవరూ వెళ్ళలేదు. ఒంటరిగా భవానీ ఆ బావికి వెళ్ళి ఆ బావికున్న 75 మెట్లు దిగాడు. బక్కెట్టులో నీళ్ళు నింపుకుని పైకి ఎక్కసాగాడు. గుంపులు గుంపులుగా మనుషులు ఆ బావిలోకి ఉరికి పడిపోతున్న చప్పుళ్ళు, భయంకరమైన ధ్వనులు వినిపించసాగాయి. కానీ ఎక్కడా మనుషులు కనిపించలేదు. ఆ నౌకరు పైకి వచ్చేసరికి హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ స్వయంగా గట్టు దగ్గర నిల్చుని ఉన్నారు. భవానీ ఒంటరిగా వచ్చినందుకు తను రావలసివచ్చిందనీ, ఇకపై ఇలా ఒంటరిగా రావద్దనీ ఆయన భవానీని మందలించారు. రాత్రిపూట ఆ దిగుడు బావికి దయ్యాలు వస్తుంటాయని, సాయంకాలమయ్యాక ఆ బావి దగ్గరకు ఎవరూ వెళ్ళరని, వెళ్ళినా ప్రాణాలతో బయటపడరనీ తరువాత తెలిసింది.

రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ రెండవ వివాహం 1852లో ఆగ్రాలో జరిగింది. తరువాత వారికి ఇద్దరుకూతుళ్ళు, ముగ్గురు కొడుకులు జన్మించారు. పెద్ద కొడుకు ఒక ఏడాది వయసు వాడుగా ఉన్నప్పుడే దేహాన్ని త్యజించాడు. పెద్ద కుమార్తె పెళ్ళి బాబా రాజనారాయణ గారితో జరిగింది. ఆమెకు 1886లో 28వ ఏట కుంవర్ సంత్ ప్రసాద్ అనే పుత్రుడు కలిగాడు. ఆ కుర్రవాడు 11 రోజులవాడుగా ఉన్నప్పుడే ఆమె మృత్యువాతపడింది. రెండవ కూతురి వివాహం బాబూ రామచంద్ర గారితో జరిగింది. ఆమెకు ఒక పుత్రిక, ఇద్దరు పుత్రులు బాబూ హరిశ్చంద్ర, బాబూ బిశన్ చంద్రలు. ఒక మనుమడు, ఒక మనుమరాలు కలిగారు. రెండవ కుమారుడు ఈ గ్రంథ రచయిత అజుధ్యా ప్రసాద్‌కు ఇద్దరు కూతుళ్ళు, ఒక కొడుకు కుంవర్ గురు ప్రసాద్, ఒక మనుమడు కుంవర్ ఆనంద ప్రసాద్, పెద్ద కూతురి కూతురైన మనుమరాలు ఉన్నారు. ఈ మనుమరాలి వివాహం బాబూ ప్రభు శంకర్ గారితో జరిగింది. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ మూడవ కొడుకు ద్వారకా ప్రసాద్ తన ఎనిమిదవ ఏట 1877లో కన్ను మూసి దైవచరణాలలోకి చేరుకున్నాడు.

1857వ సంవత్సరం ప్రథమ స్వాతంత్ర్య సమర సమయంలో కొందరు భారతీయ యోధులు ఆగ్రాకి వచ్చారు. వారు నగరంలోకి వస్తే ఆగ్రా కోటలో ఉన్న ఆంగ్లేయులు ఆగ్రా పట్టణం పై గుండ్లు పేలుస్తారని ఓ పుకారు పుట్టింది. పీపల్ మండీలో ఉన్న హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ గారి భవనం, కోట నుండి గుండు దెబ్బ తగిలేటంత దూరంలోనే ఉంది. కనుక మరో సురక్షిత స్థలానికి మారమని ఆయనకి కొందరు సలహా ఇచ్చారు. కానీ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ సర్వం దైవేచ్ఛకే భారం వదలి నిశ్చింతగా ఉన్న చోటే ఉన్నారు. ' హాఫిజ్ ' అనే ఒక మహమ్మదీయ సూఫీ సిద్ధుని పద్య గ్రంథమైన "దివాన్ హాఫిజ్ " నుండి ఆయన ఓ పేజీ తీసి చూస్తే ఈ కింది అర్థం గల పంక్తులు వచ్చాయి.

"నీవీ ప్రపంచంలోని ఆపదలంటే చాలా ఆదుర్దా పడుతున్నావు. మరణమనే ఆపదకై నీవేం జాగ్రత్త పడ్డావు? అప్పుడు నిన్నెవరు రక్షిస్తారు?" ఈ పంక్తులు చదివి వినిపించి అందరూ వెళ్ళినా సరే తను భగవంతునిపై భారం వేసి ఇక్కడే ఉంటానన్నారు హుజూర్ మహారాజ్. శాంతి స్థిరపడ్డ తర్వాత అందరికీ పరిపూర్ణ శ్రద్ధా భక్తులతో భగవంతుని పూజించమని బోధిస్తామని ఆయన అన్నారు. పీపల్ మండీలో వారికి ఎలాంటి అపాయం కలగలేదు.

1857లో జరిగిన ప్రథమ స్వాతంత్ర్యయుద్ధంలో హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ పోస్ట్ మాస్టర్ జనరల్ ఆఫీసులో ఎంతో విశిష్టమైన సేవలందించారు. ఒక్క కాగితం కూడా నష్టపోకుండా అత్యంత చాకచక్యముతో తపాలు నడిపించారు. ఆగ్రా నుండి లక్నో పట్టణానికి దారి మూతపడినప్పుడు మరోతోవ ద్వారా తపాలు పంపే ఏర్పాటు చేసే వారాయన. ప్రజల ఉత్తరాలు, యుద్ధ సంబంధమైన ఉత్తరాలు ఆగ్రా నుండి ఆలస్యం కాకుండా ఢిల్లీ, లక్నో నగరాలకు అందజేసే నిమిత్తం ఆయన ఎంతో చురుకైన తపాల బంట్రోతులను ఏర్పాటుచేశారు. కేంద్రప్రభుత్వం, స్థానిక ప్రభుత్వాల లోని అధికారులు రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ సమయస్ఫూర్తిని మెచ్చుకుంటూ ప్రశంసాపత్రాలని పంపారు. ఆయనకు ఒక జాగీరును ఇమ్మని పోస్ట్ మాస్టర్ జనరల్ గారు సిఫార్సు చేస్తానన్నారు. కానీ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ తను తన విధులను నిర్వర్తించానని చెప్పి ఆ సిఫార్సును నిరాకరించారు.

ఆ యుద్ధాన్ని పురస్కరించుకుని సంభవించిన విపరీత పరిణామాలను చూశాక వారెంతో చలించిపోయారు. ఆయన కళ్ళెదుటే శ్రీమంతులు నిరుపేదలుగా, నిరుపేదలు శ్రీమంతులుగా మారారు. దీనిని బట్టి ఈ జగత్తు యొక్క క్షణ భంగురత్వం కళ్ళకు కట్టినట్లయింది. ఆయనకు అంతకు ముందే పరమార్థం పట్ల ఆసక్తి ఉంది. ఈ సంఘటన తర్వాత మరింత శ్రద్ధగా భగవన్వేషణ చేయసాగారు. ఆయన శుభకర్మ సైతం పరిపక్వమై ఉండటంతో సద్గురువును దర్శించే సమయం త్వరలోనే వచ్చింది.

రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ భాగవతపారాయణం చేయడానికి ఓ బ్రాహ్మణుని నియమించారు. కానీ భగవంతుని గురించిన రహస్యం, భగవంతుని పొందే మార్గం వివరణ భాగవతంలో లేనందున ఆయన ఉపనిషత్తులను చదవటం ప్రారంభించారు. చిత్తం ఏకాగ్రత పొందడానికి ప్రాణాయామం చేయసాగారు. అందులో ఆయనకు కొన్ని అనుభవాలు కూడా కలిగాయి. కానీ కోరిక సఫలం కాలేదు. ఆయన అప్పట్లోనే 'మౌలానా రూమీ' గారి 'మస్నవీ' అనే పద్యగ్రంథాన్ని చదివారు. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్‌కి శబ్దాభ్యాసం గురించీ, గురువు అవసరం గురించీ ఆ గ్రంథంలో చెప్పిన విషయాలు ఎంతగానో నచ్చాయి. అటువంటి మార్గాన్ని చూపించగలిగే సతగురువు కోసం ఆయన అన్వేషణ ప్రారంభించారు. తనకు తెలిసిన ప్రతి పండితుని దగ్గరికీ, మౌల్వీల దగ్గరికీ కూడా వెళ్ళి కలుసుకున్నారు. ఇతర మతాలకు చెందిన అన్ని మత గ్రంథాల్ని పఠించారు. కానీ తాను వెదికే వస్తువు వాటిల్లో ఆయనకు లభించలేదు.

రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ పోస్ట్ మాస్టర్ జనరల్ గారికి ప్రధాన సహాయకులుగా - హెడ్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ ఉండగా 1858వ సంవత్సరంలో వీరిని పోస్ట్ మాస్టర్ జనరల్ గారు మీరట్ పట్టణానికి పిలిపించారు.

హుజూర్ స్వామీజీ మహారాజ్ గారి చిన్న తమ్ముడైన సేఠ్ ప్రతాపసింగ్ ఆ రోజుల్లో పోస్ట్ మాస్టర్ జనరల్ గారికి క్యాంప్ క్లర్క్‌గా పనిచేస్తున్నారు. కనుక ఆయన కూడా మీరట్‌కి వచ్చారు. అక్కడే ఆయన్ని హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ కలిశారు. వీరిద్దరూ పక్క పక్క గదులలోనే బస చేశారు. సేఠ్ ప్రతాపసింగ్ గారు పంచగ్రంథి అనే గ్రంథాన్ని (సిక్కు గురువుల్లో ఐదవ వారైన అర్జున్ సాహెబ్ గారు, మొదటి ఐదు గురువులు రాసిన శబ్దాలని కొన్నింటిని చేర్చి పంచగ్రంథి అనేఒక గ్రంథం తయారుచేశారు). ఓ ప్రభాతవేళలో పఠిస్తుంటే రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ చూశారు. అందులో చెప్పిన నిగూఢ రహస్యాల గురించీ, శబ్దాభ్యాసం గురించీ తమకేదైనా తెలుసునా? అని ప్రతాప్‌సింగ్ గారిని అడిగారు ఆయన. మీకు తెలియకుంటే ఆ రహస్యాలు తెలిసిన వారెవరైనా పరిచయమున్నారా అని మళ్ళీ తనే అడిగారు. సేఠ్ ప్రతాపసింగుగారు, ఇలాంటి రహస్యాలు తన అన్నగారైన స్వామీజీ మహారాజ్‌కి తెలుసుననీ, ఆధ్యాత్మిక సాధనలను ఆయన అభ్యాసం చేస్తుంటారని జవాబిచ్చారు. అయితే ఆయనతో తనకు పరిచయ భాగ్యం కలిగించమని కోరారు హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్. తను ఆగ్రాకి వెళ్ళాక ఈ విషయాన్ని స్వామీజీ మహారాజ్‌కి విన్నవిస్తానని బదులుచెప్పారు సేఠ్ ప్రతాప్‌సింగ్.

ఆగ్రా వెళ్ళాక రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ప్రతాప్‌సింగ్ గారికి మళ్ళీ ఈ విషయం గుర్తు చేశారు. స్వామీజీ మహారాజ్ అనుమతి లభించింది. 1858వ సంవత్సరం నవంబర్ నెలలో ఓ ఆదివారం రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ స్వామీజీ మహారాజ్‌ని దర్శించుకున్నారు. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ప్రాణాయామం ముద్రసాధనలు, సృష్టి, గురువు, శబ్దము, ఆంతరిక సాధనలు మొదలైన అనేక పారమార్థిక విషయాలను గురించి, సంత్ మతం గురించి అనేక ప్రశ్నలు వేసి స్వామీజీ మహారాజ్ నుండి తన సందేహాలకు సరైన సంతృప్తికరమైన సమాధానాలు పొందారు. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ సందేహాలన్నీ సంపూర్ణంగా నివృత్తి కావటంతో సంతుష్టులై ఇంటికి వెళ్ళారు. తను ఇన్నాళ్ళుగా, ఇన్నేళ్ళుగా వెదుకుతున్న మహాపురుషుడు తనకు ఈ రోజే దర్శనమిచ్చాడని చెప్పి, తన మిత్రుల్ని కూడా స్వామీజీ మహారాజ్ దగ్గరికి వెళ్ళమని ప్రోత్సహించారు రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్. మొదట్లో ఆయన

ప్రతి ఆదివారం స్వామీజీ మహారాజ్ సన్నిధికి-సత్సంగానికి వెళ్ళేవారు. ఆ తరువాత రోజు విడచి రోజు వెళ్ళటం ప్రారంభించారు. మరికొన్నాళ్ళు గడిచాక ప్రతినిత్యం వెళ్ళసాగారు. చివరికి ఆఫీసులో పనిచేసే సమయంలో, ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకునే వేళలలో తప్ప రాత్రింబగళ్ళు, స్వామీజీ మహారాజ్ సేవలోనే కాలం గడపసాగారు.

తన కుల గురువైన గోసాయీ గారిని కలుసుకుని ఆయనకు స్వామీజీ మహారాజ్ గురించి వివరించారు. ఆయన్ని తన గురువుగా స్వీకరించేటందుకు అనుమతినిమ్మన్నారు. అంతేకాదు. ఆ గోసాయీ గారిని కూడా స్వామీజీ మహారాజ్ గారి సత్సంగానికి రమ్మని ఆహ్వానించారు. అప్పుడు గోసాయీ గారు కూడా స్వామీజీ మహారాజ్ సత్సంగానికి వెళ్ళారు.

కొన్నాళ్ళ తరువాత రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ స్వామీజీ మహారాజ్‌ని అందరికోసం సత్సంగాన్ని ప్రారంభించమని ప్రార్థించారు. మొదట్లో స్వామీజీ మహారాజ్ ఇది కష్టతరమవుతుంది - నీవు ఎవరి పేరు చెబితే వారికి యుక్తి చెబుతాను లేదా ఒక పట్టిక రాసివ్వు వారందరినీ ఉద్ధరిస్తాను. నీవెవరి ఉద్ధారం కావాలనుకుంటే వారిని ఉద్ధరిస్తాను" అన్నారు. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ఒకానొక ముఖ్యమైన పనికోసమే మనుష్యదేహాన్ని ధారణ చేశారు. గనుక 'సమస్త జగతి ఉద్ధారం జరగాలి' అని ప్రార్థించారు. స్వామీజీ మహారాజ్ అప్పుడు ఆయన ప్రార్థనను మన్నించి 1861 బసంత పంచమి రోజున సత్సంగం అందరి కోసం ప్రారంభించారు. హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ సత్సంగాన్ని ప్రారంభించమని హుజూర్ స్వామీజీ మహారాజ్‌ని వేడుకున్న శబ్ద్ ఈ క్రింద ఇవ్వటం జరిగింది.

# సారబచన్ : 33వ వచనం - 19వ శబ్దం

**సతగురు సే కరూఁ పుకారీ । సంతన్ మత్ కీజే జారీ ॥ 1 ॥**

**జీవోఁ కా హోయ్ ఉధారీ । మై దేఖూఁ యహీ బహారీ ॥ 2 ॥**

**మై మౌజ్ కరూఁ ఫిర్ భారీ । సబ్ ఆరత్ కరేఁతుమ్హారీ ॥ 3 ॥**

**మై హరఖూఁ ఖేల్ నిహారీ । మానో యహ అర్జ్ హమారీ ॥ 4 ॥**

మై రాఖూఁ పక్ష్ తుమ్హారీ । అబ్ కీజే దయా బిచారీ ॥ 5 ॥

మై బాలక్ సరన్ అధారీ । మై కరూఁ బెనతీ భారీ ॥ 6 ॥

జో మౌజ్ న హో యహ న్యారీ । తో ఫేరో సురత్ హమారీ ॥ 7 ॥

ఘట్ భీతర్ హోయ్ కరారీ । శబ్ద రస్ కరే అహారీ ॥ 8 ॥

దోవు మేసే ఏక్ సుధారీ । జో దోనోఁ కరో దయారీ ॥ 9 ॥

మై రాజీ రజా తుమ్హారీ । మై రాధాస్వామీ గోద్ పడారీ ॥ 10 ॥

హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ మనో వాక్కాయ కర్మలతో త్రికరణ శుద్ధిగా హుజూర్ స్వామీజీ మహారాజ్‌ని సేవించారు.

హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ హుజూర్ స్వామీజీ మహారాజ్ గారి పాదాలు వత్తేవారు, పంఖా విసిరేవారు. నేలను తుడిచి నీటితో కడిగేవారు. సామానును శుభ్రంచేసేవారు. ప్రతి రోజు పళ్ళు తోముకోవడానికి మట్టిని తెచ్చి స్వయంగా అందించేవారు. స్నానాలగదిని, కాలువను శుభ్రం చేసేవారు. పాత్రలను తోమి ఆహార సామాగ్రిని బజారు నుండి తెచ్చేవారు. పిండి విసిరి వంట చేసేవారు. బావి నుండి మంచినీళ్ళను తోడితెచ్చేవారు. ఉమ్మివేసే పాత్రను అందించేవారు. స్వామీజీ మహారాజ్ ఎక్కిన పల్లకీని మోసేవారు. అంతేకాదు! ఆయన్నే తన వీపుపై ఎక్కించుకుని వెళ్ళిన సందర్భాలు కూడా ఉన్నాయి.

తన వ్యక్తిగతమైన ఇష్టానిష్టాలను తోసిపుచ్చి స్వామీజీ మహారాజ్ ఇష్టం మేరకే పూర్తిగా కట్టుబడి ఉండేవారు. రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ మనసులో అహంభావం, ఆలసత్వం, అడంబరం ఏమాత్రం ఉండేవికావు. ఆయన తన భావాలను, ఆలోచనలను, ఉద్దేశాలను దూరంగా ఉంచి సతగురువు ఆజ్ఞలను అతివినయంగా, విధేయతతో తక్షణమే పాటించేవారు.

రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ తన నెల జీతమంతా స్వామీజీ మహారాజ్ కర కమలములకు సమర్పించేవారు. ఆ డబ్బులో నుండి హుజూర్ మహారాజ్ కుటుంబ ఖర్చులకు అవసరమైనంత మొత్తాన్ని వారింటికి పంపి, మిగిలిన ధనాన్ని సత్సంగ సమావేశాలకు, సాధువుల పోషణకు వినియోగించేవారు స్వామీజీ మహారాజ్. ఇంటికి పంపిన రూపాయల్లో నుండి కూడా రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ చాలా భాగాన్ని

స్వామీజీ మహారాజ్ దుస్తులకోసం, ప్రసాదాల కోసం ఖర్చు చేసేవారు. అప్పుడప్పుడు హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ఆరతి ఖర్చులకు, ఇతర అవసరాలకు చేబదుళ్ళు తీసుకునేవారు. అలా బదులు తీసుకునైనా ఆరతి ఖర్చులు భరించేవారు.

రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ప్రతి నిమిషం రాధాస్వామి నామస్మరణ చేస్తూ, స్వామీజీ మహారాజ్ పవిత్ర రూపాన్ని ధ్యానం చేసేవారు. "దిల్ బాయర్ చ-దస్త బాకార్" అనగా "మనసుతో ఇష్టదైవం ధ్యానాన్నీ, చేతులతో పైపనులనూ చేస్తూ ఉండాలి" అనే మహావాక్యాన్ని రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ అక్షరాలా ఆచరించారు. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ తినేటప్పుడూ, తాగేటప్పుడూ అటూ ఇటూ సంచరించేటప్పుడూ, నిద్ర పోయేటప్పుడూ, మేల్కొని ఉన్నప్పుడూ, సర్వకాల సర్వావస్థల యందూ స్వామీజీ మహారాజ్ కరుణా స్వరూపాన్ని ధ్యానించటంలో లీనమయ్యేవారు. ఎల్లప్పుడూ ఆయన ఈ కింది దోహాలోని భావంలో తాదాత్మ్యం చెందేవారు.

**క్యావారూం గురుపర్ ఆయీ - తన్ మన్ ధన్ తుచ్ఛ్ దిఖాయీ ।**
**సురత్ అంశ్ తుమ్హారీ ప్యారీ - అబ్ సర్‌బస్ హుయీ తుమ్హారీ ॥**

అర్థం :- మీకు (సతగురువుకు) నేనేమి సమర్పించుకోగలను? నా తనువు, మనసు, ధనాదులు చాలా తుచ్ఛములైనవి. మీ అంశయైన ఆత్మ ఒక్కటే మీకు ఇష్టం గనుక ఇప్పుడు అది సంపూర్ణంగా మీదే అయింది. అది మీదే!

మంచి నీటిని తీసుకుని వచ్చే సేవను వింతగా నిర్వర్తించే వారు హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్. చెప్పుల్ని కూడా తొడుక్కోకుండా ఆగ్రాకు దూరంగా ఉన్న ఓ బావి నుండి కుండతో స్వామీజీ మహారాజ్ కోసం తీసుకు వచ్చే వారు. దారిలో దాహం గొన్నవారెవరైనా నీళ్ళడిగితే సంతోషంగా ఆ నీటిని వాళ్ళకిచ్చేవారు. మిగిలిన నీరు స్వామీజీ మహారాజ్ ఉపయోగించడానికి యోగ్యం కాదని పారబోసి మళ్ళీ బావికి వెళ్ళేవారు. నీళ్ళు నింపుకుని కుండను తీసుకువచ్చేవారు.

ఒకసారి దారిలో కుండ పగిలిపోయింది. ఆయన వెంటనే ఓ కుమ్మరివాడి వద్దకు వెళ్ళారు. దగ్గర డబ్బు లేదు. తన శాలువాను తాకట్టు పెట్టి కొత్తకుండకొన్నారు. మర్నాడు డబ్బిచ్చి తన శాలువాను విడిపించుకున్నారు.

రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ స్వామీజీ మహారాజ్ నుండి ప్రసాదం, చరణామృతాన్ని గురుభావంతో ప్రతిరోజూ తీసుకునేవారు. రాయ్ సాలిగ్‌రామ్

మహారాజ్ కాయస్థుడు. స్వామీజీ మహారాజ్ ఖత్రీ కులస్థుడు. గనుక కాయస్థులలో ఈ అంశమే ఓ చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా ఆయన బంధు వర్గాలు ఇంటింటా ఈ విషయమే చర్చించేవారు.

స్వామీజీ మహారాజ్ మొదట్లో రాధాస్వామి నామాన్ని ప్రకటించలేదు. కేవలం సత్‌నామ్, అనామీ వరకు గల రహస్యాన్ని చెప్పి ఉపదేశించేవారు. రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ సురత్ శబ్ద అభ్యాసంలో రాధాస్వామి నామధ్వని అన్నిటికంటే ఉన్నతమైన స్థానం నుండి వస్తుండగా విన్నారు. అక్కడికి చేరుకుని రాధాస్వామి దయాళుని స్వరూపం, స్వామీజీ మహారాజ్ నిజరూపంలోని ఏకత్వాన్ని చూశాక స్వామీజీ మహారాజ్‌ను ఆయన రాధాస్వామీ పేరుతో పిలవటం ప్రారంభించారు. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ప్రార్థన వల్లనే ఇక రాధాస్వామి నామం, రాధాస్వామి ధామం యొక్క ఉపదేశం అభ్యాసం జారీ చేశారు. రాధాస్వామి నామస్మరణ, భజన జిహ్వాతో, మనసుతో, సురత్‌తో చేయటం ప్రారంభమైంది. 'ప్రేమబాణి'లో రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ మూడవ జిల్ద్ శబ్దం సావన్‌లో ఈ కింది పంక్తులను స్వయంగా శలవిచ్చారు.

**డూంఢత్ ఢూంఢత్ బన్ బన్ డోలీ ।**
**తబ రాధాస్వామీ కీ సున్ పాయి బోలీ ॥**

**ప్రీతమ్ ప్యారే కా దియా సందేశా ।**
**శబ్ద పకడ్ జావో ఉస్ దేశా ॥**

**కర్ సత్‌సంగ్ ఖులే హియే నైనా ।**
**ప్రీతమ్ ప్యార్ కే సునే వహీం బైనా ॥**

**జబ్ పహిచాన్ మెహర్ సే పాయీ ।**
**ప్రీతమ్ ఆప్ గురు బనీ ఆయీ ॥**

స్వామీజీ మహారాజ్ కూడా అంత్య సమయంలో, శరీర త్యాగం చేసే ముందు కొందరు సత్సంగీయుల సమక్షంలో సుదర్శన్ సింహ స్వామీజీ మహారాజ్‌తో, "ఏమైనా సందేహాలు అడగవలసివస్తే ఎవరిని అడగాలి?" అని అడగ్గా ఆయన "ఏమైనా అడగాలనుకుంటే సాలిగ్‌రామ్‌ని అడగండి" అని సుదర్శన్ సింహకు సమాధానమిచ్చారు.

ఆ తరువాత స్వామీజీ మహారాజ్ లాలా ప్రతాపసింహ వైపు చూసి, సత్‌నామ్, అనామీ మతం. రాధాస్వామీ మతాన్ని సాలిగ్‌రామ్ నడిపించాడు. దీన్ని నడవనివ్వండి. సత్సంగం జారీ ఉంచండి. ఇది ముందుకు సాగుతుంది" అన్నారు.

ఒకసారి హుజూర్ స్వామీజీ మహారాజ్ కొందరు సాధువుల, సత్సంగీయులతో కలిసి ఫైజాబాద్ బయలు దేరారు. పల్లకీలో ఆయన అయోధ్యకు బయల్దేరారు. దారి వెంట సాధువులు సత్సంగీయులంతా నడవసాగారు. కానీ దార్లోనే వాళ్ళంతా అలసిపోయామంటూ ఆగారు. కానీ అయోధ్య దాకా పల్లకీ వెంట కాలి నడకన రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ , బాబూ జీవన్‌లాల్ సాహబ్, శీతలావాలా కన్హయ్యాలు మాత్రమే వెళ్లారు. తిరిగి వచ్చేటప్పుడు కూడా కేవలం రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ బాబూ జీవన్‌లాల్ సాహబ్‌లు మాత్రమే పల్లకీ ననుసరించి ఫైజాబాద్‌కి చేరుకున్నారు. మిగతావారంతా వెనక నుండి వచ్చారు.

ఒకసారి స్వామీజీ మహారాజ్ హాథరస్‌కి వెళ్ళారు. ఆగ్రా నుండి హాథరస్ జంక్షన్ దాకా రైల్లో వెళ్ళారు. ఆగ్రానుండి రైల్వే స్టేషన్‌లో దిగాక హాథరస్ ఊళ్ళోకి వెళ్ళడానికి వాహనాలేవీ లభ్యం కాలేదు. స్వామీజీ మహారాజ్ వెంట ఎప్పటిలానే ఎందరో సాధువులు, సత్సంగీయులు ఉన్నారు. రాయ్‌సాలిగ్‌రామ్ మహారాజ్‌కు స్వామీజీ మహారాజ్‌ను కాలినడకన నడిపించటం ఏ మాత్రం ఇష్టం లేదు. అందుకే ఆయన తన గురువు గారిని భుజస్కందాలపై కూర్చుబెట్టుకుని నడవసాగారు. కొంత దూరం నడిచాక బాబూ జీవన్‌లాల్ గారుకూడా స్వామీజీ మహారాజ్‌ని తను భుజస్కంధాలపై కూర్చుబెట్టుకుని నడక కొనసాగించాడు. ఆ తరువాత శీతలావాలా కన్హయ్య కూడా తన భుజంపై మహారాజ్‌ను కూర్చుబెట్టుకుని హాథరస్‌కి చేరుకున్నారు. ఎండ కారణంగా మిగతా వారంతా వెనకబడిపోయారు.

గురువుకు జాతి లేదు. కులం లేదు. ఎవరేమన్నా గురువును సేవించటం మానుకోను అనేవారు మహారాజ్. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ కులస్తులకు ఆయన స్వామీజీ మహారాజ్ చరణామృతం ప్రసాదం తీసుకుంటారని తెలిసి ఆయన్ని కులం నుండి వెలివేయాలని కులపెద్దలు నిర్ణయించి ఒక సమావేశం ఏర్పాటుచేయాలని, ఆ రోజు మహారాజ్‌ని పిలిపించి నిలదీసి, వెలివేద్దామనీ అనుకున్నారు. ఆ రోజు కంటే ముందే కుల పెద్దగా ఉన్న వ్యక్తి మనుమడు ఓ సిగ్గుమాలిన పని చేయటంతో సంఘ నాయకుడే తలెత్తుకోలేని పరిస్థితి ఏర్పడింది. తనను వెలివేయకపోతే చాలనుకున్నంత

పన్నెండాతనికి. ఇక రాయ్ సాలిగ్రామ్ మహారాజ్‌పై చర్య తీసుకునేటందుకు ఎవరూ సాహసించలేకపోయారు.

1861లో రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ తపాలా కార్యాలయ నియమ నిబంధనలను ఉర్దూ, పంజాబ్ తదితర దేశీయభాషలలోకి డైరెక్టర్ జనరల్ గారి ఆదేశానుసారం అనువదించారు. ఇది కార్యాలయ సిబ్బందికి ఎంతగానో ప్రయోజనకారి అయింది.

పోస్ట్‌మాస్టర్ జనరల్ డాక్టర్ పాటన్ గారు రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ చేసిన విశిష్ట సేవలకు ఎంతో సంతోషించారు. ఆయన "మీకు ఏమైనా సిఫార్సు చేయమంటారా?" అని అడిగినప్పుడు రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ " మీ అభిమానం చాలు. నా ఉద్యోగ ధర్మాన్ని నేను నిర్వర్తించాను" అని సమాధానం ఇచ్చారు. డాక్టర్ పాటన్ గారు ఓ బంగారు గడియారాన్ని విదేశాల నుండి తెప్పించి దానిపై తమ ఇద్దరి పేర్లు చెక్కించి, తమ స్నేహానికి చిహ్నంగా ఉంటుందని రాయ్ సాలిగ్రామ్ మహారాజ్‌కి అందించారు.

1852-1886 సంవత్సరాల మధ్య కాలంలో భారత తపాలా శాఖను అభివృద్ధి చేసిన ఘనత రాయ్ సాలిగ్రామ్ మహారాజ్‌కే దక్కుతుంది. మనీఆర్డర్లు పంపే పద్ధతి, సేవింగ్స్ బాంక్ అకౌంట్ల విధానం, పార్సిళ్ళను బీమా చేయించటం, వి.పి.గా పార్సిళ్ళు పంపటం, తక్కువ వెలతో సమాచారం చేరవేసే పోస్టుకార్డులు మొదలైన వాటన్నిటికీ మొట్టమొదటిసారిగా రూపకల్పన చేసి ప్రవేశపెట్టింది హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజే! తక్కువ వెలగల స్టాంపుతో పంపిన ఉత్తరాలను, సరుకులను గురించిన నియమ నిబంధనలను కూడా ఆయనే ఏర్పర్చారు. ఇలా అనేక ప్రజోపయోగకరమైన మార్పుల్ని, చేర్పుల్ని ఆయన చేశారు. పోస్టల్ డిపార్టుమెంటులోని అధికారులందరూ ముఖ్య విషయాలన్నింటిలోనూ ఆయన సలహాలే తీసుకునే వారు.

ఒకసారి విద్యావిభాగం డైరెక్టర్ వైట్ సాహబ్ వచ్చి తపాలా విభాగంలో అధిక విద్యావంతులనే ఉద్యోగంలోకి చేర్చుకోవాలని సూచించారు. తను పదవిలో ఉన్నంత వరకు ఇది అసాధ్యమనీ, తన తరువాత వారికి అలాంటి అవకాశం వస్తుందనీ స్పష్టం చేశారు రాయ్ సాలిగ్రామ్ మహారాజ్. పోస్టాఫీసులో ఉద్యోగస్తులను ఎంపిక చేసేటప్పుడు తక్కువ చదువుకున్నవారినే తను ఎంపిక చేయడానికి ఒక కారణం చెప్పారాయన. ఇలాంటి వారు ఎక్కువ శ్రద్ధతో పనిచేస్తారు గనుక వీరికి ప్రాధాన్యతనిస్తానన్నారు.

ఉద్యోగస్తులను, సూపరింటెండెంట్‌లను నియమించే అధికారం ఆ రోజుల్లో ఏ భారతీయునికీ లేదు. కేవలం రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ కే ఈ అవకాశం తొలిసారిగా లభించింది. లాలా సుదర్శన్ సింగ్‌ను కాలేజీ చదువు ముగిశాక ఆయనను ఈ విభాగపు డైరెక్టర్‌గా నియమించారు రాయ్‌సాలిగ్రాం మహారాజ్.

పోస్టాఫీసులో ఫైళ్ళు పర్యవేక్షించేటప్పుడు తప్పులున్న పేజీనే ఆయన తీసేవారు.

1868లో రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ కుమార్తె వివాహం బాబూ రాజనారాయణ గారితో నిశ్చయమైనప్పుడు ఈ పెళ్ళి సందర్భంగా వీరింటికి ఎవరూ వెళ్ళకూడదని కులస్తులు నిర్ణయించుకున్నారు. దైవేచ్ఛ వలన రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్‌ను రెండు నెలలపాటు ఇన్‌ఛార్జి పోస్ట్ మాస్టర్ జనరల్‌గా ఆగ్రాకు పంపించారు తపాలాశాఖ అధికారులు. ఎందరో కులస్థులు, బంధువులు ఆ కార్యాలయంలో ఉద్యోగాలు చేస్తున్నందున వాళ్ళంతట వాళ్ళే మహారాజ్ దగ్గరికి వచ్చి పెళ్ళికి కావలసిన ఏర్పాట్లు, పనులు చేయడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని పనులు పురమాయించమని మహారాజ్‌ను వేడుకున్నారు. ఈ రకంగా ఒకరొక్కరుగా కులస్తులందరూ ఈ పెళ్ళికి హాజరయ్యారు.

తపాలాశాఖకు రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ చేసిన విశిష్ఠ సేవలకు మెచ్చిన ప్రభుత్వం 1871లో ఆయనకు "రాయ్ బహదూర్" అనే బిరుదునిచ్చి గౌరవించింది.

ఒకసారి రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ఉద్యోగరీత్యా అలహాబాదు నుండి ఔరయీ అనే ఊరికి వెళ్ళారు. పని పూర్తయ్యాక తిరిగి వెళ్ళడానికి బయల్దేరారు. అకస్మాత్తుగా ఆయనకు స్వామీజీ మహారాజ్‌ని దర్శించుకోవాలనిపించింది. అప్పుడు సాయంకాలం ఆరుగంటలైంది. అలహాబాదుకు నేరుగా వెళ్ళడానికి బదులు ఆగ్రా మీదుగా వెళ్తూ స్వామీజీ మహారాజ్‌ని దర్శించుకోవాలనుకున్నారాయన. అక్కడే ఉన్న ఝూంసీ డివిజన్‌లోని తపాలా కార్యాలయం సూపరింటెండెంట్‌గా ఉన్న లాలా శంభునాథ్ 'ఫఫూంద్' రైల్వే స్టేషన్ అక్కడికి అరవై, డెబ్బై మైళ్ళ దూరంలో ఉందనీ, ఉదయం ఎనిమిది గంటలకు రైలు పఫూంద్ స్టేషనుకు వస్తుందనీ, ఆసమయం వరకు మీరు ఎట్టి పరిస్థితులలోనూ అక్కడి చేరుకోలేరనీ చెప్పాడు. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ తన నౌకరు భవానీని పిలిచి పల్లకిని ఏర్పాటు చేయమని ఆజ్ఞాపించారు. పల్లకీని ఏర్పాటు చేశాడు భవాని. సాయంత్రం సరిగ్గా 7 గంటలకు అది ఎక్కబోతూ ఒక్క గంటలో 12 మైళ్ళ దూరాన ఉన్న జాలౌన్‌కు చేరిస్తే బహుమతి

ఇస్తానని పల్లకీబోయీలని ప్రోత్సహించారు మహారాజ్. వాళ్ళు చేతులు జోడించి, "మీరందుకు శక్తినిస్తే అలాగే జరుగుతుంది. లేకుంటే ఒక్క గంటలో మేం చేర్చలేము' '. అంటూ పయనం ఆరంభించారు. సరిగ్గా 8 గంటలకు జాలౌన్ నుండి. మళ్ళీ బయల్దేరారు. దారిలో జోరుగా వర్షం కురవటం మొదలైంది. పల్లకీ బోయీలు రాయ్ సాలిగ్రామ్ మహారాజ్‌ను వర్షం ఆగేలా దయ చూడమనీ లేకుంటే తాము నడక కొనసాగించలేమని అన్నారు. రాధాస్వామి దయాళుని ఇచ్ఛ ఉంటే వాన ఆగిపోతుందని రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ శలవిచ్చారు. 15 నిమిషాల తరువాత వర్షం ఆగిపోయింది.

మార్గమధ్యంలో ఒక నదిని దాటవలసి వచ్చింది. అక్కడ ఆ నదిని దాటటానికి బల్లలని చేర్చి కట్టిన ఒక చిన్న తెప్ప మాత్రమే ఉంది. రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ తన హుక్కాను, డబ్బు సంచీని, మిగిలిన సామానును పల్లకీలోపెట్టి, ఆ పల్లకీనీ, పల్లకీ బోయల్నీ తెప్పమీదికెక్కించి ముందుగా నదిని దాటమని ఆజ్ఞాపించారు. పల్లకీ బోయీలు పల్లకీతో పాటు ఆ తెప్ప మీది కెక్కి దాటుతుంటే నది మధ్యలో పల్లకీ తలకిందులై సామానంతా నీటిలో పడి మునిగిపోయింది. బోయీలు కూడా మునిగిపోయే పరిస్థితి వచ్చింది. రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ తీరాన నిల్చుని "భయపడకండి, ఎవరూ మునిగిపోరు" అని కేక వేసి చెప్పారు. తరువాత బోయీలు పల్లకీనీ సరిచేసుకొనగలిగి సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. కానీ హుక్కా, డబ్బు సంచీ, బట్టలు నీళ్ళలో కొట్టుకుపోయాయి. రాయ్ సాలిగ్రామ్ మహారాజ్, భవానీ తరువాత తెప్ప మీద దాటి ఆవలి ఒడ్డుకు చేరాక బోయీలు భవానీతో బట్టలు, డబ్బు సంచి, హుక్కా నీళ్ళలో కొట్టుకుపోయాయని చెప్పారు. వాటి కోసం తీరం దగ్గర నీళ్ళలో వెదికితే దొరుకుతాయన్నారు రాయ్ సాలిగ్రామ్ మహారాజ్. మోకాలిలోతు నీటిలో వారు అలా వెతగ్గా డబ్బు సంచి, మిగతా సామానులు దొరికాయి. ఇలా మూడు గంటల కాలం వ్యర్థమైంది. ఇదో దురదృష్టం అని భవానీ బాధపడ్డాడు. రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ "అదికాదు. భగవదేచ్ఛ ఇలాఉంది" అని చెప్పి తిరిగి ప్రయాణాన్ని కొనసాగించమన్నారు. అప్పుడు మొదలుపెట్టి సరిగ్గా 7గంటలకు ఉదయం 'ఔరయూ' గ్రామానికి చేరుకున్నారు. బోయీలు అలసిపోయినందున శ్రమ తీర్చుకోవడానికి కొంతసేపు అక్కడ ఆగారు. ఫఫూంద్ స్టేషన్ అక్కడికి ఇంకా 12 మైళ్ళ దూరంలో ఉంది. రైలు అందదేమోనని భయపడ్డాడు భవానీ. కానీ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ భగవంతుని దయ ఉంటే తప్పక రైలు అందుతుందని అతనికి ధైర్యం చెప్పి బయల్దేరారు. 8 గంటలకు రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. రైలు

కూడా అప్పుడే స్టేషన్‌కి వచ్చి ఆగింది. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ పల్లకీ బోయీలకు తగిన బహుమానం ఇచ్చి రైలు ఎక్కి ప్రయాణం కొనసాగించారు.

రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ఒకసారి ఉద్యోగరీత్యా పర్యటిస్తూ ఝూన్సీ నుండి గ్వాలియర్ వెళ్తున్నారు. ఎండ విపరీతంగా ఉంది. చుట్టు పక్కల ఐదు మైళ్ళ వరకు ఎక్కడా నీటిజాడలేదు. బోయీలకు అమితంగా దాహం వేస్తోంది. పల్లకీ కూడా వేడిగా ఉంది. బోయీలు పల్లకీని కిందికి దింపారు. ఎక్కడైనా నీడకు విశ్రమించమని రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ వారికి చెప్పారు. కానీ చుట్టు పక్కల ఎక్కడా ఒక్క చెట్టు కూడా కనిపించలేదు. ఏంచేయాలో పాలుబోని అక్షణాల్లో విచిత్రంగా ఆకాశంలో ఒక మేఘం కమ్మింది. ఉష్ణం తగ్గి చల్లగాలి వీయసాగింది. దానితో బోయీలు తెప్పరిల్లి ప్రయాణం కొనసాగించారు.

ఒకసారి స్వామీజీ మహారాజ్ బహిర్భూమికి వెళ్ళవలసి వచ్చింది. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్‌నూ అక్కడున్న ఇతర సాధువులను సత్సంగీయులను ఉద్దేశించి "మీలో ఎవరు త్వరగా హుక్కా తీసుకురాగలుగుతారు" అన్నారు. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ చిలంను తీసుకుని డాబా మీదికి పరుగెత్తుకుంటూ వెళ్ళి దానిపై నుండి బయటికి 12 అడుగుల ఎత్తునుండి నేలపైకి దూకారు. సమీపంలోనే ఉన్న ఓ కంసాలి వాడి దగ్గర నిప్పుబొగ్గులు తీసుకున్నారు. కొద్ది నిమిషాల్లోనే చిల్లంను స్వామీజీ మహారాజ్‌కు అందించారు. ఈ పనికోసం మరో సాధువు కూడా వెళ్ళారు. కానీ ఆయన మేడ మెట్లైనా దిగకముందే రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ స్వామీజీ మహారాజ్‌కి హుక్కాను అందించారు. (చిల్లం అంటే ఒక గొట్టంలాంటి మట్టిపాత్ర. ఇందులో పొగాకును, నిప్పును ఉంచి దానిని హుక్కా గొట్టం మీద పెట్టి పొగతాగుతారు).

ఒకసారి రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ఉద్యోగరీత్యా ఝాంసీకి వెళ్ళారు. దగ్గరున్న డబ్బంతా ఖర్చయిపోయింది. ఝాంసీ నుండి ఆగ్రాకు వెళ్ళడానికి సిద్ధమయ్యారు. కాని దగ్గర డబ్బేం లేదు. అక్కడి పోస్ట్‌మాస్టర్‌ని అడిగి తీసుకునే అవకాశం ఉన్నా అలా తీసుకోవటం మహారాజ్‌కి ఇష్టం లేదు. ఏం చేయాలా? అని ఆలోచిస్తూ అటు ఇటూ పచార్లుచేయసాగారు. అంతలో 20, 25 మంది మిలిటరీలో పని చేస్తున్న సిక్కు సిపాయి సత్సంగీయులు రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్‌ని కలుసుకోవడానికి వచ్చారు. ప్రతి ఒక్కరూ ఒకటొక్కటి, రెండు రెండు రూపాయల చొప్పున మహారాజ్‌కు కానుక కోసం సమర్పించారు. అలా 30, 35 రూపాయలు పోగయ్యాయి. వాటితో దారి ప్రయాణం కొనసాగించి, ఆగ్రాకి చేరుకోగానే తన

డబ్బును తెప్పించి కానుకలు సమర్పించే హుండీకి సమర్పించారు.

ఒకసారి రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ స్వామీజీ మహారాజ్ సత్సంగం కోసం వస్తున్నారు. తలవంచుకుని నడుస్తున్న ఆయన ఎదురుగా వస్తున్న ఒక పశువును చూడలేదు. దగ్గరకు రాగానే అదే పక్కకు తొలగి వెళ్ళిపోయింది.

రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ స్వామీజీ మహారాజ్ సత్సంగం నుండి రాత్రి 3-4 గంటలకు ఇంటికి బయల్దేరేవారు. వర్షకాలంలో సత్సంగం నుండి ఇంటికి వెళ్తున్న సమయంలో మెరుపులు, గర్జనలు ఎక్కువగా వచ్చి వర్షం జోరుగా కురుస్తుందేమోనని అనిపించినా ఆయన ఇల్లు చేరుకున్నాకే వర్షం కురిసేది. కొన్నిసార్లు సత్సంగం జరిగేటప్పుడు వాన కురిసేది. కాని సత్సంగం ముగిశాక అదీ ఆగిపోయేది. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ఇంటికి బయల్దేరే సరికి ఆ వీధుల్లోని ఇరుకు సందుల్లో చేరిన నీటి ప్రవాహం కూడా పూర్తిగా తగ్గిపోయేది.

లక్నోలో పోస్ట్‌మాస్టర్‌గా పనిచేసే రాయ్ బృందావన్ గారు స్వామీజీ మహారాజ్ బంధువర్గంలోని వారు. తరుచుగా రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ వద్దకి వచ్చేవాడు. ఒకరోజు ఆయన "కరువు వచ్చిపడినట్లుంది. వర్షాలే లేవు" అన్నాడు. అందుకు రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్, "మీరూ, నేనూ ఇందుకుగాను రాధాస్వామి దయాలుని చరణాలలో ప్రార్థిద్దాం" అన్నారు. ఆ తరువాత కొంచెం సేపటికే నలువైపులా మేఘాలు కమ్ముకున్నాయి. నాలుగు గంటలపాటు ఎడతెరిపి లేకుండా కుండపోతగా వర్షం కురిసింది.

1875లో 600 రూపాయల నెల జీతంపై అవధ్ ప్రాంతానికి చీఫ్ ఇనస్పెక్టరుగా నియమించి లక్నో పట్టణాన్ని వారికి కేంద్రస్థానంగా ఏర్పాటు చేశారు. కానీ స్వామీజీ మహారాజ్‌ని విడిచి దూరం వెళ్ళడానికి ఇష్టం లేని హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ తనను పాత పదవిలోనే ఉంచమని ప్రభుత్వాన్ని కోరారు. అందుకే ఆయన 500/- జీతంపై 1876 సంవత్సరం జూలైలో ఆగ్రాకి వచ్చారు.

అలాగే నెలకు 600/- మొదలుకొని 1000/- వరకు జీతం స్కేలుపై ఆ సంవత్సరంలోనే కంట్రోలర్ ఆఫ్ పోస్టాఫీసెస్ ఆఫ్ ఇండియా అనే పదవిలో నియమించగా పై కారణం వల్లనే ఈ ఉద్యోగాన్ని కూడా ఆయన నిరాకరించారు.

1877లో రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ చిన్నకొడుకు మరణించాడు. మహారాజ్ ఆ పిల్లవాని దహన సంస్కారాలు నిర్వర్తించారు. ఆనాటి సాయంకాలం రోజులాగే

సత్సంగానికి వెళ్ళారు. ఆయన సత్సంగంలో నిర్విచారంగా, నిశ్చలంగా కూర్చున్నారు. కానీ స్వామీజీ మహారాజ్ ఖేదంతో కనిపించారు. "మహారాజ్! మీరలా ఉన్నారేం?" అని అడిగారు హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్. "మీ అబ్బాయి వెళ్ళిపోయాడు గదా అందుకు" అని సమాధానమిచ్చారు స్వామీజీ మహారాజ్. ఆ విషయంలో తనకు చింత లేదని రాయ్‌సాలిగ్రామ్ మహారాజ్ చెప్పారు. "నేను బాధపడేది కూడా మీ కోసమే! మీకు చింత లేకుంటే నాకూ లేదు" అన్నారు స్వామీజీ మహారాజ్. కానీ ఆ కుర్రవాడి తల్లి, సోదరి, నాయనమ్మ ఎంతో బాధపడసాగారు. ఈ దుఃఖంలో ఆ కుర్రవాడి సోదరి - అంటే రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ కుమార్తె స్పృహ తప్పిపడి పోయింది. అప్పుడు ఆ కుర్రవాడు సూక్ష్మశరీరంలో, తేజోవంతమైన ముఖంతో ఓ ఏనుగు మీద ఎక్కి అక్క దగ్గరికి వచ్చి, "నీవు ఇంతగా దుఃఖపడుతున్నావనే నేనిలా రావాల్సి వచ్చింది. శబ్దగురువు ఒడిలో నేను ఆడుకుంటున్నాను" అని చెప్పి అక్కను ఆనందపరచాడు. (శబ్ద గురువు అంటే సద్గురువు యొక్క శబ్దస్వరూపం. ఆ స్వరూపంలో-సద్గురువు పరమపురుష రాధాస్వామి దయాళునిలో ఏకమై ఉంటారు) హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ శబ్దగురువు అంటే రాధాస్వామి దయాళుడే అని అందరికీ చెప్పారు. పిల్లవాని సోదరికి వచ్చిన ఈ స్వప్నంతో అందరికీ దుఃఖోపశాంతి కలిగింది.

1876లో స్వామీజీ మహారాజ్‌కి నచ్చిన ఒక ఖాళీ స్థలాన్నీ ఆయన ఆజ్ఞ పైన హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ తన డబ్బుతోనే కొని అందులో తోట వేశారు. ఇల్లు కట్టించి స్వామీజీ మహారాజ్‌కు కానుకగా అర్పించారు. అది రాధాస్వామి బాగ్ పేరుతో సుప్రసిద్ధమై ఉంది. ఇందులో స్వామీజీ మహారాజ్ సమాధి ఉంది.

ఇక రెండు సంవత్సరాలలో శరీరాన్ని త్యజిస్తాననగా తమ శరీరం జర్జరమైందనీ, త్యజిస్తామనీ స్వామీజీ మహారాజ్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్‌తో అన్నారు. దానిని మరికొన్నాళ్ళు వాయిదా వేయమని రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ వినమ్రంగా వేడుకున్నారు. ఇక అయిదు రోజులైతే శరీరాన్ని త్యజిస్తారనప్పుడు ఆ విషయం ఆయన మళ్ళీ జ్ఞాపకం చేశారు. అది విని రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ ఖిన్నులై నిర్యాణాన్ని మరికొంత కాలం ఆపమని ప్రార్థించారు. స్వామీజీ మహారాజ్ మరో పదిహేను రోజులు ఆపుతూ మరోసారి ఇలా ప్రార్థించవద్దని హెచ్చరించారు. ఆ 15 రోజుల తరువాత 15వ జూన్ 1878 ఆషాఢ పాడ్యమినాడు స్వామీజీ మహారాజ్ మధ్యాహ్నం రెండు గంటలకు హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్, ఇంకా ఇతర

సత్సంగీయులు హారతి చేశాక శరీరాన్ని త్యజించి రాధాస్వామి ధామానికి చేరుకున్నారు. హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ స్వామీజీ మహారాజ్ సమాధిని రాధాస్వామి బాగ్‌లోనే ఏర్పర్చి అక్కడ ప్రతి సంవత్సరం ఆషాఢ పాడ్యమికి భండారా జరగాలని ఆజ్ఞాపించారు.

దాదాపు ఇరవై సంవత్సరాలపాటు హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ రాత్రింబగళ్ళు 8 నుండి 18 గంటలపాటు స్వామీజీ మహారాజ్ సత్సంగాలలో హాజరయ్యారు. మనోవాక్కాయకర్మలతో సేవించారు.

హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ కులస్తులతో కలిసి మెలిసి తిరిగేవారు కాదు. వాళ్ళిళ్ళలో జరిగే శుభ, అశుభ కార్యాలకు వెళ్ళేవారు కాదు.

1879లో హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ గారి తల్లి మరణించింది. కులస్తులంతా కక్షగట్టి వీరి తల్లిగారి దహనసంస్కారాలకు వెళ్ళకూడదని నిర్ణయించుకున్నారు. కానీ హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ వారందరికీ ఆచారం ప్రకారం కబురుచేసి స్వామీ బాగుకు కూడా వార్త పంపారు. విషయం తెలియగానే సత్సంగీయులంతా హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ ఇంటికి వచ్చారు. వీళ్ళంతా అత్యధిక సంఖ్యలో రావటం చూసి హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ కులస్తులు కూడా సిగ్గుపడి తామూ వచ్చి దహన సంస్కారం కావించటంలో పాలు పంచుకున్నారు.

స్వామీజీ మహారాజ్ నిర్యాణం తరువాత సత్సంగీయులు తనను సద్గురువుగా భావించి గౌరవించడాన్ని హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ అంగీకరించేవారు కాదు. ఆయన సత్సంగానికి ప్రతిరోజూ పన్నీ గల్లీకి, ప్రతి ఆదివారం స్వామీ బాగ్‌కు వెళ్ళేవారు. రాధాబాగ్, స్వామీ బాగ్‌ల సమస్త ఖర్చులకు సాధువుల భోజనాది సదుపాయాలకు కావలసిన డబ్బును ప్రతినెలా తన జీతంలో నుండే ఇచ్చేవారాయన. సాధువులకు చిల్లర ఖర్చుల నిమిత్తం ఇచ్చే ద్రవ్యం కూడా ఆయన మానలేదు. తగ్గించలేదు. ఆయన తనను సత్సంగీయులు సద్గురువుగా భావించడాన్ని ఒప్పుకోకపోయినా, సత్సంగంలో అమృత వచనాల్ని శలవిచ్చి, సత్సంగీయులకు దుఃఖోపశమనాన్ని కలిగించేవారు. ఆయన స్వయంగా రాధాజీ-చిన్న మాతాజీ గార్ల దర్శనానికి వెళ్ళి వారికి సేవలందించేవారు. మిగిలిన వారితో కూడా వారిని సేవించమని చెప్పేవారు. స్వామీజీ మహారాజ్ ఉన్నప్పుడు ఆయన కుటుంబసభ్యులను ఎంతగా

గౌరవించి ప్రేమించే వారో స్వామీజీ మహారాజ్ నిర్యాణానంతరం కూడా అంతే ప్రేమ, సేవానిరతి చూపారు.

" ఆబ్ ఆంచ్ సహనా సుగమ్ సుగమ్ ఖడ్గకీ ధార్ ।
నేహ నిబాహన్ ఏక్ రస్ మహా కఠిన్ వ్యవహార్ ॥

జై సీలా పహిలే లగే తైసీ నిబహే అవుర్ ।
అపనీ దేహకీ కో గిన్ తారే పుర్ష్ కరోడ్ ॥ "

స్వామీజీ మహారాజ్‌ను సేవించే అవకాశం, సత్సంగాలు వదులుకోలేక రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ పదోన్నతి ఇచ్చినా మరో ప్రాంతానికి వెళ్ళలేదు. "ఇప్పుడు మీ గురువు స్వామీజీ మహారాజ్ శరీరాన్ని త్యజించారు గనుక ఆగ్రాను వదిలి రాననడానికి కారణం లేదు. ఇక ముందు మీకిచ్చే పదోన్నతిని తిరస్కరించకండి" అని డైరెక్టర్ జనరల్ గారు రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్‌కి చెప్పారు. తరువాత ఆయన్ని 1881 ఏప్రిల్ 28న అలహాబాద్‌కు పోస్ట్ మాస్టర్ జనరల్‌గా నియమించారు.

1881 నుండి 1884లో అలహబాద్‌లో పోస్ట్‌మాస్టర్ జనరల్‌గా ఉన్న కాలంలో అక్కడ కూడా సత్సంగ ప్రవచనాలు శలవిచ్చేవారు. తరచుగా ఆగ్రాకి వచ్చేవారు. 1884నుండి ఆగ్రాలో సత్సంగీ, సత్సంగినుల ప్రబలమైన ప్రార్థనకారణంగా ఆగ్రాలో ఎక్కువగా ఉండసాగారు. హుజూర్ రాయ్‌సాలిగ్ రామ్ మహారాజ్ గారి ధర్మపత్ని సత్సంగీయుల పట్ల, బంధువుల పట్ల ఎంతో ప్రేమగా ప్రవర్తించేవారు. హుజూర్ రాయ్ సాలిగ్‌రాం మహారాజ్ సేవను చేసే అవకాశాన్ని అందరికీ కలిగించేవారామె. తను కూడా ఇతరులకు భక్తి మార్గాన్ని బోధించేవారు. 1885 ఫిబ్రవరి 26వ తేదీన ఆమె నిర్యాణం చెందారు. అంతకు ముందు ఎనిమిది నెలల క్రితమే ఆమె ఫిబ్రవరిలో మరణిస్తుందని హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ భవిష్యత్తు చెప్పారు. సత్సంగీయుల ప్రార్థన మేరకు ఆమె చనిపోవటానికి ఒక గంట ముందు అందరికీ ఆమెను దర్శించుకునే అవకాశం కలిగించారాయన.

హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ పోస్ట్‌మాస్టర్ జనరల్‌గా ఉన్నప్పుడు ఒక రోజు ఒక పంజాబీ సత్సంగీ భజనాభ్యాసంలో నిమగ్నుడై సమయం మరిచి ఆఫీసుకు చాలా ఆలస్యంగా వెళ్ళాడు. ఆయన ఆఫీసుకు వెళ్ళాక తన పొరపాటును క్షమించమని ఆఫీసరును అడిగాడు. అతని సహోద్యోగులు "సరైన సమయానికే మీరొచ్చి సంతకం చేశారు కదా! ఇలా మాట్లాడుతున్నారెందుకు?" అని హాజరు

పుస్తకం చూపించారు. ఇక ఆశ్చర్యపోవటం సర్దార్జీ వంతయింది. ఆనాటి సాయంకాలం సత్సంగం సమయంలో ఈ విషయాన్నే ఆయన హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్‌తో చెప్పాడు. గురు కృప వలన అతనికి రక్షణ లభించిందని వ్యాఖ్యానించారు మహారాజ్. ఇక పైన జాగ్రత్తగా ఉండమని సర్దార్జీకి సలహా ఇచ్చారు.

హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ అలహాబాద్‌లో ఉన్నప్పుడు పెద్ద పెద్ద ఆంగ్లేయాధికారులు వీరితో మత విషయమైన చర్చలు జరపడానికి వచ్చేవారు. వీరు యుక్తిగా వేదాంత ప్రోద్బలంతో, వైజ్ఞానిక రీతితో కారణాలను చూపి వాళ్ళకు నచ్చ చెప్పేవారు. ఒకసారి ఒక పెద్ద ఉద్యోగితో హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ఒకగంట సేపు చర్చించగా విని సాక్షాత్తు భగవంతుడే మాట్లాడుతున్నాడని తనకు అనిపిస్తున్నదన్నాడాయన. దానికి హుజూర్ మహారాజ్, "అవును - ఆ పరమపురుషుడు సర్వాంతార్యామి నేను వారి సేవకుడిని" అన్నారు. అప్పటినుండి ఆ ఉన్నతోద్యోగి మహారాజ్‌ని ఎంతో గౌరవంగా చూసేవాడు. యూరోపియన్ ఉద్యోగస్తులలోనూ, స్వదేశ ఉద్యోగులలోనూ హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ఉత్తమ మత నాయకునిగా పేరుపొందారు. వారంతా ఆయన్ని ఎంతో గౌరవమర్యాదలతో చూసేవారు.

పరమార్థానికే తన సమయంతా వినియోగించాలని నిర్ణయించుకొన్న హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ 1886లో పదవీ విరమణ చేయాలనుకున్నారు. కానీ పోస్టాఫీసుల డైరెక్టర్ జనరల్‌గారు మరికొంత కాలం పనిచేయాలని కోరారు. హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్‌కి ఏమైనా ఇబ్బందులుంటే తనకు తెలిపితే వాటిని పరిష్కరిస్తానని కూడా ఆయన అన్నారు. ఇక ఆయన మాటనుకాదనలేక మరో ఆర్నెల్ల వరకు తన వృత్తిలో కొనసాగారు హుజూర్ మహారాజ్. ఆ తరువాత తనవాలెంటరీ రిటైర్మెంట్‌కి అనుమతి నిమ్మని దరఖాస్తు పంపారు. ఆ దరఖాస్తును డైరెక్టర్ జనరల్‌గారు మరో సత్సంగి ద్వారా హుజూర్ మహారాజ్‌కి తిప్పి పంపుతూ తన వైపు నుండి, సత్సంగీయుల వైపు నుండి తనే అభ్యర్థిస్తున్నాననీ, మరో రెండు సంవత్సరాలపాటైనా ఉద్యోగంలో కొనసాగమనీ కోరారు. కానీ హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ సత్సంగసేవకు, మానవజాతి ఉద్ధారానికి ప్రాధాన్యతనిస్తూ ఆయన కోరికను మర్యాదగా తోసిపుచ్చారు. డైరెక్టర్ జనరల్ గారు హుజూరు రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ గారికి, ఆయన చేసిన ఉత్కృష్టమైన సేవలకు అదనంగా మరో వెయ్యి రూపాయలు ప్రత్యేక పెన్షన్‌ను కలిపి మొత్తం సంవత్సరానికి ఐదు వేల రూపాయల పెన్షన్ సిఫార్సు చేశారు. దీనిని ప్రభుత్వాధికారులు కూడా ఆమోదించారు.

40 సంవత్సరాపాటు పోస్టల్ విభాగంలో ఉద్యోగం చేసిన హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ 1887 ఫిబ్రవరి 11న ఉద్యోగ విరమణ చేశారు. ఉద్యోగం నుండి రిటైరయ్యాక పీపల్ మండీలోని తమ ఇంట్లోనే సత్సంగం చేయసాగారు. సత్సంగీయుల సేవలను కూడా స్వీకరించసాగారు.

హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ పోస్ట్ మాస్టర్ జనరల్‌గా ఉన్నప్పుడు తనకు వచ్చిన ఉత్తరాలకు పై కవర్లను విప్పకుండానే ఆ కవరు పై భాగంలోనే వాటికి తగిన, ఇవ్వవలసిన జవాబులను, ఉత్తరువులను రాసేవారట. ఆ ఉత్తరువులు సదా ఆ ఉత్తరాల్లోని విషయాలకు సరిగ్గా సరిపోయేవట.

ఉద్యోగం నుండి విరమించుకుని ఆగ్రాలోనే సత్సంగ కార్యక్రమాలు నిర్వహించ సాగారు. అంతర్యంలోనూ, బాహ్యంగానూ అందరిపై దయ చూపి ఎక్కడెక్కడో స్థిరపడిన సంస్కారవంతులైన జీవుల్ని తన శరణులోకి చేర్చుకునేవారు.

దీనత్వంతో భగవంతుని శరణుజొచ్చిన వారిపై అపార ప్రేమ, దయా వర్షాన్ని కురిపించారు. ఆయన అమృత వచనాలను వినేవారికి సత్యాన్వేషణ పట్ల మిక్కుటంగా ఆసక్తి కలిగేది. దీనత్వంతో శరణు జొచ్చిన వారికి అంతరంలో ఆయన దర్శన మిచ్చి సంతోష పెట్టేవారు.ఎవరూ తమ అంతరంలోని అనుభవాలను మరొకరితో చెప్పకూడదనే నిబంధన ఉండేది. ఎవరైనా సంశయాలు అడగడానికి హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ సన్నిధిలోకి వచ్చి వారు నోరైనా విప్పకముందే వారి మనసులోని సంశయాలకు హుజూర్ మహారాజ్ సమాధానమిచ్చేవారు.

హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ఎదురుగా ఆరతి సమయంలో కూర్చున్న సాధువులు, సత్సంగీయులు ఆంతర్యంలో ఊర్ధ్వ చైతన్య మండలాలకు ఆకర్షింపబడటం వలన ఆనందపరవశులై తమ దేహం, ఇల్లు, ఉద్యోగం, వ్యాపారం తదితర లౌకిక విషయాలన్నింటినీ మరిచిపోయేవారు. అయినా హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ దయతో వారికి ఏ విధమైన ప్రాపంచిక నష్టాలు, కష్టాలు కలిగేవికావు. ఆ భక్తులు తమ శరీరాన్ని, మనస్సును, ధనసంపదలను సర్వస్వాన్ని హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ చరణ కమలాలకు సమర్పించేవారు. త్రికరణ శుద్ధిగా ఆయన్ని విశ్వసించేవారు. సత్సంగాలను, ఆయన సన్నిధిని విడిచి వెళ్ళేవారు కాదు. తమ తమ స్వగ్రామాలకు వెళ్ళాక కూడా సత్సంగ వచనామృత ప్రభావం చాలా కాలం వరకు వారిపై ఉండేది. తన శరణాగతి వేడిన వారిపై తన అభయ

హస్తమును ఉంచి సదా వారి స్వార్థ, పరమార్థాలనీ రెండింటినీ పూర్తిగా కనిపెట్టేవారు హుజూర్ సాలిగ్‌రామ్ మహరాజ్. ఆయన భక్తులందరూ పరస్పర సోదర సౌహార్ద్ర ప్రేమ భావాలతో ప్రవర్తించేవారు.

1888లో హుజూర్ రాయ్‌సాలిగ్‌రామ్ మహరాజ్ దగ్గర మహర్షి దాతాదయాల్ శివవ్రత్‌లాల్ మహరాజ్ దీక్ష తీసుకున్నారు. దాతాదయాల్ మహరాజ్‌ను ఇతర సత్సంగీయులకు పరిచయం చేసి, "ఇతడు గొప్ప క్లాసికల్ రైటర్ (శ్రేష్ఠమైన, సాంప్రదాయక రచయిత అవుతాడు. సంత్ మతం శిక్షణను తన సాహిత్యం ద్వారా ప్రచారం చేస్తాడు. బ్రహ్మ జ్ఞానపు గూఢాతి గూఢ విషయాలను ఈయన తన లేఖిని ద్వారా సరళతరం చేస్తాడు" అని చెప్పారు హుజూర్ మహరాజ్.

మరోసారి దాతాదయాల్ మహరాజ్ హుజూర్ మహరాజ్ దర్శనానికి వెళ్ళినప్పుడు పువ్వుల దండ తీసుకువెళ్ళారు. "పువ్వుల హారాలు, కానుకలు, ప్రసాదాలు వంటివన్నీ సాధారణ సత్సంగీయులకు వర్తిస్తాయి. నీవంటి విశేష సత్సంగీయులకు ఇలాంటివి శోభనివ్వవు" అన్నారట హుజూర్ సాలిగ్‌రామ్ మహరాజ్.

మరొకసారి దాతాదయాల్ మహరాజ్ వెళ్ళి దర్శనం చేసుకున్న తరువాత, "నీవు భోజనం చేశావా" అని అడిగారు హుజూర్ సాలిగ్‌రామ్ మహరాజ్. "టండల్ స్టేషన్‌లో భోజనం చేశాను" బదులిచ్చారు దాతాదయాల్ మహరాజ్. "పాలు తాగుతావు కదా" అంటూ "నావంతు పాలు తీసుకురండి" అని మరో శిష్యుని పురమాయించారు. ఆ పాలురాగానే తను రెండుగుక్కలు తాగి మిగతావి ప్రసాదం రూపంలో దాతాదయాల్ మహరాజ్‌కు తనే స్వయంగా తాగించారు.

"శారీరిక దృష్టితో నీకూ, నాకూ అంతరం ఉందేమోగానీ, మానసిక దృష్టికోణంలో ఏ భేదమూ లేదు. ప్రచార కార్యం నిర్వహించు. సత్సంగాలు చేస్తూ ఉండు". అని దాతాదయాలుని శిరస్సును తన కరకమలంతో నిమిరి, దయాదృష్టి ప్రసరింపజేసి, ఆశీర్వదించారు. "శివవ్రత్‌లాల్! నీవు తేనేటీగవు కా! పువ్వుల పై కూర్చుని మధువును సేకరించే ఆచరణ నేర్చుకో, ఇది సూక్ష్మచిత్త వృత్తి గల వారి గుణం. మురికి పదార్థాలపై వాలే ఈగ మురికిని గ్రహించి వ్యాపింపచేస్తుంది. నీవు మురికి ఈగవు కారాదు. ఇది గురుముఖునికి ఉచితం కాదు. నిజాయితీ పరునివి కావాలి. నిజాయితీ, మంచి నడవడి సద్విచారాలను ప్రచారం చేయి. నేను సదా నీవెంటే ఉంటాను. ఎక్కడున్నా నిజాయితి పరుడుగానే ఉండాలి" అన్నారు.

మరోసారి దాతాదయాల్ మహారాజ్ హుజూర్ మహారాజ్ దర్శనానికి వెళ్ళినప్పుడు సత్సంగీయులు విడిచిన చెప్పుల దగ్గర కూర్చున్నారు దాతాదయాల్ మహారాజ్. ఇది దూరం నుండి చూసిన హుజూర్ మహారాజ్ ప్రేమగా దాతాను తన దగ్గరకు పిలుచుకుని తన పక్కనే వేదికపై కూర్చోబెట్టుకున్నారు. "వీరంతా సేవకులు- నీవు నా పుత్రునివి. పుత్రునికి తన తండ్రి నుండి ఆస్తిని పొందే హక్కు, అధికారం ఉంటాయి" అన్నారు.

సృష్టి రచనకు సంబంధించి దాతాదయాల్ మహారాజ్ ప్రశ్నించినప్పుడు హుజూర్ మహారాజ్ తన నోరు తెరిచారు. మళ్ళీ మూసుకున్నారు. "లబ్ ఖులే అవుర్ బంద్ హుయే" అంతే! ఆ తరువాత ఇక ఆయనేం చెప్పలేదు. ఈయన అడగనూ లేదు.

"దాతాదయాల్ శివవ్రత్‌లాల్‌జీ వర్తమాన సమయపు వేదవ్యాసుడు. వేదవ్యాస భగవానుడు 18 గ్రంథాలను రచించారు. కానీ ఈయన వేలాది పుస్తకాలు రాసి సంత్ సాహిత్యాన్ని సులభశైలిలో వ్యక్తం చేసి సనాతన ధర్మం ఆధారంగా సురత్ శబ్దయోగ వ్యాఖ్య చేశారు. ఇది అన్ని ధర్మాలకూ రక్షణ నిస్తుంది" అంటూ సావన్ సింగ్ మహారాజ్ వ్యాఖ్యానించేవారని సంత్ కృపాల్‌సింగ్ మహారాజ్ చెప్పేవారు.

హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ చాలా స్వల్పంగా ఆహారాన్ని తీసుకునేవారు. అయిన వారి శరీరం ఆరోగ్యవంతంగా, పుష్టిగా ఉండేది. ముఖంపై తేజస్సు ప్రతిఫలించేది. 32 సంవత్సరాలపాటు నిరంతర సాధనాభ్యాసాలు చేశారు. 20 సంవత్సరాల పాటు రాధాస్వామి దయాలుని సత్సంగాలకు 1861 నుండి 1872 వరకు ప్రతిరోజా 12 గంటల పాటు రెండు పూటలా హాజరయ్యేవారు.

"వేర్లకు నీరు ఇవ్వాలి. ఆకులకు నీరందిస్తే లాభం ఉండదు. మనిషిని ధర్మాత్ముని చేయండి. ఇక అంతా సవరించబడుతుంది. తనకు తానుగా అంతా సవ్యంగా జరుగుతుంది" అనే వారు హుజూర్ మహారాజ్.

సత్సంగీయులు కొందరు ఆయన్ని హుజూర్ మహారాజ్ అనీ, మరికొందరు రాయ్ సాహబ్ అనీ, ఇంకొందరు హుజూర్ సాహబ్ అనీ పిలిచేవారు. "మహారాజ్! మీరెక్కడికీ రారు. పోరు. ఉపదేశ విజ్ఞాపన మాత్రం ఇస్తారు. ఇక జనం కుప్పలు తెప్పలుగా వస్తారు". . . . అని ఆశ్చర్యంగా ప్రశ్నించేవారు.

ఆయన చిరునవ్వుతో, "దీపం వెలుగుతుంది ప్రకాశాన్ని చూసి పతంగాలు రానే వస్తాయి. జ్యోతి ఎవరి దగ్గరికైనా వెళ్తుందా? గులాబీ విరుస్తుంది. తేనేటీగలు వాటంతటవే వస్తాయి. అది ఎవరినీ పిలవడానికి వెళ్ళదు. అదే విధంగా పరమ సంత్-స్వామీజీ మహారాజ్ ప్రగటమయ్యారు" అనే వారు హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్. ఆయన దగ్గరికి జిజ్ఞాసులు దూరతీరాలనుండి వచ్చేవారు. ఆయన్ని చూసి జనం ఆకర్షింపబడి మరీ వస్తారు. తన్మయులవుతారు. ఎందరో సుశిక్షితులయినవారు ఆయన సన్నిధికి వచ్చారు. బహుశా ఏ ఇతర పంథాయి, సంప్రదాయాలలో ఇలా రాలేదేమో! ఎవరు ఏ భావంతో ప్రశ్నిస్తే ఆయా భావనలకు అనుకూలమైన సమాధానాలను పొందేవారు. విచారాలను, చింతనలను సానుకూలం చేసుకునే వారు. ప్రాణాయామ సాధనలో స్పృహ కోల్పోయిన వారిని ముకుందలాల్ గారి దగ్గరికి తీసుకువస్తే ఆయన వారిని రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ దగ్గరికి తీసుకువచ్చేవారు. రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ కరుణా దృష్టి సోకగానే వారు స్వస్థులై వెళ్ళిపోయేవారు. వారి సాధనలోని లోపాన్ని పూర్ణం చేసి వారిని ఆరంభం నుండి సురత్ శబ్దయోగ శిక్షణ నిచ్చి కృతార్థులను చేసేవారు. మెస్మరిజం, హిప్నాటిజం వంటి వాటిని ఆయన సముచితమనుకోలేదు. హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ శిష్యులలో మిస్టర్ కపూర్ గారికి మెస్మరిజం బాగా తెలుసు. హుజూర్ మహారాజ్ ఆనతి మేరకు ఆయన ఆ ప్రయోగాన్ని నిలిపేశారు.

దాతాదయాల్ మహర్షి శివవ్రత్‌లాల్ మహారాజ్ 1897లో కపూర్ గారిని కలకత్తాలో కలుసుకున్నారు. దాతా దయాల్ మహారాజ్ తన పైన మెస్మరిజం ప్రయోగించమని కపూర్ గారిని కోరగా మెస్మరిజాన్ని తాను హుజూర్ మహారాజ్ అజ్ఞానుసారం మానేశానని చెప్పారు కపూర్ గారు. తరువాత ఆయన మెల్లగా దాతాదయాల్ శివవ్రత్‌లాల్ మహారాజ్ చేయిపట్టుకున్నారు. దాతాదయాల్ మహారాజ్‌కు ఒక విశేషమైన కంపన అనుభవంలోకి వచ్చింది. అప్పుడు దాతాదయాల్ మహారాజ్, కపూర్ గారితో "నాకు విశ్వాసం కలిగింది. చాలు మీలో ఆశక్తి ఉంది" అన్నారు. తరువాత కపూర్ గారు ఇటలీలోని వెనిస్ నగరానికి వెళ్ళిపోయారు.

దాతాదయాల్ మహారాజ్ ఒకసారి ఆగ్రాకు వెళ్ళారు. అప్పుడు బాబా హరగోవింద్ దయాల్ జీ కాయస్థ సంస్థాపకులు రాయ్ సాహబ్ దర్శనార్థం వచ్చారు. బాబూ హరగోవింద్ దయాల్ పదహారణాలా ఆర్యసమాజం వారు. రాయ్ చాందీ ప్రసాద్ ఇంట్లో ఆయన బస చేశారు. చాందీ ప్రసాద్ గారు భరత్ పూర్ నరేశుని

ఆస్థానంలో ఉద్యోగి. ఆయన భయపడేవాడు. ఎక్కడ హర్ గోవింద్ దయాల్ తన కొడుకులను హుజూర్ మహారాజ్ దగ్గరికి తీసుకువెళ్తారోనని ఆయనకు భయం. ఆయనే కాదు. ఆగ్రా వాసులనేకులు తమ మనవలు, మనవరాళ్ళను హుజూర్ మహారాజ్ ఇంటివైపు నుండి వెళ్ళనిచ్చేవారు కాదు. ఆ ఇంటి దీపపు కాంతి సోకినా వీరిలో విరక్తి పెరుగుతుందేమోనని అనుమానించేవారు.

హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ తనను గురించిన ప్రశంసలని సహించేవారు కాదు. ఎవరైనా పొగిడితే వెంటనే దానిని ఆపేసేవారు. అయినా ఆయన కీర్తి యశస్సు అంతటా విస్తరించాయి. ఆయనను వ్యతిరేకించేవారు ఆ వీధి నుండి వెళ్తే వాళ్ళ ఇంటి దీపకాంతుల ప్రభావంతో తమకు ఐహిక విషయాలపై వైరాగ్యం కలుగుతుందేమోనని భయంతో కొందరు ఆ వీధి వెంట నడిచేవారు కాదు. ఆయన దివ్య ఉపదేశాలను, విని ఆయన సత్సంగానికి హాజరై ఆయన సాన్నిధ్యంలో ఉంఢటం వలన ఎటువంటి వారికైనా మనస్సు ప్రాపంచిక వ్యవహారాల పట్ల, ప్రపంచం పట్ల విరక్తి చెంది అంతర్ముఖమై పోయేది. ఆయన స్వరూపంలో ఒక అత్యంత అద్భుత ఆకర్షణ మహిమ ఉన్నందున, ఆ మహాపురుషుని దర్శనమాత్రం చేత ప్రజలు ఆయన వైపు ఆకర్షితులయ్యేవారు. రాయ్ సాలిగ్‌రామ్‌మహారాజ్ సత్సంగాలు విని, అభ్యాసం ప్రారంభించిన కొన్ని రోజులలోనే వారి స్థితిగతులు, స్వభావంలో ఎంతో మార్పు కనిపించేది.

పరమ గురు రాధాస్వామీ ప్యారే । జగత్ మే దేహ ధర్ ఆయే
శబ్ద కా దే కే ఉపదేశా । హంస జివ్ లీన్ ముక్తాయే ॥ 1

కియా సత్ సంగ్ నిత్ జారీ । దయా జీవోం పే కీ భారీ ॥
కరమ్ అవుర్ భరమ్ గయే సారే । జీవ చరనోం మే ఫిర్ ఆయే ॥ 2

భక్తి కా ఆప్ దే దానా । దియా జీవన్ కో సామానా ॥
దేఖ్ హువా కాల్ హైరానా । రహీ మాయా భీ ముర్‌ఝాయే ॥ 3

బధా కర్ చరన్ మే ప్రీతీ । దయీ ఘట్ శబ్ద్ పర్‌తీతీ ॥
కాల్ అవుర్ కరమ కో జీతీ । సురత్ మన్ ఉలట్ కర్ ధాయే ॥ 4

జోత్ లఖ్ సూర్ నిరఖా రీ । పరే సత్ శబ్ద పరఖా రీ ॥
అలఖ అవుర్ అగమ పేఖా రీ । చరన్ రాధాస్వామీ పర్‌సాయే ॥ 5

హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ గారి కాంతిమంతమైన స్వరూపం మనోమోహనంగా, నిర్మలంగా ఉండేది. ప్రతిక్షణం సత్సంగీయుల హృదయాలపై ఒక కొత్త రకమైన ప్రేమను ఉత్పన్నం చేసేది. క్షణక్షణం దాని కాంతి వారి సురత్‌ను అంతరంలో పై వైపుకు ఆకర్షించేది. వారంతా ప్రేమలో మగ్నమై అక్కడి ఆనందాన్ని పొందేవారు.

ఒకసారి విమలదాసు అనే సాధువు అస్వస్థులై ప్రాణాపాయస్థితికి చేరుకున్నారు. హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ఆయన ఆంతర్యంలో దర్శనమిచ్చి ఇంకా రెండు మాసాలు ఉండమని ఆజ్ఞాపించినట్లు ఆయనకు అనిపించింది. ఆరోగ్యం మెరుగయ్యాక సత్సంగానికి వెళ్ళి దర్శనం చేసుకుని తన అనుభవం చెప్పాడాయన. అది విని హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ "నేను చెప్పిన దాన్ని నీవు పొరపాటుగా విన్నట్లున్నావు. నీకు రెండు నెలలు కాదు రెండు సంవత్సరాల సమయం ఇవ్వటం జరిగింది" అన్నారు. రెండు సంవత్సరాలు గడిచాయి. విమలదాసు మళ్ళీ జబ్బు పడ్డాడు. ఆయన హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ దర్శనార్థం ఎంతో పరితపిస్తున్నాడని కబురు అందింది. అప్పుడు హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ఆయన వచ్చిన పని నెరవేరిందని చెప్పి, మూడు రోజుల తర్వాత వస్తానని కబురుపంపారు. మూడవరోజు మధ్యాహ్నం హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ విమలదాసుని చూడడానికి వెళ్తూ, ఆయన్ని చూడగోరిన మరి కొందరు సత్సంగీయులను వెంటబెట్టుకుని స్వామీబాగ్‌కు వెళ్ళారు. విమలదాసు - హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ఎప్పుడు వస్తారని ప్రతిసాధువును ఆత్రంగా అడుగుతున్నాడు. అంతలో హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ స్వామీబాగ్‌కు వెళ్ళి ముందు స్వామీజీ మహారాజ్ సమాధి దగ్గరకు వెళ్ళి, తరువాత విమలదాసు దగ్గరికి వచ్చి ఆయన్ని పరామర్శించారు. విమలదాసు హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ రెండురోజుల క్రితం తనకు దర్శనమిచ్చినప్పటినుండి బాగానే ఉంటోందని చెప్పి, "హుజూర్! మహారాజ్ ! నా కార్యాన్ని సంపూర్ణంగా నెరవేర్చారు. తమకు ధన్యవాదాలర్పించడానికే ఎదురుచూస్తూ ఉన్నాను. నన్ను అంతరంలో తమ చరణాలలోకి చేర్చుకొనగోరు తున్నాను" అని ప్రార్థించాడు విమలదాసు. హుజూర్ రాయ్ సాలిగ్రాం మహారాజ్ ఆయన్ని ఒక్కక్షణం ఉండుమని చెప్పి లోపలి గదిలోని సమాధికి తలవంచి మొక్కి వచ్చారు. ఇంతలో విమలదాసు ప్రాణాలను వదిలారు. హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ విమలదాసు దహన సంస్కారాల కోసం పార్థివ శరీరాన్ని తీసుకుపోవడానికి

ఏర్పాట్లకై ఉత్తరువిచ్చారు. అప్పటివరకు సమాధి దగ్గర శబ్దలు పఠింపచేశారు. మహారాజ్. శబ్దల పఠనం ముగిశాక సాధువులు సత్సంగీయులు, సత్సంగినులు విమలదాసు శరీరాన్ని ఎత్తారు. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ కూడా దాని వెంట బయల్దేరారు.

బాగ్‌లో కొంత దూరం వెళ్ళాక బువాజీగా పిలువబడే బిశ్నోజీ మహారాజ్‌తో, "సాధువులు విమలదాసుకు స్నానం కూడా చేయించ"లేదని చెప్పింది. తనదగ్గరున్న ఒకనీటి పాత్రను మహారాజ్‌కి అందించింది.

రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ఆ పాత్రలో నుండి మూడు చుక్కల నీరు శవానిపై చల్లారు. అప్పుడు బువాజీ "నా పైనా, సత్సంగినుల పై కూడా ఒక్కో చుక్కా చల్లండి" అని అడిగింది. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ అలా చేశాక అకస్మాత్తుగా ఆకాశాన ఓ మబ్బు తునక కన్పించింది. వర్షం ప్రారంభమైంది. రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ ఇతర సత్సంగీయులు, సత్సంగినులు, శవం, ఇతర సాధువులు రాధాబాగ్‌కు చేరే సరికి బట్టలన్నీ వర్షానికి తడిశాయి. అందరూ స్నానాలు చేసినట్టే అయింది. ఆ తరువాత మబ్బు తునక మాయమైంది. వర్షం ఆగిపోయింది.

రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ జీవులపై దయ, కరుణల అంతరీయదృష్టి ప్రసరింపజేసి వారిని ఉద్ధరించే బీజం వేశారు. దీని వలన వారంతా కాలకర్మల కష్టాల నుండి విముక్తి చెంది మానవదేహాన్ని ధరించినందుకు సార్థకత పొందారు. రాధాస్వామి దయాలుని చరణాలలో భక్తి ప్రేమలు పెంచుకుని నిజధామంలో స్థానాన్ని పొంది అక్కడి నుండి ప్రకాశఆనందాల్ని పొందారు. రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ప్రపంచంలోకి విచ్చేసి, దయపెంచిన క్షణం నుండి ప్రతి మతంలో ప్రతిధర్మంలో పరమార్థ అన్వేషణ ప్రారంభమైంది. ఆచార వ్యవహారాల పట్టుదలలు తగ్గాయి.

శలవు రోజుల్లో చాలా మంది సత్సంగీయులు హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ దర్శనానికి పీపల్ మండీలోని వారి స్వగృహానికి వెళ్ళేవారు. శలవులు ముగిశాక తమ తమ ఉద్యోగాలకు వెళ్ళడానికి ఎవరికీ మనస్కరించేది కాదు. హుజూర్ మహారాజ్ వాళ్ళను వెళ్ళమని మరీ మరీ రెట్టించినా వాళ్ళు వెళ్ళలేక వెళ్ళ లేక ఆలస్యంగా బయలుదేరేవారు. అయినా వారు ఎక్కవలసిన రైలు ఆలస్యంగా వచ్చేది. ఎప్పుడూ ఏ భక్తునికీ బాధ లేకుండా ప్రయాణం జరిగేది.

అప్పుడప్పుడు భక్తులు హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్‌కు విలువైన

దుస్తులను తెచ్చి ఇచ్చి ఆరతి కోసం ప్రార్థించేవారు. హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ఆ సత్సంగీయుల కోరిక తీర్చడానికి అంగీకరించి ఆ దుస్తుల్ని ధరించి కూర్చుని తన ఎదుట ఆ సత్సంగీయుల్ని కూర్చోమనే వారు. అప్పుడు పవిత్ర శబ్దములను పఠించేవారు. కొన్నిసార్లు అప్పటికప్పుడే ఆశువుగా కొత్త శబ్దలను అద్భుతంగా చెప్పేవారు. అక్కడున్న ఇతర సత్సంగీయులు కూడా ఈ ఆరతి వలన ఆధ్యాత్మిక లాభం పొందుతుండేవారు. ఆ దుస్తులతో హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ స్వరూపం భక్తుల హృదయాలను విపరీతంగా ఆకర్షించి వాళ్ళ మనస్సులో గాఢంగా ముద్రితమై చాలానాళ్ళ వరకు వారి దివ్య మనోహర స్వరూపాన్ని ఆ సత్సంగీయులు ధ్యానించగలిగేవారు. ఇలా హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ నిరంతరం ఏదో ఒక హృదయా కర్షకమూ, మనోహరమూ అయిన కొత్త కొత్త పద్ధతులను అవలంబించేవారు. సత్సంగీయుల హృదయాల్లో సతగురువు ప్రేమను, సతగురువు దర్శనాసక్తిని పెంపొందింప చేసేవారు. హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్‌కు కానుకగా అర్పించిన దుస్తులు, నగలు ఈ విధంగా పవిత్రమయ్యాక వాటిని తన కర్పించిన సాధువులకే తిరిగి ఇచ్చివేసేవారు. లేదా ఇతర సాధువులకు పంచిపెట్టేవారు. ఓ తల్లి తనపిల్లలకు ఆటపాటలలో తమాషాలు చూపించి మురిపించినట్లే రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ కూడా తన పిల్లల్ని అంటే భక్తుల్ని సంతోషపెట్టేవారు. వారి ప్రేమ, ఉత్సాహం పెంచేందుకు కొత్త కొత్త లీలలు, విలాసాలు చూపించేవారు. జీవుల భక్తి, ప్రీతి ఈ విధంగా రోజు రోజుకీ హెచ్చుతూ ఉండేవి.

ఒకసారి లుథియానా జిల్లాలోని ఒక పల్లెటూరి నుండి ఒక వృద్ధ సత్సంగిని, తనే స్వయంగా వడికిన నూలుతో ఖద్దరు దుస్తులు తయారుచేయించి హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్‌కు అర్పించడానికి మూట కట్టి తీసుకు వచ్చింది. ఆమె హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ తొడుక్కున్న విలువైన బట్టలుచూసి తను తెచ్చిన మామూలు బట్టలను ఇవ్వడానికి సంకోచించింది. ఆమె వంగి మొక్కేటప్పుడు ఆ మూట కింద పడింది. హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ఆ మూట ఏమిటని అడిగారు. ఆమె సిగ్గుగా అసలు విషయం చెప్పింది. హుజూర్ మహారాజ్ వెంటనే ఆ మూటను తీసుకొని లోపలికి వెళ్ళి ఆ బట్టల్ని ధరించి బయటికి వచ్చారు. 'నీవు తీసుకుని వచ్చిన ఈ కొత్త బట్టలు అన్నింటికంటే చాలా బాగున్నాయమ్మా!' అన్నారామెతో. ఆమె మనసంతా సంతోషంతో నిండిపోయింది. తరువాత ఆ బట్టలను సత్సంగీయులకు ప్రసాదంగా పంచిపెట్టి ఆ వృద్ధ స్త్రీకి బహుమానంగా వేరే బట్టలను ఇచ్చారు.

తన దగ్గరికి జిజ్ఞాసతో వచ్చిన సత్యాన్వేషకులకు హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ రాధాస్వామి మతంలోని మహిమాధిక్యాన్ని కొత్తకొత్త ఉదాహరణలలో కొత్త విధంగా చెప్పి వారి మనస్సులలో ఆ విషయాలు హత్తుకుపోయేలా చేసేవారు. ఆయన అమృతవచనాలెప్పుడూ గూఢ విషయాలతో అపూర్వంగా ఉండేవి. రాధాస్వామి మత విషయాలను వివిధ సమయాల్లో వేర్వేరు విధాలుగా వివరించేవారాయన, ఆయన చెప్పే ప్రతి వచనం మనోహరంగా ఉండేది.

స్వామీజీ మహారాజ్ కాలంలో హారతి చేసే విధానం పాత పద్ధతిలో ఉండేది. అది ఎలాగంటే భక్తులు ఒక పళ్ళెంలో దీపం వెలిగించి పెట్టి ఆ పళ్ళాన్ని చేతితో పట్టుకుని స్వామీజీ మహారాజ్ సముఖంలో పైకి కిందికి తిప్పేవారు. ఆ సమయంలో ఇతర సత్సంగీయులు హారతి శబ్దాల్ని పఠించేవారు. కానీ హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ హారతి చేసే సమయంలో ఆయన స్వామీజీ మహారాజ్ ఎదుట అలాంటి జ్యోతిని వెలిగించిన పళ్లాన్ని రెండు, మూడు సార్లు మాత్రమే తిప్పి తరువాత స్వామీజీ మహారాజ్ ఎదుట కూర్చుని కనురెప్ప వేయకుండా గురువు నేత్రాలలోకి నిర్నిమేషనేత్రులై చూసేవారు. కాబట్టే హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ తన హయాంలో భక్తులకు మొదట హారతి ఉద్దేశ్యాన్ని తెలియచెప్పి, శబ్దములను పఠించే అవసరం లేకుండానే సత్సంగీయులను సతగురుని నేత్ర కమలాలలోకీ, నొసటి భాగాన్నీ తదేక చిత్తంతో చూడమని చెప్పేవారు. భక్తులు ఇలా చేసేటప్పుడు వాళ్ళలో సద్గురువు ధ్యానావస్థను కలగ చేస్తారు. ఇలాంటి హారతిని "నిశ్శబ్దారతి" అంటారు.

హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ తనను తండ్రిగా, సత్సంగీయులను పుత్రులుగా భావించే సంప్రదాయాన్ని సత్సంగీయులందరికీ అలవరిచారు. తన కరుణాకటాక్షాలతో భక్తిమార్గాన్ని సులభతరం చేశారు. అయన సత్సంగీయులపై తన దయ, ప్రేమలను ఓ వర్షంగా కురిపించి వారిని ఉత్సాహపరుస్తూ లోకంలో తండ్రి తన పిల్లల పట్ల ప్రవర్తించినట్లే క్షమాభావంతో, సహనశక్తితో ప్రవర్తిస్తూ సత్సంగీయుల లోపాలను, తప్పులను క్షమించేవారు. అందుకే తండ్రి ఒడిలో ఆడుకునే పిల్లలలాగే సత్సంగీయులు ఆయన చరణాల వద్ద అతి సంతోషంగా ఉండిపోయేవారు. సత్సంగీయులు హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ యొక్క

అపారకరుణా కటాక్షాలను అనుభవిస్తూ దీనత్వంతో కృతజ్ఞతాభావంతో ఉండి ఆనందమగ్నులయ్యేవారు.

హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ సత్సంగీయులకు అభ్యాస సమయంలో మనసును ఏకాగ్రం చేయడానికి అనేక పద్ధతులను బోధించేవారు. ఈ విధంగా సత్సంగీయులు మనస్సును ఏకాగ్రం చేసుకుంటూ పరమానందాన్ని పొందేవారు. సత్సంగీయులు తమ ఆత్మను ఆంతర్యంలో ఊర్ధ్వంగా ఆకర్షించి పైకి ఆరోహింపచేయడానికి, సత్సంగంలో పఠించే శబ్దాలలో వర్ణించబడే ఉన్నత ఆంతర్యస్థానాల్లో, పఠన సమయాలలో తమ ఆదర్శ దైవాన్ని అంతరంలో నిలుపుకోవటం అత్యావశ్యకమని ఆయన చెప్పేవారు.

హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ ఆగ్రాకు రాజాలని జిజ్ఞాసువులకు ముందుగా రాధాస్వామి మతంలోని కొన్ని ప్రారంభిక గ్రంథాలను తప్పనిసరిగా చదవాలని నియమం పెట్టారు. అందులో చెప్పిన విషయాలను, సిద్ధాంతాలను, సామాన్య నియమనిబంధనలను వారు హృదయపూర్వకముగా అంగీకరించిన తరువాతనే వారికి ఉపదేశమిచ్చేందుకు ఆజ్ఞ నిచ్చేవారు. అటువంటి వారికి వారి ఊళ్ళోని మరొక సత్సంగి ద్వారాగానీ, లేక ఆధ్యాత్మిక సాధనను అభ్యసించే విధానాన్ని తెలిపే ఒక ఉత్తరం ద్వారాగానీ ఉపదేశమిచ్చేవారు. సాధారణంగా సత్సంగీయులకు తమ భార్యలకు ఉపదేశమివ్వడానికి ఆజ్ఞనిచ్చి, ఉపదేశానంతరం కేంద్రస్థానాలను తెలుపుమనేవారు. వివిధ పట్టణాలలో, గ్రామాలలో సత్సంగ శాఖలు కూడా నెలకొల్పటం జరిగింది.

హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ కాలంలో హిందువులు, మహమ్మదీయులు, క్రైస్తవులు, జైనులు, ఫార్సీలు మొదలైన అన్ని మతాలవారు రాధాస్వామీ మతంలో ఉపదేశం పొంది ఆధ్యాత్మిక లాభాలను పొందారు.

అదే విధంగా ఉన్నత స్థానాల గూఢ రహస్యాలను అవగాహన చేసుకునేటందుకు వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, లెక్చరర్లు, డాక్టర్లు, లాయర్లు ఇంకా పలుశాఖలకు చెందిన విద్యావంతులు, జ్ఞాన సంపన్నులు ఈ మతంలో చేరారు.

భగవంతుడు జాతి మతాల భేదం చూడడనీ, అయనకు భక్తే ప్రియమైనదనీ చెప్పేవారు.

**జాత్ పాత్ పూఛే నహిం కోయీ ।**
**హరి కో భజే సో హరికా హోయీ ॥**

ప్రతిరోజూ మూడు, నాలుగు గంటలు మాత్రమే విశ్రాంతి తీసుకునే వారు హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్. సత్సంగం ఐదుసార్లు జరిగేది. ఇతర గ్రామాలనుండి జిజ్ఞాసువులు దర్శనార్థమై వచ్చినప్పుడు హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ కొంచెంకూడా విశ్రాంతి తీసుకోకుండా 24గంటలు పనిచేసేవారు. హుజూర్ మహారాజ్ రోజుకు ఐదుసార్లు సత్సంగం చేయటమే గాక మిగిలిన సమయాల్లో జిజ్ఞాసువుల సంశయనివారణార్థమై చర్చలుజరపటానికీ, ఉత్తర ప్రత్యుత్తరాల్నీ రాయడానికీ, పవిత్ర గ్రంథాలకు అవసరమైన వ్యాసాలను చెప్పి రాయించడానికీ వినియోగించేవారు. ఆయన తన దేహానికి విశ్రాంతి కావాలని అనుకునేవారే కాదు.

ఇతర ప్రాంతాలనుండి వచ్చిన సత్సంగీయులంతా హుజూర్ రాయ్ సాలిగ్రాం మహారాజ్ ఇంట్లో బస చేసేవారు. మహారాజ్ గారే భోజన ఏర్పాట్లు చేసేవారు. కానీ రాను రాను ఆయన దర్శనార్థం వచ్చే వారి సంఖ్య హెచ్చిపోయి వారందరికీ తమ ఇంట్లో బస, భోజన వసతి ఏర్పాటు చేయటం కష్టమైపోయింది. అందుకే కానుకల ద్రవ్యంతో చుట్టుపక్కల ఉన్న కొన్ని ఇళ్ళను ఆశ్రమం కోసం కొన్నారు. అలాగే కానుకల ద్రవ్యం నుండే ఖర్చు చేసి సత్సంగీయులకు మరో వంటశాలను ఏర్పాటు చేశారు. అయినా కొందరు పాత సత్సంగీయులు, సాధువులు మాత్రం అంతకు ముందులాగే హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ గారింటికే వెళ్ళి భోజనం చేసేవారు.

హుజూర్ మహారాజ్ సాధువుల కోసం వసతి గృహాలను కట్టించడానికి, స్వామిబాగ్, రాధాబాగ్‌లలో కొన్ని భవనాలను నిర్మించడానికి, సమాధి నిర్మాణానికి తన స్వంత పైకాన్నే ఖర్చు చేసేవారు. భక్తులు కానుకలుగా సమర్పించిన కానుకల ద్రవ్యాన్ని ఇతర గృహ నిర్మాణపు ఖర్చులకు, సత్సంగీయుల భోజన వసతులు, ప్రసాదం వగైరా ఖర్చులకు వాడేవారు. తమ స్వంత డబ్బులోనుండి అంతకు ముందులాగే కొంత దానధర్మాలకు వినియోగిస్తూ బాధితులకు, వితంతువులకు దుస్తులు పంచి పెట్టేవారు.

**రచనలు** : హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ రాసిన అనేక గ్రంథాలలో వేదాంతులకు, తార్కికులకు, జ్ఞానులకు, యోగీశ్వరులకు కూడా

అగోచరమైన, అర్థంకాని ఉన్నత చైతన్యధామానికి సంబంధించిన వర్ణనలు విశేషాలు ఉన్నాయి. అందులోని భాషపండితులకు, పామరులకు కూడా సులభంగా అవగాహన అయ్యేదిగా, మృదుమధురమైన శైలిలో ఉంది. హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ గద్యరూపంలోను, పద్యరూపంలోను అనేక గ్రంథాలను రాశారు. ఆయన స్వయంగా రాసిన వ్యాసాలతో "ప్రేమపత్ర్" అనే ఒక పక్ష పత్రిక ఐదు సంవత్సరాలపాటు ప్రచురించారు. తరువాత ఆ పత్రిక ప్రచురించిన వ్యాసాలను కూర్చి "ప్రేమపత్ర్" అనే ఆరుభాగాల గ్రంథాలను ముద్రింపచేశారు.

"ప్రేమపత్ర్" ఒకటే గాక రాధాస్వామి మత సిద్ధాంతాలను గద్య రూపంలో వివరిస్తూ అనేక గ్రంథాలను ఆయన రాశారు. ఆయన "ప్రేమవాణి" నాలుగు సంపుటాల్లోనూ ఉన్న శబ్దములు భక్తులు హృదయాలలో భక్తి, ప్రేమ భగవంతునిపట్ల తపనను పెంచేవిగా ఉన్నాయి.

హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ తన బోధలలో భగవంతుని పట్ల భక్తి ప్రేమలకు, సద్గురు చరణాలయందు అనురాగానికీ అత్యధిక ప్రాముఖ్యమిచ్చారు. ఈ రెండింటిని సాధిస్తే భక్తునికి ప్రపంచంలోని జడపదార్థాలపట్ల, ఐహిక సుఖాలపట్ల సహజ వైరాగ్యం కలుగుతుంది. భగవంతునిపట్ల, సద్గురువుపట్ల ప్రేమానురాగాలు అత్యంత అవసరం. హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ తన గద్య పద్య గ్రంథాలన్నింటిలోనూ తన వచనాలలో కూడా భగవంతుడు అపార ప్రేమసింధువని బోధించి, భక్తులు ఈ సత్యాన్ని అనుభవపూర్వకముగా తెలుసుకొనగలిగేలా ఆంతర్య అనుభవాలను ప్రసాదించేవారు. సార ఉపదేశం, నిజ ఉపదేశం, ప్రేమ ఉపదేశం, గురు ఉపదేశం, ప్రశ్నోత్తరాలు, రాధాస్వామి మత ప్రకాశం, జగత్ ప్రకాశం, సహజ ఉపదేశం వంటి పుస్తకాలు వెలువరించారు. ప్రేమబానిలో నుండి కొన్నిభాగాలను చిన్నచిన్న పుస్తకాలుగా కూడా వెలువరించారు. అవి భేద్ బానీ చార్ జిల్దే, ప్రేమ ప్రకాశ్, నామమాలా, వినతీ-ప్రార్థన వగైరా, ఎందుకంటే పేద సత్సంగీయులకు తక్కువ వెలకే అందుబాటులో ఉండే చిన్నచిన్న పుస్తకాలను ప్రచురించారు. వీటి తరువాత సంత్, మహాత్ముల వాణిలో నుండి ఏరి మూడు పోథీలు-సంత్ సంగ్రహం మొదటి భాగం, రెండవ భాగం, ఎంపిక చేసిన మహాత్ముల వచనాలను విడుదల చేశారు.

రాధాస్వామి మతంలోని అభ్యాసికులు, వారి బంధుమిత్రులు, నౌకర్లు అంత్య ఘడియలలో ఉన్నప్పుడు వారి ముఖాలు కాంతివంతమై ఉండేవి. వారు శరీరాన్ని

త్యజించాక కూడా వాళ్ళు నిద్రిస్తున్నట్లే కనిపించేవారు. రాధాస్వామి మతంలోని అనేక అభ్యాసికులు దేహాన్ని త్యజించేటప్పుడు తమకు రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ దర్శనమిస్తున్నాడనీ, దయతో పలకరిస్తున్నాడనీ చెప్పేవారు. అంతేకాదు మృత్యువేళలో కలిగే బాధలు తొలగిపోగా ముఖంపై ఆనందరేఖలు గోచరించేవి.

దీనికి కారణం ఏమిటంటే సురత్ అంతరంలో పై వైపుకు అంటే మృత్యుస్థానం వైపుకు ఆకర్షింపబడినపుడు కర్మచక్రం లేదా కర్మ కార్యాలయం తెరుచుకుంటుంది. ఏ కర్మలు అతను చేశాడో అవి ప్రగటమై వాటి ప్రభావాన్ని వెళ్ళిపోయే సురత్‌కు చూపిస్తాయి. వాటి ప్రభావం పడినప్పుడు సురత్‌కు సంతోషమో, దుఃఖమో కలుగుతుంది. దాని ప్రభావం ముఖంపై వ్యక్తమవుతుంది. రాధాస్వామి మతంలో చేరిన వారు లేదా రాధాస్వామి మతం అభ్యాసంతో సంబంధం కలిగిన వారు రాధాస్వామి నామం, సంత్ సతగురు స్వరూపంతో శుభ కర్మలతో సంబంధం కలిగిన వారికి దాని ప్రభావాన్ని వ్యక్తం చేసేటందుకు సంత్ సతగురు వెళ్ళిపోతున్న సురత్‌కు దర్శనమిస్తాడు. రాధాస్వామి నామం, సంత్ సతగురు దర్శనం, జీవుని ఉద్ధారం వారికి కనిపిస్తుంది. ఆ సురత్ ప్రేమ, ఉత్సాహాలతో ఆయన చరణాలపైకి మళ్ళుతుంది. రాధాస్వామి దయాలుడు తన చరణాలలోకి చేర్చుకుని పై స్థానానికి తీసుకువెళ్తాడు. ఈ సంతోషం, మగ్నతల ప్రభావం మృత్యుముఖంలో ఉన్న వారి ముఖంపై ప్రగటమవుతుంది. శరీరాన్ని త్యజించాక కూడా అది అలాగే ఉంటుంది.

ఒకరోజు మధ్యాహ్నం రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ లోపలి గదిలో కూర్చుని ఉండగా చుట్టూ 20, 25 మంది సాధువులు, సత్సంగీయులు కూర్చుని ఉన్నారు. "ఎవరైనా సాధువులు సంతులు కలిస్తే పట్టుకుంటామని అందరూ అంటారు. కానీ నేను సాధువును కాను సంతును కాను. పూర్ణగురువుతో కలిసి ఉన్నాను. నా చేతులు, కాళ్ళు, గుడ్డలు మీకు ఏది అందితే అది పట్టుకోండి చూద్దాం" అని అటూ ఇటూ ఇటూ అటూ నడవసాగారు. అలా నడుస్తూ గది తలుపు దగ్గరికి వెళ్ళి, "చూడండి! మీరు నా దేహాన్నే పట్టుకునే ప్రయత్నం చేయలేదు. ఇక సంత్ సతగురువును ఎలా పట్టుకోగలుగుతారు? ఎలా గుర్తిస్తారు?" అన్నారు మహారాజ్. ఈ మాటలను విని అందరూ చకితులయ్యారు. తమ దయ, కరుణల సహాయం లేనిదే ఏమీ చేయలేమని అన్నారు.

చాలా మంది సత్సంగీయులు తమలో సంశయాలను భ్రమలను,

చెప్పుకుందామని సత్సంగంలోకి వచ్చేవారు. వాళ్ళ మనసులోని సంశయాలకు, ప్రశ్నలకు రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ సూటిగా ఉదాహరణలు చూపుతూ సమాధానాలిచ్చేవారు.

హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ వైరాగ్య, అనురాగాలపై ఎక్కువ శ్రద్ధ చూసి అనవసర కోరికలను నిలిపివేయాలని చెప్పేవారు. సత్యమైన వైరాగ్యం ప్రేమ వలన దానంతటదే ఉదయిస్తుందని చెప్పేవారు. ప్రేమ, భక్తుల మహిమ అధికమైనదని వచనాలలో చెప్పి, అభ్యాసంలో దర్శింపచేసేవారు. ప్రేమ భగవత్ స్వరూపమని నిరూపించేవారు. ప్రేమయే జీవుని రూపమనీ, ప్రేమతోనే భగవంతుని చేరుకుంటామని తెలిపేవారు.

ప్రేమ కీ దౌలత్ అపర్ అపార్ । ప్రేమ సే మిల్ తా సిర్‌జన్ హార్ ॥ 1

ప్రేమ బినా సబ్ ఝూఠా ధ్యాన్ । ప్రేమ బినా సబ్ థో థా జ్ఞాన్ ॥ 2

ప్రేమ బినా సబ్ బానీ రీతీ । ప్రేమ సే కాల్ కరమ్ కో జీతీ ॥ 3

ప్రేమసే మన్ మాయా బస్ ఆయే । ప్రేమసే సూరత్ అధర్ చఢాయే ॥ 4

ప్రేమ నికారే సబ్ హీ బికార్ । ప్రేమసే హోవే జగ్ సే న్యార్ ॥ 5

ప్రేమ సే దీఖే ఘట్ మే నూర్ । ప్రేమ రహా ఘట్ ఘట్ భర్‌పూర్ ॥ 6

ప్రేమ కీ మహిమా సబ్ సే భారీ । ప్రేమ బినా సబ్ పచ్ పచ్ హారీ ॥ 7

ప్రేమ బినా సబ్ థోథీ కార్ । ప్రేమసే ఉత్ రే భౌజల్ పార్ ॥ 8

ప్రేమ కీ బక్షిష్ దే రాధాస్వామి । ప్రేమ కీ బక్షిష్ దే రాధాస్వామీ ॥ 9

అన్ని మతాలలోని గ్రంథాలను పరిశీలిస్తే ఒక్క అంశం స్పష్టమవుతోంది. సంతులు, అవతారాలు, మహాత్ములూ, వలీలూ అవతరించినప్పుడు వారి కాలంలో వారి మహిమలను చాలా కొద్ది మందే తెలుసుకున్నారు. విశ్వసించారు. లాభాన్ని పొందారు. తరువాత లక్షల మంది ఆయా మహాత్ములను విశ్వసించినా ఆ మహాత్ముల, సంత్‌ల కుటుంబీకులకు మాత్రం నమ్మకం కలగలేదు. ఎక్కడో అరుదుగా కొందరు మాత్రం నమ్మి లాభాన్వితులయ్యారు. దీనికి విరుద్ధంగా స్వామీజీ మహారాజ్ రాయ్‌సాలిగ్‌రామ్ మహారాజ్‌లు ప్రత్యేకమైన దయను చూపి అనేక జీవులను దూరం

నుండీ, దగ్గర నుండీ తమ జీవిత కాలంలోనే తమ 'చరణాలలో పూర్తి నమ్మకం కలిగించి, తమ కుటుంబీకులను, బంధుమిత్రులను, ఇంకా ఇతరులనేకులకు విచక్షణను, విశ్వాసాన్ని, ప్రసాదించి పరమార్థ సంపదను -పంచిపెట్టి శరణులోకి చేర్చుకున్నారు. ఇది వారిచ్చిన అతి గొప్ప కానుక. వారి బంధుమిత్రులు, వంశీయులు కూడా తమ భక్తి సేవలతో, ప్రీతిలో మనస్ఫూర్తిగా సేవలందించేవారు.

హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ జిజ్ఞాసువులకు సూక్ష్మరూపంలో దర్శనం ఇచ్చి ఇతర విధాలుగా తమ పాదపద్మాల వద్దకు ఆకర్షించారు. వాటిలోని ఉదంతాలు కొన్ని:

గంగారాం సింధీ అనే ఒకవేదాంతి సింధుదేశపు హైద్రాబాద్‌లో సత్సంగీయులను తరచుగా కలుసుకొంటూ, వాళ్ళు రాధాస్వామీ మతాన్ని పొగడినప్పుడు వ్యతిరేకంగా మాట్లాడేవాడు. ఒకసారి ఆయన 'శిబి' నుండి హైద్రాబాదుకు రైలు ప్రయాణం చేస్తున్నప్పుడు హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ ఆయనకు సూక్ష్మశరీరంలో దర్శనం ఇచ్చి రాధాస్వామి మహిమను, గొప్పదనాన్ని, వాస్తవతత్వాన్ని చెప్పి అంతర్ధానమయ్యారు. తరువాత ఆయన హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ కోసం ఎంత వెదికినా ఆ రైల్లో ఆయన కనిపించలేదు. ఇంటికి చేరాక ఆ ఊళ్ళో జరిగే ఓ సత్సంగానికి వెళ్ళాడు. అక్కడ హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ ఫోటో కనిపించింది. తను రైల్లో చూసిన వ్యక్తే ఈ ఫోటోలోని వ్యక్తి అని గుర్తించి తను రైలు అనుభవాన్ని అందరికీ చెప్పాడు. తరువాత హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ చిరునామా తెలుసుకొని, ఉపదేశం కోసం ఉత్తరం రాశాడు. అనుమతి లభించాక ఉపదేశాన్ని తీసుకుని దీక్షగా, ప్రేమగా, ఉత్సాహంగా అభ్యాసం ప్రారంభించాడు.

ఇటావాలో ఒక వృద్ధుడు ఉండేవాడు. ఆయన అక్కడి సత్సంగానికి వెళ్ళి ఈ మతం మహిమను తెలుసుకుని హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ ఉపదేశం కోసం ఉత్తరం రాశాడు. అందులో తనకు ఆగ్రా రావడానికి శక్తి లేదని రాశాడు. హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ ఆయనకు జవాబురాస్తూ, లాలా లక్ష్మీనారాయణ అనే ఓపోలీస్ సబ్-ఇన్‌స్పెక్టరు దగ్గర ఉపదేశం తీసుకోమని ఆనతిచ్చారు. కాని తనకు హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ దగ్గరే ఉపదేశం తీసుకోవాలని కోరిగ్గా ఉందనీ, తనకు ప్రయాణం చేసే శక్తి వచ్చాక ఆగ్రాకు వస్తాననీ జవాబు రాశాడు ఆ వృద్ధుడు. ఉపదేశం పొందాలనే ఉత్సాహంతో, ఆతృతతో తన అసమర్థతని

తలచుకుంటూ ఏడుస్తూ నిద్రించాడు. అప్పుడు స్వప్నంలో హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ కనిపించి స్మరణ, ధ్యాన, భజన అభ్యాసాలను ఉపదేశించారు. ఆయన అత్యంతానంద భరితుడై హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ దయకు కృతజ్ఞత లర్పిస్తూ ఉత్తరం రాశాడు.

యోగసాధన చేసే ఓ అమెరికా మహిళకు అభ్యాసంలో కొన్ని విఘ్నాలు కలిగాయి. తనకు సరియైన సమాధానం భారతదేశంలోనే తెలుస్తుందని ఆమెకు అంతర్ముఖంగా ఉన్నప్పుడు అనిపించింది. ఆమె తన కొడుకుని మనదేశానికి పంపించింది. అతడు భారతదేశమంతటా పర్యటించి, అనేక స్థలాల్ని సందర్శించాడు. సరైన, సంతృప్తికరమైన సమాధానమే లభించలేదు. అంతలో హుజూర్ రాయ్‌సాలిగ్రాం మహారాజ్ గురించి ఎవరో చెబితే ఆగ్రాకి వచ్చాడు. హుజూర్ రాయ్ సాలిగ్రాం మహారాజ్‌ని దర్శించుకుని తన తల్లి సమస్యను ఆయనకు విన్నవించాడు. అతని తల్లి చేసే యోగసాధనల వివరాలడిగారు హుజూర్ రాయ్ సాలిగ్రాం మహారాజ్. ఆమెకి కలుగుతున్న విఘ్నాలకు కారణం విప్పి చెప్పి, వాటికి నివారణోపాయాన్ని వివరించి, అతడు తల్లికి తిరిగి స్పష్టంగా, నిస్సంశయంగా చెప్పగలిగేలా బోధించారు. ఆమెకు పూర్తిగా అవగాహన కలగడానికి ఓ ఉత్తరం కూడా రాసిచ్చారు.

ఒకసారి జర్మనీకి చెందిన ఓ థియోసఫిస్టు హుజర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ దగ్గరికి వచ్చాడు. రాధాస్వామి మతమూలసిద్ధాంతాలను గురించి అతనికి వివరించారు హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్. అతడు సంతృప్తిగా వెళ్ళిపోయాడు. ఆ రాత్రి ఆయనకు రాధాస్వామి దయాళుడు అద్భుతమైన ప్రకాశ రూపంలో దర్శన మిచ్చారు. మర్నాడు మధ్యాహ్నం అతడు హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ దర్శనం చేసుకొని తన కలను వివరించాడు. అప్పుడు హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ స్వామీజీ మహారాజ్ ఫోటోను చూపించారు. ఆ దివ్య సుందర రూపమే రాత్రి తనకు స్వప్నంలో దర్శనమిచ్చిందని అతను చెప్పాడు. అప్పుడు హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ఆయనతో సవిస్తారంగా చర్చించి ఆయన సందేహాలను పూర్తిగా నివృత్తి చేశారు. ఆయన కోరికపై ఉపదేశం కూడా ఇచ్చారు. తరువాత ఆయన భారతదేశమంతటా పర్యటించి, రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ దయకు ధన్యవాదాలు చెబుతూ తన ఆధ్యాత్మిక అభివృద్ధిని గురించి తెలుపుతూ ఉత్తరాలు రాసేవాడు.

రాధాస్వామి మతంలో కేవలం సర్వాధారుడు, పరమాత్ముడు అయిన రాధాస్వామి దయాలునే ఇష్టునిగా చేసుకుని-బ్రహ్మ, పారబ్రహ్మ, ఈశ్వర పరమేశ్వర, దేవతలు, దేవుళ్ళను త్యజించాలని సూచిస్తారు. ఎందుకంటే ఈ ఇష్ట దైవాలు పరమాత్ముని సన్నిధికి వెళ్తుండగా వచ్చే దారిలోని వారే. వాళ్ళు తమ భక్తులను ఇక ముందుకు వెళ్ళకుండా ఆపేస్తారు. కొందరు రాధాస్వామి మతంలో చేరి అభ్యాసం ప్రారంభించినపుడు మొదటి ఇష్టదైవాలు దర్శనమిచ్చి 'ఈ రాధాస్వామి అభ్యాసాన్ని వదిలేయమనీ లేకుంటే నష్టం కలిగిస్తామనీ' బెదిరించారట. "ఇన్నాళ్ళూ మీకు భక్తి చేసినా దర్శనం ఇవ్వలేదు. ఇప్పుడు రాధాస్వామి నామాన్ని అభ్యసించటం మేం ప్రారంభించగానే మీరు మమ్మల్ని మార్గంలో ఆపాలని విఘ్నం కలిగించాలని వచ్చారు. మేం రాధాస్వామి నామాన్ని విడువం అంటూ తక్షణమే రాధాస్వామి నామం స్మరణ సతగురు స్వరూప ధ్యానం, ఉత్సాహంతో ప్రేమతో ప్రారంభించారట కొందరు అభ్యాసికులు.వాటి ప్రభావం వలన బెదిరించిన రూపం అదృశ్యమైంది. వారికి ఎలాంటి నష్టమూ కలగలేదు.

ఒక బెంగాలీ సాధువు (ఇతనికి తరువాత దయాళ్ శరణ్ అని పేరు పెట్టారు). కలకత్తాకు 25 మైళ్ళదూరంలో ఉన్న ఒక అడవిలో కాళికా దేవిని పూజించేవాడు. అతడొకనాడు రాత్రి తన గుడిసెలో నిద్రిస్తుండగా కలలో ఒక అందమైన యువతి కనిపించి ఆహ్వానించింది. అప్పుడు హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ ఆయనకు సూక్ష్మరూపంలో దర్శనం ఇచ్చి అతని చేయి పట్టుకొని ఝాఢించి జాగ్రత్తగా ఉండమని హెచ్చరించారు. అలా ఆ సాధువును కాపాడకపోతే ఆసాధువు పతితుడయ్యేవాడు. హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్‌ని చూడగానే ఆ అందాలయువతి మాయమైంది. తరువాత హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ రూపం కూడా అంతర్ధానమైంది. ఇలా తనకు దర్శనం ఇచ్చిన మహాపురుషుడు ఎవరో తెలుసుకోగోరి సాధువు మర్నాడు కలకత్తాకి వెళ్ళాడు. ఆ సాధువుకు అకస్మాత్తుగా ఒక సత్సంగి కనిపించి కలకత్తాలో ప్రతి రోజు సత్సంగం జరిగే బాబూ నిర్మలచంద్ర బెనర్జీ ఇంటికి ఆ సాధువును తీసుకు వెళ్ళాడు. అతడు అక్కడ హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ ఫోటో చూసి, అది ఎవరి ఫోటో, అని అడిగి తెలుసుకున్నాడు. తనకు అంతకు ముందు రాత్రి కలలో ఆయన కనిపించి తనను రక్షించిన వైనాన్ని అందరికీ వినిపించాడు. అక్కడి సత్సంగీయులంతా ఆ ఫోటో తమ గురువుగారిదని చెప్పి, సత్సంగీయుడు కాని వ్యక్తిని కూడా కాపాడారని శ్లాఘించారు. ఆ సాధువు ఆగ్రాకు వెళ్ళి హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్‌ను దర్శనం చేసుకొని, సత్సంగంలో చేరి ఉపదేశం తీసుకున్నాడు. ఆ తరువాత ఎంతో శ్రద్ధగా అభ్యాసం

చేయటం ప్రారంభించాడు. భక్తి, విశ్వాసాలు మరింత దృఢమై అతడు సత్సంగంలోనే సేవ చేస్తూ ఉండిపోయాడు.

మధురలో నరసింహదాసనే శ్రీకృష్ణభక్తుడు ఉండేవాడు. అతడు రాధాస్వామి మత ప్రాశస్త్యాన్ని తెలుసుకుని ఆగ్రాకు వచ్చాడు. హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ అతనికి రాధాస్వామీ మత సిద్ధాంతాను, ఆధ్యాత్మిక సాధనలను వివరించాక భక్తిగా ఉపదేశం తీసుకుని అభ్యాసం చేయసాగాడు. కొన్ని రోజుల తరువాత 'ప్రేమనివాస్'లో అతడు అభ్యాసం చేస్తుండగా శ్రీకృష్ణుడు వచ్చి అతనిని ఆ అభ్యాసం వదిలి రమ్మని కత్తితో పొడుస్తుండగా హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ దర్శనం ఇచ్చాడు. శ్రీకృష్ణుడు పారిపోయాడు. ఈ అనుభవాన్ని ఆ సాధువు ప్రేమనివాస్‌లో ఓ రోజు పొద్దున 8 గంటలకు సత్సంగంలో చెబుతూ తన గాయాలపై హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ మర్దన చేశారని, తన బాధ తొలగిపోయిందనీ చెప్పి తన శరీరం మీద మూడు చోట్ల కత్తిపోట్ల మచ్చలను నిదర్శనంగా సత్సంగీయులకు చూపించాడు. ఆ తరువాత అతని భక్తి విశ్వాసాలు మరింత దృఢమయి, నిశ్చలభక్తితో జీవితాంతం సత్సంగంలోనే ఉండిపోయాడు.

ఒకసారి సత్సంగంలో కూర్చున్న సత్సంగీయుల్లో చాలా మంది దగ్గసాగారు. రేగుపళ్ళు తింటే దగ్గు వస్తుందంటారు. అందుకే హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ పరిహాసంగా నవ్వుతూ 'మీరంతా రేగుపళ్ళు ఎక్కువగా తిన్నారా ఏమిటి?' అంటూ తోటలో నుండి అప్పుడే తెచ్చిన ఒక రేగుపళ్ళున్న గంపను తెప్పించి సత్సంగీయులందరికీ పంచిపెట్టారు. ఆ రేగుపళ్ళు తిన్న తరువాత అందరికీ దగ్గు పూర్తిగా తగ్గిపోయింది.

కాల్కా పట్టణంలో నివసించే అమర్‌నాథ్ గారుఒక నెల రోజులు శలవుపెట్టి ఆగ్రాకు బయల్దేరి వచ్చారు. ఆగ్రా స్టేషన్‌కి చేరే సరికి బాగా రాత్రయింది. అంతకు ముందు అతడెప్పుడూ ఆగ్రాకు రాలేదు. గనుక ఎక్కడికి, ఎలా వెళ్ళాలో తెలియక తికమకపడ్డాడు. అప్పుడు బాబా దయాళ్ దాస్ వచ్చి "కాల్కా పండిత్ అమర్‌నాథ్' 'అంటూ గట్టిగా పిలుస్తూ వచ్చాడు. నేనేనంటూ అమరనాథ్‌గారు అతనికి చెప్పారు. తనను హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ఇక్కడికి పంపారని చెబుతూ, "కాల్కా పండిత్ అమర్‌నాథ్ ను స్టేషన్‌లో కలుసుకొని 'ప్రేమ విలాస్' సత్సంగ భవనానికి వెంటబెట్టుకుని రమ్మని పంపారని చెప్పాడు, అది విని అమర్‌నాథ్ ఆశ్చర్య చకితుడై రాధాస్వామి దయాళుని అపారకృపకు [illegible] వాలర్పించాడు.

ఒకసారి ఓ బీద బ్రాహ్మణుడు హుజూర్, మహారాజ్ దగ్గరికి వచ్చి తన నిరుపేద తనాన్ని వివరించాడు. తనకూతురుకు పెళ్ళీడు వచ్చిందని నిశ్చితార్థం అయిందని కానీ పెళ్ళి చేయడానికి తన వద్ద డబ్బు లేదని మొరపెట్టుకున్నాడు. హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ పెళ్ళికి కావలసిన డబ్బు, కొత్త బట్టలూ అందించారు. ఆ బీద బ్రాహ్మణుడు అపరిమితానందభరితుడై కృతజ్ఞతలర్పిస్తూ ఇంటి ముఖం పట్టాడు.

ఒక సత్సంగీయుడు కుష్ఠురోగంతో బాధపడుతున్నాడు. ఆయన భార్య హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్‌తో ఆ విషయం చెప్పింది. అది విని ఆయన తాను రాబోయే ఆదివారం స్నానం చేసిన నీటిని పట్టి ఆమెకి ఇవ్వమని ఇంట్లో చెప్పి, "ఆ నీటితో నీ భర్తకు స్నానం చేయించమ్మా" అన్నారు ఆమెతో. ఆమె ఆలాగే చేసింది. ఆ సత్సంగీయుని కుష్టువ్యాధి తగ్గింది.

ఈ సృష్టికంతటికీ పరమపిత రాధాస్వామి దయాళుడే అని నమ్మకుని, మిగిలిన దేవతలను, దేవుళ్ళను పూజించటం మానేయాలని రాధాస్వామి మతం బోధిస్తుంది. కింది మండలాలకుచెందిన ఈ ఇతర దేవతలు, దేవుళ్ళు తమను వదిలిపెట్టి నందుకు హానిచేస్తామని భయ పెట్టినప్పుడు అతడు నిర్భయంగా మరి ఇంతకు ముందు దర్శనం ఎందుకీయలేదని ప్రశ్నించాలి. సత్సంగి రాధాస్వామి పవిత్రనామాన్ని ఉచ్చరిస్తూ సద్గురువు యొక్క పరమ పావన స్వరూపాన్ని ధ్యానంచేస్తే ఆ దేవతలు, దేవుళ్లు మాయమవుతారు.

బాబు అంబదా ప్రసాద్ గుప్తా అనే ఒక సత్సంగీయుడు హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ కోసం ఒక సింహాసనాన్ని ఒక సంవత్సరంపాటు చేశాడు. అప్పుడు హుజూర్ మహారాజ్ ఆయనకు స్వప్నంలో దర్శనం ఇచ్చి సింహాసనాన్ని త్వరలో చేయమని ఆనతివ్వగా ఆయన దాన్ని తొందరగా పూర్తి చేసి ఆగ్రాకు పంపించాడు. ఆయన కూడా ఆగ్రాకి వెళ్ళాలనుకున్నాడు. కానీ ఆయన కొడుకుకు జబ్బు చేసిందని ఇంటినుండి వార్త రావటంతో స్వగ్రామానికి బయల్దేరాడు. దారిలో కలలో హుజూర్ మహారాజ్ దర్శనం ఇచ్చి, "నీ కోసం ఆర్నెల్లుగా ఎదురుచూస్తున్నాను. ఇప్పుడు నీవు ఇంటికి వెళ్తున్నావా?" అన్నారు. ఆయన ఇంటి ప్రయాణం మానుకుని ఆగ్రాకే వెళ్ళాలని నిర్ణయించుకున్నాడు. తన కొడుకు స్థితి ఎట్లుందో తనకు ఆగ్రాకు టెలిగ్రాం పంపించమని ఇంటికి టెలిగ్రాం ఇచ్చాడాయన. ఆయన ఆగ్రా చేరేసరికి కుర్రవాడికి తగ్గిందనీ, ఆరోగ్యంగా ఉన్నాడని, ఆగ్రాలో ఇష్టం వచ్చినన్ని రోజులు ఉండమని అది వరకే టెలిగ్రాం వచ్చింది. ఆయన ఎంతో సంతోషంగా సింహాసనానికి

అలంకరణలు చేసి హుజూర్ మహారాజ్‌కి అర్పించి నమస్కరించాడు. హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ఆ సింహాసనాన్ని దయతో అధిష్ఠించి ఆ సత్సంగీయునికి హారతి చేయడానికి అనేకసార్లు అవకాశం ఇచ్చారు. ఇలా హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ తమ భౌతిక శరీరాన్ని త్యజించక ముందే ఎంతో కరుణతో ఆ సత్సంగీయుని మనోకామనను పూర్తి చేశారు.

ఇలా ఎందరినో హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ జన్మమరణ చక్రం నుండి కాపాడి భక్తి మార్గంలో నడిపించారు. వేలాది మందికి శ్రద్ధాభక్తులు కల సత్సంగీయులుగా మారే మహదవకాశాన్ని ప్రసాదించారు.

మానవజాతి ఉద్ధార కార్యక్రమం నిరాటంకంగా కొనసాగడానికై హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ పండిత బ్రహ్మశంకర మిశ్రా మహారాజ్‌ను తన ఉత్తరాధికారిగా నియమించారు. పండిత బ్రహ్మ శంకర మిశ్రా మహారాజ్ 'మహారాజ్ సాహెబ్ ' గా సుప్రసిద్ధులయ్యారు.

1898లో హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ ఆరోగ్యం క్షీణించింది. డాక్టర్లు నాడి పరీక్షించినప్పుడు అది బలహీనంగా ఉండేది. కాని మహారాజ్ నిర్వహించే కార్యకలాపాలను బట్టి డాక్టర్ల నిర్ధారణ నిజం కాదేమో నన్నట్లుండేది. ఆ స్థితిలోనే మహారాజ్ అమృతవచనాలను శలవిస్తూ, మేడ మెట్లెక్కుతూ ఇటు, అటూ మామూలుగా తిరిగేవారు. కాని ఆయన ముఖంలో అలసిపోయిన సూచనలు అప్పుడప్పుడు కనిపించేవి. అలాంటి సమయంలో సత్సంగీయులు బెంగతో ఆయన్ని కరుణించమని ప్రార్థించినప్పుడు ఆయన డాక్టర్లను తన నాడిని పరీక్షించుమని చెప్పేవారు. డాక్టర్లు పరీక్షించి ఆయన నాడి సహజస్థితిలో, సాధారణంగా ఎలా ఉంటుందో అలాగే ఉందని అనేవారు. హుజూర్‌రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ అప్పుడు తన చేయిని ఒకసారి ముఖం మీద ప్రసరింపచేసి, "మీరంతా ఎందుకు అనవసరంగా బాధపడుతున్నారు? నా ఒంట్లో చాలా బాగుంది" అనేవారు. ఆ వెంటనే ఆయన ముఖం ఉత్సాహపూరితంగా, దేదీప్యమానంగా కనిపించేది.

రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్‌కు విశ్రాంతి అత్యంత అవసరమని డాక్టర్లు చెప్పారు. 15 ఆగష్టు 1898 నాటి 'ప్రేమ పత్ర్' సంచిక లో ముందుగా ఆజ్ఞ లేకుండా ఇతర ప్రాంతాల నుండి సత్సంగీయులెవ్వరూ సత్సంగానికి రాకూడదని ప్రచురించారు. కాని అనుజ్ఞ కోరుతూ ఉత్తరం రాసిన ప్రతివారికీ తక్షణమే ఆజ్ఞ లభించేది. ఇలా అక్కడికి వచ్చే సత్సంగీయుల సంఖ్య అత్యధికమైనందున ఇంటిలోపలి గదిలో కూర్చోడానికి స్థలం సరిపోక సత్సంగం, దర్శనం చేసుకోవటానికి ఇబ్బంది అయ్యేది.

అందుకని హుజూర్ రాయ్ సాలిగ్రాం మహారాజ్ "ప్రేమ విలాస్" అనే భవనంలోకి మారారు. అక్కడ అందరికీ దర్శనం, సత్సంగం నిర్ణీత సమయాల్లో బాగా చేసుకొనడానికి వీలుగా ఉండేది.

హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ తన సత్సంగ ప్రవచనాలను ఎప్పటిలాగే చెబుతున్నారు. భోజనానంతరం హాలులో ఇటూ అటూ పచార్లు చేస్తూ రెండు వైపులా వరుసలు కట్టి నిల్చున్న సత్సంగీయుల వైపు దయా కటాక్షాలతో నిండినదృష్టిని ప్రసరించేవారు. చివరిరోజు వరకు ఇలాగే జరిగింది.

హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ చివరి కొద్ది నెలల్లో అనారోగ్యంగా ఉన్నందున సత్సంగీయులంతా ఆదుర్దాగా ఉన్నారు.కానీ 1898 డిసెంబరు 5వ తేదీ ఉదయం ఆయనకు అతిసారం ప్రమాదస్థితిలోకి దిగి రక్తాన్ని కక్కుకున్నప్పుడు సత్సంగీయుల వ్యాకులతకూ, బాధకు అంతే లేకుండాపోయింది. 5,6 తేదీలు రెండు రోజులూ ఇలాగే గడిచాయి.

1898వ సంవత్సరం డిసెంబరు 6వ తేదీన సాయంకాలం గం. 6.40 నిమిషాలకు సాధువులు, సత్సంగీయులు అందరూ ఉండగా హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ సమయం ఎంతయింది అని అడిగి తెలుసుకుని విశ్రాంతి కోసం తలదిండును సరిచేసుకున్నారు. ఐదు నిమిషాలు ప్రశాంతంగా పడుకొని తన ఆత్మను భౌతిక దేహం నుండి ఆంతర్యం లోకి ఆకర్షింప చేసుకుని దేహాన్ని త్యజించారు. ఆయన పరమపావన ముఖారవిందం దేదీప్యమానమైన ప్రకాశంతో విరాజిల్లింది. ఆయన కళ్ళు ఎంతో శోభాయమానమై కనిపించాయి. ఆయన శరీరాన్ని త్యజించిన గదిలోని వాతావరణం ఎంతో ప్రశాంతంగా ఉందా సమయంలో!

ఈ విషాదవార్తను తెలుపుతూ పలు ప్రాంతాలలో నివసించే సత్సంగీయులకు తంతి ద్వారా వార్తలు పంపారు. దూర ప్రాంతాలనుండి వచ్చే సత్సంగీయులు ఆయన పవిత్ర శరీరాన్ని చివరిసారిగా దర్శనం చేసుకునేందుకు వీలుగా రెండు రోజులదాకా అంటే 8వ తేదీ వరకు ఉంచారు. చివరి క్షణం వరకు ఆయన పవిత్ర శరీరం ఒకే తీరులో శోభాయమానమై ఉంది. మహారాజా సాహబ్ - పండిత్ బ్రహ్మశంకర మిశ్ర కూడా వచ్చారు. డిసెంబర్ 8వ తేదీన మహారాజ సాహెబ్ వచ్చాక మధ్యాహ్నం 3 గంటలకు ఆ పవిత్ర దేహాన్ని దాదాపు వెయ్యి మంది సత్సంగీయులు ఊరేగిస్తూ తీసుకువెళ్ళి తగిన మర్యాదలతో దహనసంస్కారం చేశారు. హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ నిర్యాణమైన చోటనే వారి సమాధిని కట్టించారు. సంతులు తమ భక్తులకు మనశ్శాంతిని చేకూర్చడానికి తన అద్భుత శక్తులను

ఉపయోగించి ఇష్టం వచ్చినప్పుడు గతించిన సద్గురువు యొక్క మానవరూపాన్ని ధరించడానికి అవకాశం ఉందన్న అంశం కొన్ని సంఘటనల ద్వారా రుజువైంది.

1898 డిసెంబరు 27వ తేదీన హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ నిర్యాణం తరువాత జరిగిన తొలి భండారా రోజున డెహ్రాడూన్ కి చెందిన ఓ సత్సంగీయుడు ఇలా చెప్పాడు.

"రాధాస్వామి మతం గురించి తెలిశాక ఆగ్రా వెళ్ళి హుజూర్‌రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ దగ్గర ఉపదేశం తీసుకోవాలనుకుని నేను ఆయన ఆజ్ఞ కోరుతూ ఉత్తరం రాశాను. ఆ మరునాడే ఆయన శరీరాన్ని త్యజించినట్లు తెలిసింది. నేను నా బాధను ఆపుకోలేక ఓ అడవిలోకి వెళ్ళి బిగ్గరగా ఏడ్చాను. అప్పుడు ఆకాశం నుండి హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ సింహాసనంపై నుండి నా ఎదుటే కిందికి దిగివచ్చారు. నేను ఆయన పాదాలపై ప్రణమిల్లాను. అప్పుడు హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్, " ఎందుకు బాధపడుతున్నావు? నే నెక్కడికీ పోలేదు. సత్సంగాన్ని కాపాడుతూనే ఉన్నాను. సత్సంగం సక్రమంగా జరుగుతోంది. నీవక్కడికి వెళ్ళి ఉపదేశం తీసుకో. నీ కోరిక సఫలమవుతుంది" అని చెప్పారు. అందుకే నాకు దుఃఖం తొలగింది. ఉపదేశం కోసం వచ్చాను" అని ఆయన కొంతకాలం ఆగ్రాలో సత్సంగాలు వింటూ ఉపదేశం తీసుకొన్నారు.

లుథియానా శాఖ సత్సంగం నిర్వహించే పండిత్ తులసీరాం గారు తన ఇంట్లో కూర్చున్నప్పుడు ఒక బండి వాళ్ళింటి ఎదురుగా ఆగింది. హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ అందులో నుండి దిగి ఇంట్లోకి వచ్చి "మీరెందుకు సత్సంగం మానేశారు? నేనెక్కడికీ పోలేదు. సత్సంగ కార్యక్రమాన్ని కనిపెట్టుకునే ఉన్నాను. వెంటనే సత్సంగం చేయడం ప్రారంభించండి" అని చెప్పారు. అప్పుడు పండిత్ తులసీరాం ఆయన పాదాలపై ప్రణమిల్లారు. హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ వెనుకకు వెళ్ళి బండిపై ఎక్కిన తరువాత ఆ బండి కొంతదూరం వెళ్ళి మాయమైంది. అప్పుడాయన సత్సంగీయులందరి ఇళ్ళకూ వెళ్ళి ఈ సంఘటనను వివరించి వారందర్నీ సత్సంగానికి పిలిచారు. అలా అక్కడ మళ్ళీ సత్సంగం ప్రారంభమైంది.

హుజూర్ రాయ్‌సాలిగ్‌రామ్ మహారాజ్ అనంతరం ఉపదేశం పొందిన ఒక మద్రాస్ సత్సంగీయునికి హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్, రాధాస్వామి దయాళుడు ఒకరేనా కాదా అనే సంశయం కలిగింది. ఆయన ఈ విషయమై ఓ ఉత్తరాన్ని రాస్తూ పూర్తి చేయకుండానే నిద్రలోకి జారుకున్నాడు. ఆ రాత్రి హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ఆయనకు స్వప్నంలో దర్శనం ఇచ్చి " నాతోరా!

రాధాస్వామి దర్శనానికి తీసుకువెళ్తాను" అని అన్ని స్థానాలను ఒకదాని తరువాత మరొకటి దర్శనం చేయిస్తూ రాధాస్వామి ధామానికి తీసుకువెళ్ళారు. అక్కడి ప్రకాశసాగరం, కాంతిని చూసి అతని కళ్ళు చెదిరినట్లనిపించాయి. దాని తరువాత "రాధాస్వామి దయాలుని దర్శించుకో" అనే ధ్వని వినిపించింది. ఆ ధ్వనిని వినగానే కళ్ళు తెరిచి చూస్తే సింహాసనంపై కళ్ళు మిరుమిట్లు గొలిపే ప్రకాశం - అత్యధిక ప్రకాశం - ఇంత అని చెప్పలేనంత ప్రకాశం కనిపించింది. సూర్యచంద్రుల ప్రకాశం అందులో చాలా తక్కువ భాగంగా తోచింది. సింహాసనంపై హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ విరాజమానులై కనిపించారు. ఆయన ప్రకాశాన్ని వర్ణించటం అసాధ్యం. అసంఖ్యాకమైన సూర్యచంద్రుల ప్రకాశం ఆయన ఒక్క రోమం యొక్క ప్రకాశానికి సమానం కాదు. మరోసారి హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ ప్రశ్నించారు. "నీవు రాధాస్వామి దయాలుని దర్శనం చేసుకున్నావా" అని. "దర్శనం అయింది" అని ఇతడు జవాబుచెప్పాడు. అక్కడి నుంచి మళ్ళీ ఒక దాని తరువాత మరొక స్థానం చూపిస్తూ తనతోపాటు కిందికి దింపుకుని తీసుకువచ్చి స్వప్నంలో దర్శనం ఇచ్చి అతని సంశయాన్ని దూరం చేశారు. హుజూర్ రాయ్‌సాలిగ్‌రామ్ మహారాజ్ రాధాస్వామి దయాలుని అవతారమేనని ఆయనకు నమ్మకం కలిగింది. హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ తనను కరుణించిన విధానాన్ని ఆయన ఉత్తరం రాసి తెలియచేశారు.

1898లో "మాక్స్‌ముల్లర్" అనే రచయిత "శ్రీరామకృష్ణుని జీవితం-వారి బోధలు" (Sri Ramakrishna, His life & teachings) అనే గ్రంథంలో హుజూర్ మహారాజ్ గురించి ఈ పంక్తులు రాశారు.

ప్రస్తుతం దాదాపు 70 సంవత్సరాల రాయ్ సాలిగ్రామ్ సాహెబ్ బహదూర్ పోస్టాఫీసులో అధికారిగా ఉండి ఎంతో చాకచక్యంతో, దేశ ప్రజలకు లాభదాయకంగానూ జీవితం గడిపారు. చివరికి పోస్ట్‌మాస్టర్ జనరల్ పదవిని అధిష్ఠించారు. 1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంనాటి సంఘటనల వలన వారి మనస్సుపై ఎంతో ప్రభావం పడింది. స్త్రీలు, పురుషులు, పిల్లలు వేలాది సంఖ్యలో నరకబడటం, ధనికులు నిరుపేదలవటం, నిరుపేదలు శ్రీమంతులవటం చూశాక ఆయనకు ఈ ప్రపంచం యొక్క క్షణభంగురత్వం, అశాశ్వతత్వం మనస్సులో నాటుకునిపోయింది. అంతకు ముందు వరకు మనసును ఆకర్షించి తనశక్తినంతా వాటి సంపాదన నిమిత్తమై వినియోగించిన వస్తుజాలం నుండి వారి మనసు ఒక్కసారిగా విరక్తి చెందింది. అయినా ఆయన చిన్ననాటి నుండి పారమార్థిక వేదాంత విషయాలలో అభిరుచి

కలిగినందువల్ల ఉద్యోగం చేసే రోజుల్లో కూడా అత్యధిక సమయాన్ని మతగ్రంథాలను శ్రద్ధగా చదవడానికే వెచ్చించే వారు. కాబట్టే ఆయన విద్రోహం యొక్క భయంకర సంఘటనలను చూశాక ఈ అసహ్య దుఃఖమయ కూపం నుండి బయటపడి నిర్మలమైన శాశ్వతానందస్థానాన్ని అన్వేషించబూనుకోవటం వింతేమీ కాదు. ఎందరెందరో యోగులను, సన్యాసులను ఆయన సందర్శించారు. చర్చించారు కానీ ఉపయోగ మనిపించలేదు. చివరికి పోస్టాఫీసులో తన తోటి ఉద్యోగిగా ఉన్న సేఠ్ ప్రతాప్‌సింగ్ గారు తమ పెద్దన్నయ్య ఆధ్యాత్మిక శిక్షకులని వీరికి చెప్పారు. రెండు సంవత్సరాలపాటు వారి సదుపదేశాలు వింటూ, వాటిని ఉపనిషత్తులు వంటి పవిత్రగ్రంథాలతో సరిపోలుస్తూ గడిపాక, వీరు అనన్యభక్తితో వారికి శిష్యులయ్యారు.

ఆగ్రాలో ఉన్నప్పుడు స్వయంగా తమ గురువు గారికి సేవచేసేవారు. ఇతరులను ఎవరినీ ఆ సేవలు చేయనిచ్చే వారు కాదు. తానే స్వయంగా తన గురువుగారి కోసం పిండి విసిరి, వంట చేసి, స్వహస్తాలతో భోజనం తినిపించేవారు. ప్రతిరోజూ ఉదయంపూట తన గురువుగారికి స్నానానికి రెండుమైళ్ళ దూరంలోని బావినుండి కుండనిండుగా నీళ్ళు నింపి తలపై పెట్టుకుని తెచ్చేవారు. తన నెలజీతాన్ని కూడా ఆ పరమసంతుకు తెచ్చి ఇస్తే ఆయన వీరి భార్యాబిడ్డల పోషణకు కావలసినంత డబ్బు వీరికి ఇచ్చి మిగిలిన మొత్తాన్ని ధర్మకార్యాలకు వెచ్చించేవారు. వీరి ఇంటి బాగోగులన్నీ గురువుగారే చూసుకునేవారు. వీరు కాయస్థులు. ఆ పరమసంత్ ఖత్రి కులస్థులైనందున వీరి ఇంటి విషయాలను ఆయన పట్టించుకోవటం, వీరు తమ గురువుగారికి వంట చేసి, వారి ఎంగిలిని ప్రసాదభావనతో తీసుకోవటం వీరి కులస్థులకు ఎవరికీ నచ్చలేదు. కొంతకాలం గడిచాక ఈ శిష్యుడు తను ఉద్యోగ విరమణ చేస్తానని గురువు గారి అనుమతిని కోరారు. కానీ, ఆ పరమసంతు ఒప్పుకోలేదు. వీరిని ఉత్తరా పర ప్రాంతాలకు పోస్ట్‌మాస్టర్ జనరల్‌గా నియమించినప్పుడు వీరు తిరిగి ఉద్యోగం నుండి విరమించుకొని తన యావత్సమయాన్ని, శక్తిని ఆధ్యాత్మిక జీవితంలో వెచ్చించడానికి గురువు గారి పాదాలపై పడి వారి అనుమతిని వేడుకున్నారు. కానీ అ పరమసంత్ ఉద్యోగధర్మం నెరవేర్చుకొన్నంత మాత్రాన ఆధ్మాత్మికాభివృద్ధికేమీ ఆటంకం కలుగదని చెప్పి వారి ప్రార్థనను మళ్ళీ నిరాకరించారు. అందుకే ఆయన ఆగ్రానుండి అలహాబాదు వెళ్ళి అక్కడ కొత్త ఉన్నత పదవిని జయప్రదంగా చాలా సంవత్సరాలు నిర్వహించి తపాలా విభాగంలో అనేక సంస్కరణలు, మార్పులు చేశారు.

1878లో తమ గురువు నిర్యాణం చెందే వరకు తన ఉద్యోగాన్ని వదిలేటందుకు

ఆయన స్వతంత్రించలేదు. తరువాత ఆయనే గురువై కోరిన వారందరికీ పారమార్థిక విషయాలను బోధించేవారు. వారి ఉపదేశాలను వినడానికి వచ్చిన వారు సామాన్యంగా సంసారాన్ని వదిలి సన్యాసి జీవితం అవలంబించునంతగా ప్రభావితులవుతున్నందున, రాయ్ సాలిగ్రామ్ గారి వద్దకు వెళ్ళిన వారంతా కుటుంబాల్నీ విడిచి సన్యాసులైపోతారనే ఒక వదంతి వ్యాపించింది. ఇంతేగాక ఆయన మేడ మీది దీపపుకాంతిని ఎవరైనా చూస్తే చూసినవారు తన బంధువులను, ప్రపంచాన్ని విడిచి పెట్టి, సంఘానికి నిరూపయోగమవుతూ విరక్తి చెంది తీరుతారని అనుకునేవారు. నేను చివరిసారిగా వారిని గురించి విన్నప్పుడు ఆయన వృద్ధులుగా ఉన్నారు. అప్పట్లో ప్రతి రోజూ దేశంలోని పలు ప్రాంతాలనుండి స్త్రీ పురుషులనేకులు ఆయన భవనానికి తండోప తండాలుగా వచ్చేవారు. పరమార్థ విషయాలను ఉపదేశించడానికి ఆయన రాత్రింబగళ్ళు ఐదు సత్సంగసమావేశాలను నిర్వహించేవారు. నిద్రించేటందుకు ఆయనకు కేవలం రెండు గంటలు మాత్రమే సమయం లభించేది. బ్రాహ్మణులనో, శూద్రులనో, ధనికులనో, నిరుపేదలనో, శిష్టులనో, దుష్టులనో వివక్షలేకుండా ఆయన వచ్చినవారందరినీ సమానంగా ఆదరించేవారు. ఆయన అద్భుతాల్ని చేయగలరని జనులకు సంపూర్ణ విశ్వాసం ఉండేది. కాని అటువంటి చమత్కారాలను చేయడానికి ఆయన ఇష్టపడేవారు కాదు. దానికి తను అనర్హుడనని అయన భావించేవారు. అప్పటి వైస్రాయ్‌కు అసిస్టెంట్ సర్జన్‌గా ఉన్న డాక్టర్ ముకుందలాల్ గారు ప్రాణాయామాన్ని ఎక్కువగా అభ్యాసం చేసి స్పృహకోల్పోయిన రోగుల్ని హుజూర్ మహారాజ్ దగ్గరికి పంపించేవారు. ఆయన అలాంటి రోగులపై తమ చూపును ప్రసరించినంత మాత్రాన వారికి స్పృహ వచ్చేది. అటువంటి వారికి ప్రాణాయామ అభ్యాసం అపాయకరమైనదనీ, ఉపయోగం లేనిదనీ బోధించేవారు" అని మాక్స్‌ముల్లర్ స్పష్టంగా రాశారు.

హుజూర్ రాయ్‌సాలిగ్రామ్ మహారాజ్ నిర్యాణం సత్సంగీయులకే గాక ఆయన అభిమానులనెందరినో దుఃఖసాగరంలో ముంచింది. 1898 డిసెంబర్ 28 తేదీ నాటి ఇండియన్ మిర్రర్ అనే పత్రికలో ఇలా వార్త రాశారు.

"ఆగ్రా వాస్తవ్యులైన రాయ్ సాలిగ్రామ్ సాహబ్ బహదూర్ నిర్యాణం చెందటం ప్రజలందరికీ ఎంతో దుఃఖాన్ని కలిగించింది. కీర్తిశేషులైన ఆసత్పురుషుడు తపాలా విభాగంలో ఒక మహోన్నత పదవిని అలంకరించి ప్రజలకు, ప్రభుత్వానికి గౌరవ విశ్వాసాలకు ప్రీతిపాత్రులయ్యారు. మేము రాయ్ సాలిగ్రామ్ గారి మరణ ప్రస్తావనను వారి పట్ల దేశప్రజలలో ఉన్న గౌరవం, మర్యాద ప్రేమల కారణంగానే

చేస్తున్నాం తప్పవారి ఉద్యోగపు హోదాని బట్టి కాదు. ప్రభుత్వోద్యోగంలో ఉన్నత పదవిని పొందిన భారతదేశీయులు ఒక్కొక్క సారి బాహ్యావేషానికి సంబంధించినంత వరకు తమ జాతీయతను కోల్పోయే స్వభావాన్ని కలిగి ఉన్నారు. రాయ్ సాలిగ్రామ్ గారు అలా గాక హిందువులందరిలో ఉత్తముడై ఒక ప్రసిద్ధ హిందు పారమార్థిక సంఘానికి నాయకులుగా ఉన్నారు. వారు మహాధార్మిక పురుషులు. వారి మరణం వలన హిందూ సంఘమంతటికీ ఎనలేని నష్టం వాటిల్లింది.

హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ పై స్థాయి నుంచి వచ్చారని విదితమవుతున్నది. పూర్ణగురువు కోసం సురత్ శబ్ద మార్గం కోసం ఆయన అన్వేషించారు. ఆయన స్వామీజీ మహారాజ్ ను మొదటి పరిచయంలోనే పూర్ణగురువని గ్రహించారు. స్వామీజీ మహారాజ్, సాలిగ్రామ్ మహారాజ్ ఇరువురూ రాధాస్వామి ధామం నుండే దిగివచ్చారనీ, కింది పంక్తుల వలన తెలుస్తున్నది. జీవులు. నిర్బలులై ఉండటం చూసి, వారిరువురూ పరమాత్ముని ధామానికి మార్గం ఉద్ధరించాలనే ప్రకటమయ్యారు.

**" బైఠక్ స్వామీ అద్భుతీ, రాధా నిరఖన్ హార్ ।**

**అవుర్ న కోయీ లఖ్ సకే, శోభా అగమ్ అపార్ " ॥**

**" రాధాస్వామి దోకర్ జాన్ ।**

**హోయ్ ఏక్ సత్ లోక్ ఠికాన్ " ॥**

హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ స్వయంగా మొదట్లో సర్వాంశాలతో గురుముఖ భావంలో వ్యవహరించి భక్తి అంటే ఏమిటో నిరుపమానమైన రీతిలో ప్రదర్శించారు. తరువాత తానే ఆచార్యులై గురుముఖ అంశాన్ని సురక్షితంగా ఉంచుతూ ప్రవర్తిస్తూ వేలాది మందికి శరణమిచ్చి భక్తి, సేవలకు అవకాశం కలిగించారు. జీవులపై భక్తి సంస్కార బీజాలు చల్లి వారికి ఉద్ధారం కలిగించారు.

హుజూర్ రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ పరమార్థ సంపదలను తమ వాణి - రచనలలో వ్యక్తం చేశారు. ప్రస్తుతం "ప్రేమబాని"లో నుండి కేవలం రెండు శబ్దాలు, ప్రేమ పత్రంలో నుండి ఒక వచనం స్వీకరించబడింది. రాధాస్వామి దయాలుని చరణాలలో స్థానం పొందడానికి, అజరులు అమరులు కావడానికి ఇవి తోడ్పడతాయి.

# ప్రేమ్‌బాణీ-శబ్ద్

సురత్ సిరోమన్ హేలా లాయీ । సతగురు పూరా ఖోజో భాయీ ॥ 1
జ్యోత్ నిరంజన్ ఫాఁసీ డారా, । జీవ బహే చౌరాసీ ధారా ॥ 2
కరమ్ ధరమ్ మే సబ భర్మాయే, నిజ ఘర్ కా కోయీ భేద్‌నపాయే ॥ 3
మై అబ్ కహూఁ పుకార్ పుకారా । బిన్ గురు సరన్ నహీ నిర్వారా ॥ 4
పూరన్ ధనీ అపార్ అనామీ । పరమ పురుష్ సతగురు రాధాస్వామీ ॥ 5
జగ్ మే సంత్ రూప ధర్ ఆయే । కాల్ జాల్ సే జీవ్ బచాయే ॥ 6
హుకుమ్ దియా జీవన్ కో ఐసా । శబ్ద్ పకడ్ జావో నిజ్ దేశా॥ 7
ప్రేమ భక్తి హృదయ మే ధారో । దయా మోహర్ లే ఉత్‌రో పారో ॥ 8
సురత్ శబ్ద బిన్ జోమత్ హోయీ । కాల్ జాల్ జానో తుమ్ సోయీ ॥ 9
బాహర్ ముఖ్ జో పూజా లాతే । మన్ అంతర్ జో ధ్యాన్ లగాతే ॥ 10
బాచ్ లక్ష్ కా నిర్ణయ్ కర్ తే । వ్యాపక్ చేతన్ బిరతీ ధర్‌తే ॥ 11
కర్ బిచార్ జో మన్ కో సాధేఁ । ప్రాణ్ సాధ్ జో ధరే సమాధేఁ ॥ 12
జప్ తప్ సంజమ్ బహు విధి ధారేఁ । దృష్టి సాధ్‌కర్ రూప్ నిహారే ॥ 13
అవుర్ అనేక ప్రకాశ్ దిఖాయీ । ఆతమ్ దర్శన్ చిత్ మే లాయీ ॥ 14
ఐసా ఖేల్ లఖేఁ ఘట్ మాహీ । షట్ చక్కర్ అంతర భర్మాయీ ॥ 15
యహ సబ్ మతే కాల్ కే జానో । అంతర్‌గత్ మాయా కే మానో ॥ 16
కోయి దిన్ సుఖ్ ఆనంద్ బిలాసా । ఫిర్ ఫిర్ పడేఁ కాల్ కీ ఫాఁసా ॥ 17
కోయి జీవ్ బచే నహీఁ భాయీ - కాల్ హద్దసే పరేన జాయీ ॥ 18
తిర్‌లోకీమే కాల్ పసారా । పాంచ్ తత్వ త్రిగున్ బిస్తారా ॥ 19
దయాల్ దేశ్ త్రిలోకీ ప్యారా । కాల కర్మకా వహాఁ న గుజారా ॥ 20
జో కోయి సంత్ బచన్ కో మానే । దయాల్ దేశ్ కీ సో గతి జానే ॥ 21
యాతే బార్ బార్ సమఝావూఁ । సంతన్ కీ గతి అగమ్ సునావూఁ ॥ 22
సతగురు చరన్ ప్రీత్ కరో గాఢీ । తన్ మన్ అర్‌పో సూరత్ వారీ ॥ 23
చరన్ సరన్ సతగురు దృఢ కర్‌నా । రూప్ అనూప్ హియే బిచ్ ధర్‌నా ॥ 24
తబ్ కుఛ్ భేద్ సమఝ్ మే ఆవే । సురత్ శబ్ద్‌కా కుఛ్ రస్ పావే ॥ 25

[illegible] । కాల్ కరమ్ హట్ జావే దూరా ॥ 26

[illegible] । ఛటవే మే హై సురత్ నివాసా ॥ 27

[illegible] జారీ, నైన్ నగర్ బిచ్ మారగ్ ధారీ ॥ 28

[illegible] రకో ద్వారా । సహజ్ చఢో షట్ చక్కర్ పారా॥ 29

[illegible] సహస్‌దల్ నామా । జ్యోత్ నిరంజన్ కా అస్థానా ॥ 30

[illegible] శంఖ్ బజే తెహి ద్వారే । సూరజ్ చాంద్ అనేక్ నిహారే ॥ 31

వ్యాపక్ చేతన్ ఇస్‌కా భాసా - తీన్ లోక్ ఔర్ పిండ నివాసా ॥ 32

తాకా జ్ఞాన్ పాయ్ యహ జ్ఞానీ । కర్ ఉన్‌మాన్ హుయే అభిమానీ ॥ 33

పోథీ పఢ్ బహు బాత్ బనావేం । నిజ్ చేతన్ కా భేద్ న పావేం ॥ 34

నిజ చేతన్ హై సింధ్ అపారా । దయాల్ దేస్ మే తాసు పసారా ॥ 35

బూంద్ ఏక్ వహాం సే చల్ ఆయీ । సోయి నిర్గుణ బ్రహ్మ కహాయీ ॥ 36

ఇస్ కా భాస్ పిండ మే ఆయా । తాకో వ్యాపక్ చేతన్ గాయా ॥ 37

జో కోయి వ్యాపక్ నిశ్చయ ధారే - ముక్తి న పావే భరమే వారే ॥ 38

యాతే తజో నిరంజన్ ధామా । సతగురు దేస్ కరో బిసరామా ॥ 39

సతగురు పద సతలోక కహావే । జ్యోత్ నిరంజన్ జహాం న జావే ॥ 40

సహస కంవల్ పరే తీన్ అస్థానా । త్రికుటి సున్న్ అవుర్ గుఫా బఖానా ॥ 41

తాకే పరే ధామ్ సత్‌నామా । సత్త్‌లోక్ సతగురు పద జానా ॥ 42

అలఖ్ లోక్ తిస్ ఊపర్ హోయీ । తాకే పరే అగమ్ హై సోయీ ॥ 43

తిస్‌కే ఆగే ధుర్ పద్ జానో - రాధాస్వామీ ధామ్ పహిచానో ॥ 44

రాధాస్వామీ నామ హియే బిచ్ ధారో । అవుర్ నామ సబహీ తజ్ డారో ॥ 45

రాధాస్వామి చరన్ బాంధ్ మన్ ఆసా । తబ పావే సతలోక్ నివాసా ॥ 46

తన్ మన్ ఇంద్రీ ఘాట్ మే ఘేరో । సురత్ చఢాయ కరో ఘర్ ఫేరో ॥ 47

హిత్‌చిత్ సే సతగురు సంగ్ కీజే । రాధాస్వామీ దయా మెహర్ తబ లీజే ॥ 48

యా విధి జో కోయీ కార్ కమావే । కాల దేశ తజ్ నిజ ఘర్ జావే ॥ 49

దయాల్ దేశమే బాసా పావేం । రాధాస్వామీ చరనన్ మాంహిం సమావే ॥ 50

ఆరత్ హుయీ దాస్ కీ పూరీ । రహూం గురు [illegible] తజ్ దూరీ ॥ 51

# ప్రేమ్‌బాణీ (చౌథీ జిల్ద్)

## 49వ వచనం

మైఁ సతగురు పే డాలూంగీ తన్ మన్ కో వార్ ।
మైఁ చరనోఁ మే కుర్‌బాన్ హూఁ బార్ బార్ ॥ 1

కరూఁ క్లైసే ఉన్ కీ దయా కా బయాన్ ।
దియా ముఝ్‌కో ప్రేమ అవుర్ పర్‌తీత్ దాన్ ॥ 2

ఖులీ ఆంఖ్ జబ ముఝ్‌కో ఆయా నజర్ ।
కి దునియా హై దోఖే కీ జా సర్ బసర్ ॥ 3

జమీన్ అవుర్ జన్ అవుర్ జర్ కీ హై చాహ ।
సభీ జీవ రహతే హైఁ ఖ్వార్ అవుర్ తబాహ ॥ 4

హుయే ముబతిలా దామే హిరసో హవస్ ।
న పావేఁ కహీఁ చైన్ వహ ఇక్ నఫస్ ॥ 5

న మాలిక్ కా ఖౌఫ్ అవుర్ మర్‌నే కా డర్ ।
న ఖోజేఁ కభీ అపనే ఘర్ కీ ఖబర్ ॥ 6

కరేఁ ఫికర్ మెహనత్ సే దునియా కే కామ్ ।
రహేఁ స్త్రీ అవుర్ ధన్ కే గులామ్ ॥ 7

జో దునియా కే నామావరీ కే హైఁ కామ్ ।
దిలో జాఁ సే ఉస్‌మే పచే హై ముదామ్ ॥ 8

భరా హైగా భోగోఁ కీ ఖ్వాయిష్ సే మన్ ।
ఉసీ మేఁ లగాతే హై ధన్ అవుర్ తన్ ॥ 9

న శరమో హయా ఉన్ కో మాఁ బాప్ కీ ।
న కుఛ్ ఫికర్ హై పుణ్య అవుర్ పాప్ కీ ॥ 10

జో మన్ ఇంద్రీ పావేఁ లజ్జత్ కో ।
గనీమత్ సమఝుతే హైఁ ఇస్ బాత్ కో ॥ 11

జీవకాజ అస్ హోవే పూరా । కాల్ కరమ్ హట్ జావే దూరా ॥ 26
పంచమ చక్ర జీవ కా బాసా । ఛటవే మే హై సురత్ నివాసా ॥ 27
యహాఁసే రాహ సంత్ మత్ జారీ, నైన్ నగర్ బిచ్ మారగ్ ధారీ ॥ 28
సురత్ దృష్టి కర్ ఝూంకో ద్వారా । సహజ్ చఢో షట్ చక్కర్ పారా॥ 29
సప్తమ కఁవల్ సహస్దల్ నామా । జ్యోత్ నిరంజన్ కా అస్థానా ॥ 30
ఘంటా శంఖ్ బజే తెహి ద్వారే । సూరజ్ చాంద్ అనేక్ నిహారే ॥ 31
వ్యాపక్ చేతన్ ఇస్కా భాసా - తీన్ లోక్ ఔర్ పిండ నివాసా ॥ 32
తాకా జ్ఞాన్ పాయ్ యహ జ్ఞానీ । కర్ ఉన్మాన్ హుయే అభిమానీ ॥ 33
పోథీ పఢ్ బహు బాత్ బనావేఁ । నిజ్ చేతన్ కా భేద్ న పావేఁ ॥ 34
నిజ చేతన్ హై సింధ్ అపారా । దయాల్ దేస్ మే తాసు పసారా ॥ 35
బూంద్ ఏక్ వహాఁ సే చల్ ఆయీ । సోయి నిర్గుణ బ్రహ్మ కహాయీ ॥ 36
ఇస్ కా భాస్ పిండ మే ఆయా । తాకో వ్యాపక్ చేతన్ గాయా ॥ 37
జో కోయి వ్యాపక్ నిశ్చయ ధారే - ముక్తి న పావే భరమే వారే ॥ 38
యాతే తజో నిరంజన్ ధామా । సతగురు దేస్ కరో బిసరామా ॥ 39
సతగురు పద సతలోక కహావే । జ్యోత్ నిరంజన్ జహాఁ న జావే ॥ 40
సహస కఁవల్ పరే తీన్ అస్థానా । త్రికుటి సున్న్ అవుర్ గుఫా బఖానా ॥ 41
తాకే పరే ధామ్ సత్నామా । సత్త్లోక్ సతగురు పద జానా ॥ 42
అలఖ్ లోక్ తిస్ ఊపర్ హోయీ । తాకే పరే అగమ్ హై సోయీ ॥ 43
తిస్కే ఆగే ధుర్ పద్ జానో - రాధాస్వామీ ధామ్ పహిచానో ॥ 44
రాధాస్వామీ నామ హియే బిచ్ ధారో । అవుర్ నామ సబహీ తజ్ డారో ॥ 45
రాధాస్వామి చరన్ బాంధ్ మన్ ఆసా । తబ పావే సతలోక్ నివాసా ॥ 46
తన్ మన్ ఇంద్రీ ఘాట్ మే ఫేరో । సురత్ చఢాయ కరో ఘర్ ఫేరో ॥ 47
హిత్చిత్ సే సతగురు సంగ్ కీజే । రాధాస్వామీ దయా మెహర్ తబ లీజే ॥ 48
యా విధి జో కోయీ కార్ కమావే । కాల దేశ తజ్ నిజ ఘర్ జావే ॥ 49
దయాల్ దేశమే బాసా పావేఁ । రాధాస్వామీ చరనన్ మాఁహిఁ సమావే ॥ 50
ఆరత్ హుయీ దాస్ కీ పూరీ । రహూఁ గురు [illegible] తజ్ దూరీ ॥ 51

# ప్రేమ్‌బాణీ (చౌథీ జిల్ద్)

## 49వ వచనం

మైం సతగురు పే డాలూంగీ తన్ మన్ కో వార్ ।
మైం చరనోం మే కుర్‌బాన్ హూం బార్ బార్ ॥ 1

కరూం కైసే ఉన్ కీ దయా కా బయాన్ ।
దియా ముఝ్‌కో ప్రేమ అవుర్ పర్‌తీత్ దాన్ ॥ 2

ఖులీ ఆంఖ్ జబ ముఝ్‌కో ఆయా నజర్ ।
కి దునియా హై దోఖే కీ జా సర్ బసర్ ॥ 3

జమీన్ అవుర్ జన్ అవుర్ జర్ కీ హై చాహ ।
సభీ జీవ రహతే హైం ఖ్వార్ అవుర్ తబాహ ॥ 4

హుయే ముబతిలా దామే హిరసో హవస్ ।
న పావేం కహీం చైన్ వహ ఇక్ నఫస్ ॥ 5

న మాలిక్ కా ఖౌఫ్ అవుర్ మర్‌నే కా డర్ ।
న ఖోజేం కభీ అపనే ఘర్ కీ ఖబర్ ॥ 6

కరేం ఫికర్ మెహనత్ సే దునియా కే కామ్ ।
రహేం స్త్రీ అవుర్ ధన్ కే గులామ్ ॥ 7

జో దునియా కే నామావరీ కే హైం కామ్ ।
దిలో జాం సే ఉస్‌మే పచే హై ముదామ్ ॥ 8

భరా హైగా భోగోం కీ ఖ్వాయిష్ సే మన్ ।
ఉసీ మేం లగాతే హై ధన్ అవుర్ తన్ ॥ 9

న శరమో హయా ఉన్ కో మాం బాప్ కీ ।
న కుఛ్ ఫికర్ హై పుణ్య అవుర్ పాప్ కీ ॥ 10

జో మన్ ఇంద్రీ పావేం లజ్జాత్ కో ।
గనీమత్ సమఝతే హైం ఇస్ బాత్ కో ॥ 11

హుయే ఖుశ్ దిల్ అవుర్ మాన్ మే సబ ముయే ।
జో దునియా కే సామాఁ ముయస్సర్ హుయే ॥ 12

నహీఁ జీవకా అపనే ఉన్‌కో ఖయాల్ ।
కి మర్‌నే పే క్యా హోయగా ఉన్‌కా హాల్ ॥ 13

కహాఁ సే వహ ఆతా హై జాతా కహాఁ ।
కహాఁ కౌన్ హై మాలికే జిస్మో జాఁ ॥ 14

కోయి జో కహాతేఁ హై పరమార్థీ ।
జో దేఖా తో వహ హై నిపట్ స్వార్థీ ॥ 15

కర్తేఁ జాహిరీ పాఠ్ పూజా ముదామ్ ।
సునే భాగవత్ అవుర్ గీతా తమామ్॥ 16

మగర్ దిల్ పే ఉన్‌కే న హోవే అసర్ ।
న మర్‌నే కా ఖౌఫ్ అవుర్ న నరకోఁ కాకాడర్ ॥ 17

కరేఁ తీరథ్ అవుర్ యాత్రా శౌక్ సే ।
రఖేఁ బర్త్ అవుర్ దాన్ దేఁ జౌక్ సే ॥ 18

మగర్ హోవే దునియా కా మతలబ్ జరూర్ ।
రహే హై యహీ ఆస్ హిరదే మే పూర్ ॥ 19

జో దునియా కీ కుఛ్ ఆస్ హోవే నహీఁ ।
తో ఇస్ కామ్ మే పైసా ఖర్చే నహీఁ ॥ 20

జో మాలిక్ కా భేద్ ఇన్‌సే కహవే కోయీ ।
ఉడావేఁ హాఁసీ అవుర్ న మానేఁ కభీ ॥ 21

భరా హైగా మన్ ఉన్‌కా శుబహాత్ సే ।
న బాచేఁ జహాలత్ కీ ఆఫాత్ సే ॥ 22

వహ సంతోం కే కహనే కో మానే నహీఁ ।
సఫా బుద్ధి సే బాత్ తోలేఁ నహీఁ ॥ 23

కహూఁ క్యా కి వహ దిల్ మే హై వే నాస్తిక్ ।
మగర్ ధన్ కే లేనే కో హైఁ ఆస్తిక్ ॥ 24

హోవే ఐసే జీవోఁ కా కైసే నిబాహా ।
జహన్నుమ్ కీ అగ్ని మే పావేంగే దాహా ॥ 25

వహాఁ హాథ్ మల్ మల్ కే పఛతాయేంగే ।
కియే అపనే కామోఁ కా ఫల్ పాయేంగే ॥ 26

మదద్ కోయి ఉన్‌కీ కరేగా నహీఁ ।
కోయి ఇన్‌కా రోనా సునేగా నహీఁ ॥ 27

పకడ్ ఇన్‌కో జమదూత్ దేవేంగే మార్ ।
సరప్ ఇన్‌కీ గర్దన్ మే దేవేంగే డార్ ॥ 28

అగ్ని ఖంబ్ సే బాంధ్ దేంగే ఇన్హే ।
అగ్ని కుండ్ మే గోతా దేంగే ఇన్హే ॥ 29

నిహాయత్ దుఃఖీ హోకే చిల్లాయేంగే ।
యహ గఫలత్ కా ఫల్ అప్నా యోఁ పాయేంగే ॥ 30

నిరఖ్ కర్‌కే జీవోఁ కా అస్ హాల్ జార్ ।
సంత్ ఆయే దునియా మే అవతార్ ధార్ ॥ 31

దయాకర్ సునావేఁ ఉన్‌హే ఘర్ కా భేద్ ।
మెహర్ సే కరేఁ దూర్ కరమోం నే ఖేద్ ॥ 32

రాహ ఘర్ కీ జానే కీ దేవేఁ లఖా ।
సురత్ శబ్ద్ మారగ్ కా దేవేఁ పతా ॥ 33

హర్ ఇక్ ఘట్ మే ఆవాజ్ హోతీ ముదామ్ ।
వహీ శబ్ద కీ ధున్ హై అవుర్ వోహీ నామ్ ॥ 34

సునే జో కోయి ధున్ కో చిత్ ధర్ కే ప్యార్ ।
వహీ జీవ ఘర్ జావే తిర్‌లోకీ పార్ ॥ 35

సునో భేద్ మంజిల్ కా అబ రాహా కే ।
వహా హై సాత్ బాలాయే ఛః చక్ర కే ॥ 36

యహా హై నామ ఛః చక్కరోంకే సునో ।
గుదా ఇంద్రీ అవుర్ నాభీ గినో ॥ 37

చకర్ చౌథా హిరదే గులూ పాంచ్వాఀ ।
చతా దోనోఀ ఆర ఖోంకేహై దర్మియా ॥ 38

ఇసీ జా పై హై సురత్ రూహ కా కయామ్ ।
పర్ ఇస్కే సంతోం కే సాతోం ఘుకామ్ ॥ 39

సహస్దళ హై పహిలా గగన్ దూసరా ।
సున్న్ పర్ మహాసున్ కా మైదాం బడా ॥ 40

గుఫా లోక్ చౌథా హై సోహంగ్ నామ్ ।
పరే ఇస్కే సత్లోక ఆలీ ముకామ్ ॥ 41

అలఖ లోక కీ క్యా కహూఀ దస్తగాహ్ ।
ఆగమలోక సంతోం కా హై తఖ్తగాహ ॥ 42

పరే ఇస్కే హై కుల్ మాలిక్ కా ధామ్ ।
అపార్ అవుర్ అనంత్ రాధాస్వామి హై నామ్ ॥ 43

అకహ అవుర్ అగాధ్ అవుర్ యహీ హై అనాద్ ।
వహీఀసే ఉఠీ మౌజ్ అవుర్ ఆద్ నాద్ ॥ 44

నహీఀ కోయి జానే హై యహ భేద్ సార్ ।
రహే థక్ కె సబ్ కోయి గగనా కే వార్ ॥ 45

కరమ్ అవుర్ ధరమ్ మే రహే సబ్ అటక్ ।
నహీఀ జివ్ కె కల్యాణ్ కీ కుఛ్ ఖటక్ ॥ 46

రహే పూజతే దేవీ దేవా కో ఝూడ్ ।
న మాలిక్ కా ఖోజ్ అవుర్ న దిల్ మే పియార్ ॥ 47

రహే పిఛలీ టేకోం మే భూలే ముదామ్ ।
నహీఀ జానేఀ మహిమా గురూ అవుర్ నామ్ ॥ 48

అగర్ చాహో తుమ్ అపనా సచ్చా ఉద్ధార్ ।
తో సతగురు కో జల్దీ సే లో ఖోజ్ యార్ ॥ 49

బచన్ సంత్ సతగురు కే చిత్ దే సునో ।
ప్రీత్ అవుర్ పరతీత్ హిరదే ధరో ॥ 50

పియో చరణ అమృత్ కో తుమ్ ప్రీత్ సే ।
భరమ్ కాటో పరశాదీ కే సీత్ సే ॥ 51

కరో ఉన్కా సత్సంగ్ తుమ్ బార్ బార్ ।
లేవో శబ్ద్ మారగ్ కా ఉపదేశ్ సార్ ॥ 52

కరో మన్ సే మాలిక్ కా సుమిరణ ముదామ్ ।
పరమ పురుష్ రాధాస్వామి హై ఉస్కా నామ్ ॥ 53

గురు రూప్ కా ధ్యాన్ హిరదే మే లాయ్ ।
సురత్ అవుర్ మన్ శబ్ద్ ధున్ మే లగాయ్ ॥ 54

యహ అభ్యాస్ నిత్ ఘట్ మే కర్ నా సహీ ।
కటే మన్ కే అవగుణ్ ఇసీసే అభీ ॥ 55

కోయీ దిన్ మే దర్శన్ గురూ కే మిలే ।
సునే శబ్ద కీ ధున్ సురత్ మన్ ఖిలే ॥ 56

ఇసీ తరహ నిత్ ఘట్ మే ఆనంద పాయ్ ।
బఢత్ జాయ్ ఆనంద మన్ శాంతి లాయ్ ॥ 57

కోయీ దిన్ మే ముక్తి కా పావే సరూర్ ।
తూ హో జాయ్ తన్ మన్ సే న్యారా జరూర్ ॥ 58

ప్రీత్ అవుర్ పరతీత్ దిన్ దిన్ బఢే
తేరే మన్ మే గురు ప్రేమ కా రంగ్ చఢే ॥ 59

ఉమంగ్ కర్ తూ సతగురు కీ సేవా కరే ।
ప్రేమ అంగ్ లే నిత్త్ ఆరత్ కరే ॥ 60

మిలే ప్రేమ కీ తుర్ఝుకో దౌలత్ అపార్ ।
సరావేగా భాగోంకో తబ అప్నే యార్ ॥ 61

కియా అబ యహ ఉపదేశ్ కా ఖత్మ్ రాగ్ ।
జో మానే ఉసీ కా జగే పూరా భాగ్ ॥ 62

కరోగే జో హిత్ చిత్ సే నిత్ తుమ యహ కార్ ।
కరేం రాధాస్వామీ తుమ్హారా ఉధార్ ॥ 63

జపో ప్రీత్ సే నిత్త్ రాధాస్వామీ నామ్
పావో మెహర్ సే ఏక్ దిన్ ఆది ధామ్ ॥ 64

# పరమ పురుష్ పూరన్‌ధనీ హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్ రచించిన

# ప్రేమ పత్ర్ నుండి ......

## (జిల్ద్ చౌథీ - ప్రకార్ 37)

1. ఈ లోకంలో జీవుడు అత్యంత నిబలుడు. నిస్సహాయుడు. తనను తాను ఉద్ధరించుకునే శక్తిలేని వాడు. కనీసం ఆ ప్రయత్నమైనా చేసుకోజాలలేని వాడు. రాధాస్వామి దయాలుని దయ అపారమైనది. ఆయన వచనాలను విశ్వసించిన వారిని, తన దయతో అవసరమైన కర్మ చేయించి జీవుని పనిని చేయవలసిన కర్తవ్యాన్ని సహజరీతిలో పూర్తి చేయిస్తాడు. ఆయన మహిమ, దయ వర్ణనాతీతం.

2. ప్రపంచంలో జన్మించినప్పటినుండీ జీవునికి లోకులతో సంబంధం ఏర్పడుతుంది. మాటతీరు, నడవడి, జీవన విధానం వంటి వాటి నన్నిటినీ ఇతరుల ననుకరించే తనూ ఆచరిస్తాడు. భార్యా పిల్లలు, సిరిసంపదలు, గౌరవాదరాలు, అధికార ప్రతిష్టలు, మనసు, ఇంద్రియాల భోగవిలాసం అతనికి ఇష్టమవుతాయి. వాటి సాన్నిహిత్యంలో అతనికి సుఖం దొరుకుతుంది. ఇక దాని కోసమే పదే పదే ప్రయత్నిస్తుంటాడు. దానిని పొందడానికే ఆలోచిస్తుంటాడు. తన కుటుంబీకులు, బంధుమిత్రులు ఎవరెదురైనా వాటి గురించే చర్చిస్తుంటాడు.

3. ఈ వ్యక్తితో సంబంధం కలిగిన వారు కూడా ఇలాగే ప్రవర్తిస్తుంటారు. ఇది ఎల్లవేళలా జరుగుతూనే ఉంటుంది. మనిషి చుట్టూరా ఇలాంటి వాతావరణమే ఉండటంతో వ్యక్తులలో ఈ స్వభావం పటిష్టంగా ఏర్పడి మరింత బలపడుతుంది. అదే అతని అసలు స్వభావంలా, లక్ష్యంలా మారుతుంది. ఆయా పనులు చేయకుంటే అతని మనసుకేమీ తోచదు. ఎప్పుడైనా ఏ పనిలోనైనా కష్టం, నిరాశ కలిగినప్పుడు మనసు ఇదే రకమైన పనులలో-పదార్థాలలో కొత్త ఆశను పెంచుకుని బలాన్ని పుంజుకుంటుంది.

4. ఒక వ్యక్తిని పట్టుకుని బంధించవచ్చు. కానీ అతని మనసును బంధించగలమా? మనసును ఎవరూ బంధించజాలరు. అయినా దానిస్థితి బంధింపబడిన వారి కంటే ఎక్కువగానే ఉంటుంది. ధనం, పరివారం, భోగవిలాసాలలో అది పూర్తిగా చిక్కుకుని విడిపించడానికి ప్రయత్నించినా, బయటికి తీసుకురావడానికి

ప్రయత్నించినా అది అందుకు సిద్ధంగా ఉండదు. కొంత వత్తిడి చేస్తే ఆ జీవునికి అది ఎంతో బాధాకరం అనిపిస్తుంది.

5. అసలైన పరమార్థం, సత్యమైన భగవంతుని రహస్యం, ఆయన్ని చేరుకునే యుక్తి ఎక్కడా ప్రస్తావించబడలేదు. ఎందుకంటే ఇది ఎంతో కష్టమనీ, అసంభవమనీ భావించబడింది. కనుకనే పరమాత్మని కలుసుకునేటందుకు ఎవరూ ప్రయత్నించరు. ప్రపంచంలోని భోగవిలాసాలను వదలనిదే ఎవరూ ఈ మార్గంలోకి రాజాలరు. ప్రపంచాన్ని విడవడానికీ లోకులకు ఇష్టం ఉండదు. అందుకే అసలైన పరమార్థం కొందరికే అందింది.

6. ప్రాపంచికులు పరమార్థం పేరుతో కొన్ని పద్ధతులు పాటిస్తుంటారు. ఇందుకు ఇంద్రియాలతో పనులు చేయించుకుంటారు. మనసు, బుద్ధులను చాలా తక్కువగా ఉపయోగిస్తారు. గ్రంథాలను చదవటం, నామం-మంత్రాలను జపమాల తిప్పుతూ జపించటం, ఒక విగ్రహానికో, స్థలానికో, నదికో పూజలు చేయటం, ప్రదక్షిణలు చేయటం, భజనలను, కీర్తనలను పాడటం, పాడుతూ నృత్యం చేయటం, కథలను వినటం, పుణ్యకార్యాలు, దానధర్మాలు చేయటం, మానవుల సౌకర్యార్థం తోటలు వేయించటం, బావులు తవ్వించటం, ఇళ్ళు, బళ్ళు, ధర్మసత్రాలు కట్టించటం, అనాథాశ్రమాలు, శ్మశాన వాటికలను నిర్మింపచేయటం, వ్రతాలు చేయటం, పరమార్థం పేరిట జాతరలు, ఉత్సవాలు జరిపించటం, ఉపదేశాలు ఇచ్చి - కొన్ని విశిష్ఠ గ్రంథాలపైన వ్యాఖ్యానాలు చేయటం వంటివి చేస్తుంటారు. ఇదే పరమార్థం అనుకుంటారు.

7. ప్రపంచంలో ఈ పై పనులనే ముక్తిసాధనాలుగా చెబుతారు. కొందరు తమ తనువు, మనసులను కూడా తపింపచేస్తుంటారు. ఉదాహరణకు పంచాగ్నుల మధ్య తపస్సు చేయటం, నీళ్ళలో నిల్చొని తపస్సు చేయటం, మౌనధారణం, పాలువంటి తేలికయిన ద్రవ పదార్థాలనే ఆహారముగా తీసుకోవటం, ఇల్లూ - వాకిలీ వదిలి అడవులలోకో, పర్వతాల పైకో వెళ్ళి ఒంటరిగా ఉండటం, శ్వాసతోనో, మనసుతోనో నామస్మరణ చేయటం, నాభిలో నుండో, హృదయం లోనో ధ్యానం చేయటం వగైరాలు.

కొందరు విద్య-బుద్ధి జీవులు వేదాలు, శాస్త్ర పురాణాలు, ఖురాన్, అంజీల్, ఇతర మతాల పుస్తకాలు ఎదురుగా పెట్టుకుని తమ బుద్ధి సహాయంలో వాటికి

అర్థాలు విప్పిచెబుతూ లేదా విద్యావంతులు వివరించిన అర్థాలను తాము మళ్ళీమళ్ళీ చర్చిస్తుంటారు. నిష్ఠావంతులు, అభ్యాసికులు నిజం చెప్పబోతే అంగీకరించరు. బుద్ధి సాయంతో వల్లించేవి గనుక వాటి వలన అసలైన లాభం కలుగదు. ఏదో ఒకపక్షాన్ని సమర్థిస్తూ పరస్పరం వాదించుకుంటూ, పోట్లాడు కుంటూ ఉంటారు. స్పర్థలు పెంచుకుంటారు. ఒకరు మరొకరిని పడగొట్టడం, విమర్శించుకోవటం జరుగుతుంది.

8. కొందరు సూఫీలు లేదా వాచకజ్ఞానులు తమను తాము బ్రహ్మగా, ఖుదాగా భావించి మనసు, బుద్ధులను ఏకత్రితం చేసి నిశ్చింతగా, నిర్భయంగా ఉంటుంటారు. అభ్యాసం చేసిన సత్యజ్ఞానులు, సూఫీలు జారీ చేసిన అంశాన్ని, అనుభవాన్ని తాము ఆచరించటం కష్టతరమనీ, అనవసరమనీ భావించి వదిలేశారు. కేవలం తమ బుద్ధిని మెరుగుపరచుకుని రాజీపడ్డారు. ఇతరమైన దానిని లక్ష్యపెట్టకుండా నిశ్చింతులయ్యారు. కానీ ఇందులో కొందరు మాత్రం బాధితులు అంతఃకరణ శుద్ధి, మనస్సు నిశ్చలం చేయటం కోసం ఏర్పర్చబడిన ప్రయత్నం ఆసక్తితో చేస్తారు. దానికి తగిన లాభాన్నీ పొందుతారు.

9. ప్రపంచంలో కొందరు కొన్ని విద్యలనభ్యసించి భగవంతుని అస్తిత్వాన్ని అనుమానించి భక్తి భావాలను వదిలేస్తారు. ప్రాణుల పట్ల దయాభావంతో వ్యవహరించి వారికి ఉపకారం చేస్తే చాలనుకుంటారు. తప్పని సరిగా చేయవలసిన కర్మ అదేననుకుంటారు. జీవుడు అమరుడు కావాలనే ఆలోచన వీరిలో లేదు. ఇలాంటి వారిని నాస్తికులంటారు. వీరు కేవలం ఒక రకమైన బలాన్ని, చైతన్యాన్ని, మాయను, దాని వ్యవహారాన్ని ప్రాచీనమనీ, సర్వత్రా వ్యాపించిఉన్నదనీ విశ్వసిస్తారు.

10. బలహీన మనస్కులు చిన్న చిన్న దేవతలను, గోరీలను, చనిపోయిన భూతాదులను పూజిస్తారు. మొక్కుతుంటారు. వాళ్ళకు సత్యమైన విషయం చెప్పేవాళ్ళు, భగవంతుని గురించి చెప్పేవాళ్ళూ దొరకరు. కనుక వాళ్ళు తమ విశ్వాసాన్ని అనగా ఆ ధారాన్ని వదలదల్చుకోరు.

11. యోగీశ్వరులు, అవతారాలు, పైగంబరులు, పరమేశ్వరులు, బ్రహ్మ లేక ఖుదా యొక్క రహస్యమేమిటో చెప్పారు. సూటిగా చెప్పక సైగ ద్వారా, అక్కడక్కడా కొంత వివరణలిచ్చి ఆయన్ని కలుసుకునే మార్గాన్ని వర్ణించారు. అందులో తప్పనిసరిగా ప్రపంచంపట్ల వైరాగ్యాన్ని పెంచుకుని, అభ్యాసం చేయాలని

చెప్పారు. అది కఠినంగా అనిపించటంతో చాలా తక్కువ మంది మాత్రమే తమ తమ కాలాల్లో ఆ మార్గాన్ని విశ్వసించారు. అనుసరించారు. తరువాత అందరికందరూ బాహ్య కర్మకాండలు, విద్యాబుద్ధులతో నిండిన మతాలను నమ్మి, ఇతర విలాసాలలో చిక్కుకున్నారు.

12. యోగీశ్వరులు, అవతారాలు, పైగంబరుల పరంపర తరువాత సంత్ సతగురువు ప్రపంచంలో ప్రకటమయ్యాడు. ఆయన దయచూపి సత్‌పురుషుడైన దయాలుని ధామానికి చేరే పద్ధతి, ఆత్మపరమాత్మ, ఖుదా, బ్రహ్మ, పారబ్రహ్మలకు పైన అతీతంగా ఉన్న ధామానికి చేరే పద్ధతి సత్‌లోక రహస్యాలు సురత్ శబ్దయోగాభ్యాసం ఆధారంగా వివరించారు. కాని చాలా తక్కువ మంది మాత్రమే ఈ సంతు సతగురువుల నుండి ఆ సమయాల్లో ఈ ఉపదేశాలను గ్రహించారు. ఇతరులంతా మతాలు, పూజలు, కర్మకాండలలోనే భ్రమిస్తున్నారు. వీరు సంతుల సమక్షంలోకి వెళ్ళకుండా ఇతరుల్ని కూడా ఆపారు. ఈ కారణం వలన సురత్ శబ్దమార్గ అభ్యాసం అన్ని రకాలుగా వ్యాపించ లేదు. సంతులు గుప్తం అయ్యాక వారి ఇళ్ళల్లో కూడా బాహ్య పూజ, వాచకజ్ఞానం ఇతర మతాల్లో వలె ఆచరణలోకి వచ్చింది. విద్యాబుద్ధులతో పనులు చేసుకునే వారు కొందరు శబ్దమార్గానికి వేర్వేరు అర్థాలు చెప్పి పూర్తిగా గుప్తం చేశారు. లేదా యోగఅభ్యాసం అత్యంత కఠినమైనదనే అభిప్రాయాన్ని బలపరిచి దాని సాధనను ఆపుచేయించారు. ఎందుకంటే ప్రాచీనకాలంలో యోగాభ్యాసంతోపాటు శ్వాసను నిలిపే ప్రక్రియ అమలులో ఉండేది.

13. ప్రపంచంలో ఇటువంటి దుర్భర విపరీత పరిస్థితులను చూసి ఏ జీవుడూ సత్యమార్గంలో నడవజాలడు. ఉన్నతస్థాయికి చేరుకోజాలడు. జీవులకు దుఃఖం, బలహీనత ఆవహించి రోగాలు,. కష్టాలు, బీదరికం వంటి అనేక రకాల దుఃఖాల్లో బంధింపబడుతుంటారు. సర్వశ్రేష్టుడైన పరమాత్ముడైన రాధాస్వామి దయాలుడు దయదలచి తానే సంత్ సత్‌గురు స్వరూపాన్ని ధరించి ప్రపంచంలో అవతరించాడు. తన నిజనామం, నిజధామాల రహస్యం, మార్గం, అంతస్తులు, గమ్యాల స్థితి, అక్కడికి వెళ్ళేటందుకు సులువైన పద్ధతి, సురత్ అధిరోహించి నిజధామానికి చేరే విధానం వివరంగా విడమరచి వర్ణించారు. దానిని గృహస్థులు, విరక్తులు, స్త్రీలు, పురుషులు తమ ఉద్యోగాది దైనందిన వ్యవహారాలను వదలకుండానే, ఇల్లూ వాకిలీ ఎప్పటిలాగే చూసుకుంటూ సహజంగా ఈ సాధన

చేయడానికి వీలవుతుంది. కొంత కాలం దీని అభ్యాసం చేస్తే సత్యమైన ఉద్ధారం జరుగుతుంది. ఆ ఉన్నత స్థితిని ఈ జీవితకాలంలోనే చూడవచ్చు.

14. ప్రాణధార గురించి తప్ప సురత్ శబ్దయోగం గురించి తెలియని రోజుల్లో కొందరు ప్రాణధారయే ముఖ్యమని నమ్మి ప్రాణాయామాన్ని అభ్యసించేవారు. ప్రాణాలను నిరోధించటం లేదా అధిరోహింపచేయటం చేసేవారు. కాని దాని సంయమ నియమాలు అత్యంత కఠినమైనవి. అపాయకరమైనవి. అందుకే ఇది అందరికీ సాధ్యపడలేదు. గృహస్థులు అసలే సాహసించక పోగా విరక్తులు ఎంతో కష్టపడవలసి వచ్చేది.

15. కానీ ఇప్పుడు పరమాత్ముడైన రాధాస్వామి దయాలుడు శబ్ద మహిమను దాని రహస్యాన్ని వ్యక్తం చేసి-ప్రాణధారకూడా శబ్దచైతన్య ధార అధీనంలోనే ఉందని శలవిచ్చారు. సురత్-శబ్ద స్వరూపమే అయినందున నిద్రపోయే సమయంలోనూ, జాగ్రదవస్థలోనూ కళ్ళలో దీని నివాసం ఉన్నందునా ఇది పైకి ఆకర్షించబడుతుంది. ఆ సమయంలో ప్రాణధార చైతన్యంగానే ఉంటుంది. కాని దేహం, ఇంద్రియాల చర్యలు ఆగిపోతాయి. సురత్ ధార ఆకర్షణ ఎక్కువైనప్పుడు ప్రాణధార కూడా ఒక్క చోటికే కేంద్రీకృతం అవుతుంది.

16. ఎవరైతే సురత్ శబ్దాల ఆధారంతో ప్రయాణించి పై వైపు అనగా నిజగృహం వైపు వెళ్ళడం ప్రారంభిస్తారో వారే మాయ పరిధి దాటి,మాయ ఏ మాత్రం చేరలేని చోటికి అంటే దృపద ధామానికి చేరతారు. వారిదే సత్యమైన సంపూర్ణమైన ఉద్ధారం జరుగుతుంది.

ప్రాణం, ప్రకాశం ధార ఆధారంగా పయనించి ఏ స్థానం నుండి ధార వెలువడిందో అక్కడి దాకే ప్రాణధార చేరుకోగల్గుతుంది. కానీ అది మాయ హద్దులలోనికే ఉంది. అందుకే వారి జనన మరణాలు సంపూర్ణంగా సమాప్తం కావు. నిదానంగా, ఆలస్యంగా వారి జనన మరణచక్రం తిరుగుతూనే ఉంటుంది.

17. సహజయోగం అయిన సురత్ శబ్ద మార్గంలో సాధన చేయటం వినా రాధాస్వామి దయాలుని చేరడానికి మరో మార్గం లేదు. ఇందుకు భక్తి ప్రేమలు అత్యావశ్యకం అని శలవిచ్చాడు రాధాస్వామి దయాలుడు. భగవంతుడు ప్రేమకు భాండాగారం వంటివాడు. ఆయననుండి వెలువడిన శబ్ద ధారయే ప్రేమధార. పిండ దేహంలో వ్యాపించిన సురత్ కూడా ప్రేమ స్వరూపమే! జీవులందరూ ప్రేమ స్వరూపులే!

అందుకే భగవంతుని అంటే సంత్ సతగురువుచరణాలలో భక్తి ప్రేమలు కలిగినవారికి ప్రేమ ఆధారంగా, అంతరంలోని శబ్దం వినే వారికి పై మార్గం సులభంగా గోచరిస్తుంది. వారే రాధాస్వామి దయాళుడు - సంత్ సత్ గురువు దయతో ఏదో ఒకనాటికి ధ్రుపద ధామానికి చేరుకుంటారు. దయ, ప్రేమ అనే గుణాలు లేకుండా ఈ మార్గంలో పయనించటం కష్టం.

18. భగవంతుడు రూపరహితుడుగానూ, శబ్ద స్వరూపుడుగాను వ్యాపించి ఉన్నాడని రాధాస్వామి దయాలుడు అత్యంత దయతో శలవిచ్చాడు. ప్రాపంచిక సుఖాలపట్ల విముఖత చూపి వైరాగ్యాన్ని అలవర్చుకున్నా మొదట సతగురువు స్వరూపంపట్ల ప్రేమానురాగాలను అత్యధికంగా పెంచుకోవాలి. జీవులంతా వివిధ రూపాలలో తోటి వారిని ప్రేమిస్తుంటారు. భార్యా పిల్లలు, తల్లిదండ్రులు, సోదరులు, బంధువులు, యజమాని, వైద్యుడు, అధికారులు.... ఇలా జీవికి ఎవరెవరితో తనకు పనిపడుతుందో వారి వారిని ప్రేమిస్తుంటాడు. అంతేకాదు జంతువులను, పశుపక్ష్యాదులను కూడా ప్రేమిస్తుంటాడు. చిలుక, మైనా, కుక్క, పిల్లి, గుర్రం ఏనుగు వంటి వాటిని పెంచుకోవటం, ప్రేమించటం చూస్తుంటాం. అవి కూడా యజమానిని ప్రేమిస్తాయి. తనను ఉద్ధరించే, శుభం కలిగించే సంత్ సద్గురువు పట్ల ప్రేమానురాగాలు పెంచుకోవటం జీవునికి కష్టమేమీ కాదు.

19. భక్తి, ప్రీతి పెంచుకోవడానికి నాలుగు రకాల సేవ నిర్ధారణ చేయటం జరిగింది. ఒకటి శరీరంతో, రెండవది ధనంతో, మూడవది మనసుతో, నాలుగవది సురత్‌తో సేవలు చేయాలి. మొదటి రెండు రకాల సేవల వలన ప్రీతి మేల్కొంటుంది. పెరుగుతుంది. మూడవ నాలుగవ రకాల సేవ వలన సురత్-మనసు అంతరంలో కలసి పైకి పయనిస్తాయి. భగవంతుడైన రాధాస్వామి దయాలుడు సంత్ సత్‌గురువు చరణాలలో ప్రేమానురాగాలను పెంచుకుంటాయి. అభ్యాసంలో అభివృద్ధి అవుతుంది.

20. సత్సంగంలో పాల్గొని, సతగురువుకు సేవ చేసి, ఆయన వచనాలను అర్థం చేసుకున్న జీవుని మనసులో కొద్దో గొప్పో భక్తి భావం, ప్రేమ ఉదయిస్తుంది. ఆ తరువాత రాధాస్వామి దయాలుడైన సంత సద్గురు చరణాలలోకి వచ్చి ఆ సద్గురువును ప్రేమిస్తున్న ఇతర భక్తులతో పరమార్థ పరమైన స్నేహానుబంధాలు పెంచుకుంటే ఇతని ఉద్ధారక్రమం సహజంగానే జరుగుతుంది. అంతరంలో కూడా అభ్యాస సమయంలో రసానందం లభిస్తుంది.

21. పరమాత్ముడు రాధాస్వామి దయాలుని చరణాలలో గాఢమైన ప్రీతి ప్రతీతులు కలిగి ఉండి భార్యబిడ్డలు, సంపదలు, తన శరీరం సౌఖ్యం, ప్రాపంచిక గౌరవాదరాలకంటే సద్గురువు చరణాలపైనే ఎక్కువ ప్రేమ పెంచుకున్న వారిని గురుముఖులంటారు. అతను గమ్యం చేరడానికి ఏ ఆటంకాలు, ఆపదలు, అడ్డంకులు ఉండవు. అనగా అతని ఉద్ధారం ఈ జన్మలోనే జరుగుతుంది. జీవిత కాలంలోనే ఈ స్థితిని గమనించగలుగుతాడు. బంధుమిత్రులతో ఒక్కొక్కసారి తక్కువగా మాట్లాడతాం. స్వల్పమాత్రంలో ప్రేమ కలిగి ఉంటాం. వారితో పనిబడినప్పుడే ప్రేమ చూపుతాం. అదే విధంగా భగవంతుని పట్ల కూడా అప్పుడప్పుడు కొంచెం కొంచెం ప్రేమను కలిగి ఉంటే వీరి ఉద్ధారం కూడా అదే క్రమంలో కొంచెం కొంచెమే జరుగుతుంటుంది. ఒకటి, రెండు, మూడు, నాలుగు జన్మలలో ఎలా ఎలా ప్రేమ పెరుగుతూ పోతుందో అదే క్రమంలో ఇతని ఉద్ధారం జరుగుతుంది.

22. అతి తక్కువ ప్రేమగల వారి ఉద్ధారం సంత్ సతగురువు చేస్తాడా? అనే విషయం పరిశీలించటం ఇక్కడ సందర్భోచితం. ప్రపంచసుఖాలపట్ల, కుటుంబంపట్ల అధిక ప్రీతి చూపేవారు కొందరుంటారు. వీరు సంత్ సద్గురువుతోను, ఆయన సత్సంగంతోను చాలా తక్కువ అనుబంధం కలిగి ఉన్నారు. ఇలాంటి వారిని ముందుగా ప్రాపంచిక ఇష్టాల కర్మల చక్రాన్ని నడిపిస్తాడు. సంతుల పట్ల ప్రీతి సేవలు చేసే సమయం వచ్చినప్పుడు సంత్ సద్గురువు తన దర్శనం ఇచ్చి, శబ్దంవినిపించి అంత్యసమయంలో వారి సురత్‌ను తన చరణాలలోకి తీసుకుని ఉన్నత స్థానాలకు తీసుకువెళ్ళి నివాసం ఇస్తాడు. అక్కడ కొన్నేళ్ళ వరకు ఉంచి తన దర్శనం ఇస్తూ వచనాలతో అతనిలో భక్తి ప్రేమలనుపెంచి మళ్ళీ నరజన్మనిస్తాడు. అతనికి సత్సంగ భాగ్యం కలిగించి భక్తి, అభ్యాసాలు చేయించి మరింత ఉన్నత స్థాయిని ప్రసాదిస్తాడు. ఇలా 2,3,4 జన్మలు గడిచిన తరువాత ధృవపదధామంలోకి చేర్చి నివాసం ఇస్తాడు.

23. జీవితకాలమంతా ప్రాపంచిక సుఖాలపట్ల, కుటంబపరివారాలపట్ల, తన దేహం పట్ల ప్రేమ పెంచుకున్న జీవులు అంత్యసమయంలో కాలుని చేతి కొరడా ఝుళిపింపులు సహించవలసి ఉంది. వారి కర్మల చక్రం కూడా ఆ సమయంలో చాలా వేగంగా తిరుగుతుంటుంది. కర్మల ప్రకారమే సురత్ ఆకర్షణ

జరుగుతుంది. సుఖదుఃఖాలు అనుభవానికి వస్తాయి. సంతుల దర్శనం చేసుకొని కొంత సేవ, అభ్యాసం చేసిన వ్యక్తికి అంత్యసమయంలో సంత్‌సద్గురువు దర్శనం ఇచ్చి ఆ జీవుని కాలుని ఆకర్షణనుండి రక్షించి-శీతలత్వాన్ని, ఆనందాన్ని ప్రసాదిస్తాడు. ఇలాంటి స్థితిలో నీటిలో మునిగిపోతున్న మనిషికి చేయూతనందిస్తే, అల్లుకుపోయినట్లే, జీవుడు ఎంతో వేగంగా, ఆసక్తిగా ఆయన చరణాలను పెనవేసుకుంటాడు. ఆ సమయంలో సంత్ జీవుని సురత్‌ను పై స్థాయికి తీసుకువెళ్తాడు. కింది వైపు నుండి ఝుళిపింపులు, దెబ్బలు తినకుండా రక్షిస్తాడు.

24. సమర్థుడు, సకల జగదాధారుడు అయిన సంత్ సద్గురువుపై ప్రేమానురాగాలు, బాంధవ్యం పెంచుకోవటం వలన **84** లక్షల చక్రం ఆగిపోయి జీవుని నిజగృహం అనగా పరమాత్ముని ధామం వైపు వెళ్ళడానికి మార్గం ఏర్పడుతుంది. ఇకమీదట కూడా ఆయన దయతో, కరుణతో, దానం పొంది రోజు రోజుకీ ప్రేమ ఆయన చరణాలలో భక్తి, ప్రీతి, అనురాగాలు పెరుగుతాయి.

25. తన ప్రియభక్తులను ఇష్టపడే వారితో బాంధవ్యం పెంచుకునే వారికి కూడా లాభం కలుగుతుందని రాధాస్వామి దయాలుడు అతి దయతో శలవిచ్చాడు. తన స్వప్రయోజనాల కోసం ప్రాపంచీకులతో సంబంధ బాంధవ్యాలు, ప్రేమానురాగాలు పంచుకున్నట్లు మనిషి తన జీవనం యొక్క నిజమైన ఉద్ధారం కోసం, కళ్యాణం కోసం రాధాస్వామి దయాలునితో - సంత్ సతగురు చరణాలలో ప్రేమను, భక్తిని పెంచుకోవాలి. లేదా ఆయనతో అంతరంలో కలిసి ఉన్న, అయన్ని కొలిచే భక్తి ప్రేమలు గల వ్యక్తులని కలుసుకోవాలి. ఎలా ఎలా వారిని ప్రేమిస్తే, బంధుత్వం, స్నేహం కలుపుకుంటే అలా అలా అతనికి కష్టకాలంలో, ముఖ్యంగా మృత్యువేళలో తప్పక కొంత సహాయం అందుతుంది. **84** లక్షల చక్రం నుండి రక్షించడానికి భక్తి, అభ్యాసాలు చేయించి ఏదో ఒకనాటికి పరమానంద భండారమైన నిజగృహంలో నివాసం ఇవ్వబడుతుంది.

26. రాధాస్వామి దయాళుడైన ఆ సంత్ సద్గురు మహిమను ఎంతని వర్ణించగలం? ఆయన దర్శనం, చరణ స్పర్శ ప్రభావంతో జీవుల కార్యాలన్నీ నెరవేరుతాయి. ఆయన్ని దర్శనం చేసుకుని సేవించిన వారు మనుషులైనా, జంతువులైనా వారి ఉద్ధారం ప్రారంభమవుతుంది. లభిస్తుంది. సేవలందించిన ఫలితంగా జంతువులు

కూడా ఆయనకి వాటికి నరదేహం ఇస్తాడు. తరువాత పరమార్థంతో పరిచయం కలిగిస్తాడు. నెమ్మది నెమ్మదిగా ఏదో ఒక నాటికి వారి కార్యం సఫలం మవుతుంది.

27. పరిపూర్ణ పరమాత్ముడైన రాధాస్వామి దయాలుని దయ సంత్ సతగురు రూపాన్ని ధరించి అవతరించినప్పుడు ఆయనకు తినేటందుకో, తాగేటందుకో కప్పుకొనేటందుకో, తొడుక్కునేటందుకో అవసరమైనవి ఆయనకి అందిస్తాం. అప్పుడు ఆ వస్తువును తెచ్చినవారు మొదలుకొని ఎంతమంది మనుషులు, జంతువులు దాని తయారీకి ఉపయోగపడ్డారో, ఎవరెవరు ఎలా ఎలా అందుకు సాయమందించారో వారందరిపైనా ఆయన దయ ప్రసరిస్తుంది. ఆ జన్మలోనో మరుజన్మలోనో తప్పక పరమార్థ కార్యం పూర్తవుతుంది. వారికి ఉన్నతస్థానంలో నివాసం లభిస్తుంది. ఉదాహరణకు ఆయనకు ఎవరైనా దుస్తులు అందించి తొడిగించారనుకుందాం. ఈ మనిషి మొదలుకొని ఏ జమీందారు పొలంలో ఆ బట్టకు వాడిన పత్తి పండిందో, దానిని పండించినవారు, పత్తిని ఏరినవారు, శుభ్రం చేసిన వారు, నూలు వడికిన వారు, రంగు వేసిన వారు, అమ్మినవారు, కుట్టిన వారు అందరూ సద్గురు సేవకు అర్హులవుతారు. వారికి ఆయన భక్తి దానం లభిస్తుంది. ఇలా క్రమంగా వారి ఉద్ధారం జరుగుతుంది. ఇప్పుడిక ఊహించండి. ఆయన దయ ఎంత అపారమైనదో!

## హుజూర్ స్వామీజీ మహారాజ్ గారి సారబచన్ లోని 21వ వచనం

# హిదాయత్ నామా

## (ఉపదేశం)

సత్ గురువు సాంగత్యం, సేవ, సంతులస్థాయి, శబ్ద అభ్యాస ఉపదేశం, శబ్దమార్గ రహస్యం వాటి స్థానాల వర్ణన ఇందులో ఉంది.

భగవంతుని కలుసుకోవాలనే ఆసక్తి కలిగి, అన్నిటికంటే ఉన్నతమైన, ఉత్కృష్టమైన మతం, మార్గం ఏది? అని అన్వేషిస్తూ సులువైన మార్గం కోరే వారి కోసమే ఈ వచనం చెప్పబడుతోంది.

పరమార్థంపై ఆసక్తి గలవారు లౌకిక వ్యవహారాల పట్ల ప్రేమను తగ్గించుకోవాలి. ధన కనక వస్తు వాహనాదులు, ఇళ్ళు, భూములు, స్త్రీ పురుష పరస్పరాకర్షణలను, సంతానాన్ని దైవేచ్ఛకు, ప్రారబ్దానికి వదిలేసి సంత్ మహాత్ములతో సాంగత్యం చేయాలి. తమ దృష్టిని ఏకాగ్రం చేసి, అనహద శబ్ద మార్గం తెలుసుకున్న, సురత్ శబ్దయోగ అభ్యాసికుని స్నేహం చేయాలి.

దృష్టి సాధన చేసే వారు - అంటే కనుపాపలను ఊర్ధ్వముఖం వైపు కేంద్రీకరించి అభ్యాసం చేసేవారు సురత్‌ను అధిరోహింపచేసి ఆకాశశబ్దాన్ని విని - అంతర ధ్వనిని విని, ప్రతిశ్వాసతో నామాన్ని జపించే అభ్యాసికులను, సంత్‌లను అన్వేషించాలి. వారి సాంగత్యంతో మలినమైన మనసు పరిశుద్ధమవుతుంది. సురత్ శబ్దయోగం చేసే సంత్ సన్నిధిలోకి వెళ్ళి ఆయన్ని మనస్ఫూర్తిగా ప్రేమించాలి. ఆయన సన్నిధిలో గడపడానికి ఆసక్తిని చూపి చురుగ్గా వ్యవహరించాలి. త్రికరణశుద్ధిగా ఆయన్ని సేవించి ఆయన కృపను పొందేందుకు ప్రయత్నించాలి. ఆయన మనపై కరుణ కలిగేలా ప్రవర్తించాలి. ఎంతో వినమ్రంగా ఆయనను నిర్నిమేషనేత్రాలతో గంట, రెండు గంటలు దర్శించాలి. ఆయన కళ్ళలో కళ్ళు కలిపి చూపును నిలపాలి. ఇలా ప్రతి రోజూ ఈ అభ్యాసం చేస్తూ కొద్దికొద్దిగా ఈ వ్యవధిని పెంచుకోవటం అలవరచుకోవాలి. ఏరోజు, ఏ క్షణాన ఆ సంత్ చూపు నీపై ప్రసరిస్తుందో ఆ క్షణమే నీ మనసు పవిత్రమవుతుంది. ఆయన దయ కురిపించి దైవేచ్ఛతో నీకు ఉపదేశం చేస్తే నీ సురత్ ఆకాశీయ శబ్దాన్ని అందుకుంటుంది. ఈ పనిని వాయిదా

వేయకుండా ఏ రోజూ మరవకుండా, అశ్రద్ధ చేయకుండా, తీరిక దొరికినప్పుడల్లా రోజుకి నాలుగు లేదా రెండు సార్లు చేస్తూ ఉండాలి. నీ మనసు భ్రమలను, చింతలను వీడకుంటే నీ సమస్యను సద్గురువుకు మొరపెట్టుకోవాలి. సత్పురుషుని దర్శనాపేక్షతో కష్టపడి సాధన చేయాలి. ఆయన అనుగ్రహంతో నీ అభ్యాససాధనతో నిత్యం అభివృద్ధి జరుగుతూ ఉంటుంది. త్వరపడకూడదు. వ్యాకులంగా ఉండకూడదు. త్వరపడటం పిశాచాల పని. నెమ్మది నెమ్మదిగా సాధించినది శాశ్వతంగా ఉంటుంది. త్వరగా జరిగిన దానికి స్థిరత్వం ఉండదు. దయాలుని సహాయంతో జరిగేది సదాస్థిరంగా ఉంటుంది. కావలసిన సామాగ్రి గురించి చెప్పాను. ఇక అర్హులైన సంత్‌లకు ఏం లభించిందో చెబుతాను.

నీ దృష్టి పై వైపుకు మళ్ళీ, అంతరంలోని ఆకాశాన్ని చూసినప్పుడు సురత్ దేహాన్ని విడిచి పైకి అధిరోహించినప్పుడు సహస్రదళ కమల స్థావర దర్శనం కలుగుతుంది. వేలాది పూరేకులతో కూడిన ఇక్కడి సౌందర్యం చూసి ఎంతగానో సంతోషం కలుగుతుంది. త్రిలోకాధిపతి దర్శనం ప్రాప్తిస్తుంది. ఎందరో మహానుభావులు, ఎన్నో మతాల వారు ఈ స్థానానికి చేరి దీనినే భగవంతుని నిలయంగా నమ్మి మోసపోయారు. ఈ స్థానంలోని ప్రకాశాన్ని, కాంతిని చూసి ముగ్ధులై సంతృప్తి చెందారు. ఇక ఆ పైన ముందుకు వెళ్ళేందుకు ప్రయత్నించలేదు. ఆ తరువాత ఉన్న గురువు వీరికి దొరకలేదు. ఆయన లభ్యమైతే ముందటి దారి తెరుచుకునేది. ఇక దీని తరువాత స్థితి విను.

ఈ సహస్ర దళ కమలం స్థానానికి పై భాగంలో సన్నని ద్వారం ఉంది. ఈ ద్వారం సూది రంధ్రం అంతటి సూక్ష్మపరిమాణంలో ఉంటుంది. ఆ ఛిద్రంలో నుండే సురత్ ప్రవేశించి ఊర్ధ్వముఖ ప్రయాణం కొనసాగిస్తుంది. అక్కడ బంకనాల్, వంకరమార్గం ఉంది. కొంచెం దూరం వరకిది నేరుగా పోతుంది. తరువాత కిందికి దిగుతుంది. మళ్ళీ పైకి పోయింది. ఈ కాలువను దాటి రెండవ ఆకాశంపైకి సురత్ చేరింది.

ఇక్కడ త్రికుటి స్థానం ఉంది. ఇది త్రికోణాకృతిగా ఉంది. ఇది లక్షయోజనాల పొడుగు, లక్షయోజనాల వెడల్పు ఉంటుంది. ఇందులోని లీలా విన్యాసాలు పలురకాలు. దానిని వర్ణించడం ఎలా? కొంత వరకు చెబుతాను. వెయ్యి మంది సూర్యులు, వెయ్యి మంది చంద్రులు సైతం అక్కడి కాంతిని, ప్రకాశాన్ని చూసి వెలవెలబోతారు. సిగ్గుపడతారు. ఓం ఓం హూ హూ వంటి శబ్దాలూ, మేఘాల గర్జనలూ ఎంతో సుమధురంగా, శ్రావ్యంగా నిరంతరం వినిపిస్తూ ఉంటాయి. ఈ స్థానానికి చేరిన

సురత్‌కు ఎనలేని ఆనంధ్గం కలుగుతుంది. ఇక్కడ సురత్ మరింత పరిశుద్ధం, సూక్ష్మం అవుతుంది. ఈ స్థానం నుండి చైతన్యం మరింత పెరిగిందనిపిస్తుంది. ఇక్కడ విహరించి, ఆనందం పొందిన సురత్ మళ్ళీ పైకి అధిరోహిస్తుంది. అలా పైపైని పయనిస్తూ కోటియోజనాల దూరం ప్రయాణించి మూడవ పరదా చీల్చుకుని సున్న్ మండలంలోకి చేరింది. దీనిని ఎలా పొగడను? ఇక్కడే సురత్‌లు అంతులేని ఆనందమనుభవిస్తాయి. ఇక్కడ అత్యధిక ప్రకాశం ఉంది. ఇక్కడి వెలుగు త్రికుటిలో ఉన్న వెలుతురు కంటే పన్నెండు రెట్లు అధికంగా ఉంటుంది. అది శుద్ధమైన, నిర్మలమైన అమృతకుండం, అమృతం-మానసరోవరం. ఇది సర్వత్ర వ్యాపించి ఉంది. ఇక్కడ అనేకానేక పూదోటలున్నాయి. ఇక్కడే సురత్‌లు ఆనందనాట్యం చేస్తాయి. పచ్చపచ్చని మనోహర వాతావరణం, రాగరాగిణులు ఉల్లాసాన్ని ఇనుమడింపచేయగా సురత్ ఆనంద రహస్యాన్ని అనుభవిస్తుంది. ఇక్కడి విలాసాలువర్ణించడం అసంభవం. ప్రతిచోటా అమృతమే! ఎటు చూస్తే అటు అమృతధార ప్రవహిస్తుంటుంది. ఆ స్థానంలోని శోభను వివరించడానికి మాటలు చాలవు. రత్నాల అరుగులు, రత్నాల మొక్కలు, ఎర్రని కెంపులు పొదిగిన పొదలు కన్పిస్తాయి. చెరువులో ఈదుతున్న చేపలు కన్పిస్తాయి. అడుగుడుగునా మెరుపు, కాంతి ఉంటుంది. ఆ ప్రకాశం మనసుకు హత్తుకుపోతుంది. అక్కడ అద్దాల మేడలు అనంతంగా అగుపిస్తాయి. సద్గురువు నిర్దేశించిన స్థానంలో సురత్‌లు నిల్చుంటాయి. కొత్త కొత్త సమాచారాలు పరిశీలిస్తాయి. ఆనందాలు, విన్యాసాలు అనుభవిస్తాయి. ఆ సురత్‌లను హంసమండలి అంటారు. ఆ స్థానాల నిర్మాణం నేర్పరితనం చూసి తీరాల్సిందే తప్ప చెప్పడానికి మాటలు చాలవు. ఆ స్థలం కార్యక్షేత్రమంతా ఆధ్యాత్మిక లోకమే! ఆ చైతన్యం స్థూలం కాదు, సూక్ష్మం కాదు, జడం కాదు. అక్కడి సురత్‌లో నిర్మలత, సూక్ష్మత ఉంది. ఆ వివరాలు సంత్‌లకే బోధపడతాయి. సురత్ చాలా సేపు విహరించి, ఆనందించి, సతగురువు ఉపదేశంతో మరింత ముందుకు వెళ్తుంది.

అలా అది నడుస్తూ, నడుస్తూ 575 కోట్ల యోజనాల పైకి పోయి మహాసున్న్‌లో ప్రవేశించి అక్కడ విహారం చేసింది. ఆస్థానాన్ని వర్ణించటం ఎవరికీ సాధ్యం కాదు. అక్కడ పదిమైళ్ళ వరకు చీకటి వ్యాపించింది. ఆ తిమిరఖండపు అగాధాన్ని ఎలా వివరించటం? పదివేల కోట్ల యోజనాల వరకు సురత్ కిందికి దిగిపోయింది. అయినా దాని లోతు తెలియలేదు అందలేదు. ఆ తరువాత అది అక్కడి నుండి వెనుదిరిగి పైకి వచ్చింది. సతగురువు చూపిన గుర్తులు, ఆనవాళ్ళు తీసుకొని పైకి నడిచింది. అలా అది మహాసున్న్ పరిధిలోకి చేరింది.

ఇక్కడ గుప్తంగా ఉన్న నాలుగు స్థానాలను ఏ సంతూ తెరవలేదు. ఇక్కడ అంతులేనన్ని సురతులు సత్యమైన భగవంతుని దర్బారులో బందీలయ్యాయి. అక్కడ సురత్‌లు తమ తమ కర్తవ్యాలు నిర్వహిస్తుంటాయి. కానీ భగవంతుని దర్శనం మాత్రం వాటికింకా లభించలేదు. దర్శనం లభించకపోవటంతో సహజంగానే అవి విసుగ్గా, వ్యాకులతతో ఉంటాయి. ఎవరైనా సంత్ ఆ దారి నుండి వెళ్ళినప్పుడు, దైవకృప వలన, విధివిశాత్తూ ఆయనను దర్శించుకున్న సురత్‌లను ఆయన తనతో తీసుకువెళ్తాడు. ఆ పరమాత్ముని అపార కరుణ సురత్‌లపై ప్రసరిస్తుంది. సంతులు సురత్‌లను భగవంతుని వద్దకు తీసుకువెళ్తారు. అక్కడి స్థితి ఎంతో ఉన్నతంగా ఉంటుంది.

ఆ స్థానాన్ని కూడా వదిలి సురత్ భంవర్ గుఫాకు చేరింది. అక్కడ వలయం ఉంది. సురత్‌లు ఊయలలూగుతుంటాయి. అనంత దీపాల నుండి సోహం, సోహం అనాహు, అనాహు అనే ధ్వని వెలువడుతుంటుంది. సురత్‌లు, హంసలు సదా ఆ శబ్దం వింటూ అవ్యక్తానందాన్ని పొందుతుంటాయి. అక్కడి స్థితులను యథాతథంగా రాయడానికి సాధ్యం కాదు. దర్శించి తీరవలసిందే! సురత్ ఈ మార్గంలో సాధన చేస్తూ తనను తాను చూసుకుంటుంది. అక్కడ విన్పిస్తున్న శబ్దం పరమపిత పరమాత్ముని ధ్వని గనుక దానిని విడువకూడదు. ఇక్కడి వేడుకలు చూసి, సంతోషాన్ని అనుభవించి సురత్ ముందుకు సాగుతుంది.

ఆకాశమార్గం వైపు, పై పైకి అధిరోహిస్తుండగా మలయ సుగంధాలు, పలురకాల అత్తరు పరిమళాలు వీస్తాయి. అనంతమైన మురళీధ్వనులు వినిపిస్తాయి. వాటిని వింటూ, సువాసనలను అఘ్రాణిస్తూ సురత్ ముందుకు పయనిస్తుంది. ఈ మైదానం దాటాక సురత్‌కు సత్‌లోకం ప్రాప్తించింది. ఇక్కడి నుండి సత్-సత్, హక్-హక్ అనే శబ్దాలు, మురళీధ్వనులు వెలువడుతుంటాయి. వాటిని విని సురత్ తన్మయం చెందుతుంది. అక్కడ మనోహరమైన, అమృతం సరస్సులు అందమైన తోటలు కన్పిస్తాయి. ఒక్కొక్క చెట్టు కోటి యోజనాల ఎత్తు ఉంటుంది. పువ్వులు, పండ్లకు బదులుగా వాటికి కోట్లాది సూర్యులు, చంద్రులు ఉదయిస్తారు. అనేక సురత్‌లు, హంసలు ఆ చెట్లపై ఉంటాయి. పక్షుల కలకలారావం విన్పిస్తుంది. ఆస్థానం విన్యాసం ఆశ్చర్యకరమైనది. ఈ లీలలు చూస్తూ సురత్ సత్‌లోకం చేరుకుంది. సత్ పురుషుని దర్శనం పొందింది.

ఇక సత్పురుషుని స్వరూపాన్ని వర్ణిస్తాను. ఆయనలోని ప్రతికణం, ప్రతిరోమం ప్రకాశ సముద్రంలా అన్పిస్తోంది. కోట్లాది సూర్యులు, కోట్లాది చంద్రులు ఆ కాంతిని

చూసి సిగ్గుపడేలా ఉంటుంది. ఒక్క కణానిదే, ఒక్క రోమానిదే ఇంతటి ప్రకాశమైనప్పుడు ఇక మిగతా రూపాన్ని గురించి చెప్పేదేముంది? అది రాయడానికి అసాధ్యం. పొగడడానికి అసాధ్యం. ఆయన కళ్ళు, నాసిక, చెవులు, ముఖం, కాళ్ళు, చేతులను ఎలా వర్ణించగలను? అదొక ప్రకాశ సముద్రం. సత్ లోకపు పొడుగు, వెడల్పు ఏ విధంగా పెరిగిందో చెప్పడానికి బుద్ధి పనిచేయదు. శుద్ధమైన సురత్‌లు, హంసలు అక్కడ నివసిస్తాయి. సత్ పురుషుని దర్శనం చేసుకుంటాయి. శబ్దామృతాన్నే ఆహారంగా స్వీకరిస్తాయి.

ఆ స్థానపు వింతలు పరికించి మహాదానందాన్ని పొంది సురత్ ముందుకు వెళ్ళింది. అలఖలోకం చేరింది. అలఖ పురుషుని దర్శనం పొందింది. అలఖ పురుషునిది వేలాదికోట్ల సూర్య ప్రకాశపు కాంతి. అక్కడి నుండి సురత్ మరింత పైకి వెళ్ళి అగమలోకాన్ని చేరింది. అక్కడి హంసల రూపం కూడా అద్భుతం. ఆనందం అద్వితీయం. ఇక్కడ సురత్ చాలా సేపు విశ్రమిస్తుంది.

ఆ తరువాత రాధాస్వామి అనగా అనామీ పురుషుని సాక్షాత్కారం చేసుకుంది. అందులో లయం అయింది. అది అపారం. అనంతం. అగణ్యం సంతుల నిజస్థానం ఇది. దీనిని పొందిన సంతులంతా మౌనంగా ఉండిపోయారు. ఇక నేనూ మౌనంగా ఉంటాను.

సంత్‌ల స్థితి ఇంత ఉన్నతమైనది. మొదటిస్థానంలోనే అలసిపోయినవారు అక్కడే ఆగిపోయి, అదే అనంతమనీ, అపారమనీ అన్నారు. మరి వారి సేవకులకు ఈ స్థానాలను ఎలా పరిచయం చేయాలి? సంతులు తప్ప ఇక్కడి రహస్యాన్ని ఎవరూ తెలుసుకోలేరు. ఈ స్థానాల రహస్యం తెలిసిన వారికే నమ్మకం కలుగుతుంది. ఈ స్థానం పైగంబర్ సాహబ్‌కు గానీ, వ్యాస వశిష్టులకు గానీ లభించలేదు. హిందూ, ముసల్మానులు దీనిని విశ్వసించరు గనుక వారికి దీనిని చెప్పనవసరం లేదు. ఎందుకంటే వీరు పైగంబర్ కురాన్‌లకు అనుయాయులు. హిందువులు వ్యాస, వశిష్ఠులకూ, వేదాలకూ బందీలు. వారికి సంత్‌మతం అనుభవాలు వినాలని అన్పించదు.

సంత్‌ల మహిమ అపారమనీ, ఖుదా, పరమేశ్వరులిద్దర్నీ పుట్టించేవారే సంతులనీ నమ్మేవారికే ఇది విన్పించాలి. వారికి చెబితే ఈ స్థితి మేలు చేస్తుంది. అందుకే ఇది అందరికీ చెప్పకూడదు.

## ఈ పుస్తకం ముద్రణార్థం ఆర్థిక సహకారం అందించినవారు

1. ఆచార్యులు శ్రీ గుడికందుల మల్లేశం గారు, మంచిర్యాల ........................ రూ. 1,116/-
2. ఆచార్యులు శ్రీ ఈశ్వరయ్యే గారు, సికింద్రాబాద్ ........................ రూ. 116/-
3. శ్రీ మైల్వారం గంగారాం-శ్రీమతి శకుంతల దంపతులు, సికింద్రాబాద్..... రూ. 251/-
4. శ్రీ చందా వీరేశం గారు, హుజూరాబాద్ ........................ రూ. 212/-
5. శ్రీ డి. సత్తయ్యగారి మాణిక్‌రావు గారు, సికింద్రాబాద్ ........................ రూ. 151/-
6. శ్రీ అవధేశ్ గారు, సీతాపూర్ (యు.పి.) ........................ రూ. 151/-
7. శ్రీ మంచిరాల రామదాసు గారు, ఖానాపూర్ ........................ రూ. 151/-
8. శ్రీమతి సరోజన, శ్రీ మాధవరావు దంపతులు, ఎడపల్లి ........................ రూ. 151/-
9. శ్రీ పి. మాధవరావుగారు, సికింద్రాబాద్ ........................ రూ. 131/-
10. ఆనంద్ బుక్‌స్టాల్, ప్యారడైజ్, సికింద్రాబాద్ ........................ రూ. 121/-
11. శ్రీమతి శశికళ - శ్రీ నర్సయ్య దంపతులు ........................ రూ. 116/-
12. శ్రీ ఎన్.ఎల్. మానె, అల్వాల్ ........................ రూ. 105/-
13. శ్రీ గోగుల శివానందం గారు, హుజూరాబాద్ ........................ రూ. 101/-
14. శ్రీ శంకర రావు గారు, సికింద్రాబాద్ ........................ రూ. 101/-
15. శ్రీ శ్యాంరావు గారు, సికింద్రాబాద్ ........................ రూ. 101/-
16. శ్రీ సయ్యద్ మసూద్ గారు, చిలకలగూడ ........................ రూ. 60/-
17. శ్రీమతి ఆండాళమ్మ గారు, సరూర్‌నగర్, హైద్రాబాద్ ........................ రూ. 51/-
18. శ్రీ అనంతుల చంద్రమౌళి గారు, హుజూరాబాద్ ........................ రూ. 51/-
19. శ్రీమతి శివలక్ష్మి - కిషన్ దంపతులు, ఏ.ఓ.సి.గేట్ ........................ రూ. 51/-
20. శ్రీ తొడుపునూరి కృష్ణ గారు ........................ రూ. 51/-
21. శ్రీ పి.బి.ఎన్. చారి ........................ రూ. 21/-

# పరమ పురుష పూరణ్‌ధనీ
# హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ మహారాజ్
# జీవన చరితం

రచన

దాతా దయాల్ మహర్షి శివవ్రత్ లాల్

&

రాయ్ అజుధ్యా ప్రసాద్ సా

(ఉర్ఫ్ లాలాజీ సాహ

అనువాదం ... హారాజ్

జ్యోతిరాణి ... మహారాజ్

ప్రోత్సాహకులు

దయాల్ ఆనందరావు మహారాజ్

దయాల్ శివమంగళ్ సింగ్ మహారాజ్